TELUGU

VOLUME THIRTY FIVE

# The Voice of Truth

# సత్యవాణి

## International




బైబిలు దేవుని వాక్యమని నీవేల నమ్మవలెను? ...పేజీ 14

దేవుడు ఆలకించని సమయము ... పేజీ 26

క్రీస్తే లోక రక్షకుడు ... పేజీ 39

మారు మనస్సు పొందుడి, లేదా నశించుడి ... పేజీ 56

పసి బిడ్డలు పాపములతో పుట్ట లేదు ... పేజీ 82



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## STAFF :

***Editors*** : Jerry Bates, Louis Rushmore

***Layout Editors*** : Betty Burton Choate

***Typesetting*** : Akash Printers

***Computer Consultant :*** Joshua Gootam

***Promotion :*** Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions :***

Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వాయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 35

# విషయ సూచిక

### బైబిలు


| | |
|---|---|
| బైబిలు దేవుని వాక్యమని నీవేల నమ్మవలెను? | 14 |
| దేవుని వలన కలిగిన బైబిలు | 17 |
| బైబిలును ఎందుకు తెలిసికోవాలి? | 20 |
| వాక్యము యొక్క ఏడు వింతలు | 22 |


### దేవుడు


| | |
|---|---|
| సమస్తమైన ఆదరణనిచ్చు దేవుడు | 24 |
| దేవుడు ఆలకించని సమయము | 26 |
| జీవితాన్ని మార్చేసే దర్శనము | 27 |
| బలికంటే శ్రేష్ఠమైన సంగతులు | 29 |
| దేవుని ప్రజలు | 32 |
| దేవుని కృప | 35 |
| క్షయమైనది అక్షయతను ధరించుకొనును | 37 |


### క్రీస్తు


| | |
|---|---|
| క్రీస్తులోక రక్షకుడు | 39 |
| ప్రభువా మేమెవరి యొద్దకు వెళ్లుదుము? | 42 |
| క్రీస్తే కేంద్రమైన మతము | 44 |
| గొప్ప సువార్త ప్రసంగము | 46 |
| మనము ఋణస్థులము | 48 |
| ఏ అధికారము వలన? | 50 |


### రక్షణ


| | |
|---|---|
| నోవహు దినములు ఏలాగుండెనో? | 51 |

| | |
|---|---|
| మార్పు జెందుట | 54 |
| మారుమనస్సు పొందుడి, లేదా నశించుడి | 56 |
| సిద్ధముగా లేనివారు | 58 |
| గురియొద్దకే పరుగిడుము | 60 |
| సౌలు దమస్కు మార్గమున రక్షింపబడెనా? | 62 |
| సూచికలు | 64 |
| నా దేవుడు విఫలుడుకాడు | 66 |
| అపో.కా. 16:30-33 | 68 |
| **ఆరాధన** | |
| రండి ఆరాధించుదము | 70 |
| పరిశుద్ధత ఆరాధన యొక్క ముఖ్య ఉద్దేశ్యము | 74 |
| ఆదివారముననే ఎందుకు ఆరాధించాలి? | 76 |
| పరిశుద్ధులతో సమాజముగా కూడుకొనుట | 78 |
| ప్రభువు కొక స్మారకం | 80 |
| **ప్రత్యేకాంశములు** | |
| పసిబిడ్డలు పాపముతో పుట్టలేదు | 82 |
| బర్నబా వలె యుండుము | 86 |
| వినయము నుండి పరిశుద్ధత | 66 |
| స్తెఫనుకు అవుసరమైనప్పుడు దేవుడెక్కడ? | 90 |
| యేసు ఎందుకు బాప్తిస్మము పొందెను? | 92 |
| పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా? | 94 |
| రక్షించబడితిమి | 95 |
| Editorials | |
| Please Baptise me | 3 |
| Passing on Our Faith | 7 |
| The Lord's Fervent Prayer | 10 |



# Please, Baptize Me!

## Louis Rushmore

Without the companions of **conviction** and **conversion,** true redemption or salvation remains elusive. Firm conviction and authentic conversion will lead a person to obey the Gospel even when it may be inconvenient or dangerous to do so.

Zealous disciples of Jesus Christ **left something on purpose** - a worldly lifestyle, a family religion, maybe even family or possibly a vocation. **"He who loves father or mother more than Me is not worthy of Me. And he who loves son or daughter more than Me is not worthy of Me. And he who does not take his cross and follow after Me is not worthy of Me"** (Matthew 10:37-38 NKJV). The apostles left even honorable occupations (e.g., fishing) to more effectively devote themselves to full time service in the ministry of our Lord. What the apostle Paul suffered illustrates the extent to which conviction and conversion can manifest itself in unmitigated Christian zeal. **"But what things were gain to me, these I have counted loss for Christ. Yet indeed I also count all things loss for the excellence of the knowledge of Christ Jesus my Lord, for whom I have suffered the loss of all things, and count them as rubbish, that I may gain Christ"** (Philippians 3:7-8).

Much earlier, the apostle Peter contemplated the sacrifice that he and the other apostles were experiencing in the face of conviction regarding the conversion to the Christ.

> **Then Peter answered and said to Him, "See, we have left all and followed You. Therefore what shall we have?" So Jesus said to them, "Assuredly I say to you, that in the regeneration, when the Son of Man sits on the throne of His glory, you who have followed Me will also sit on twelve thrones, judging the twelve tribes of Israel. And everyone who has left houses or brothers or sisters or father or mother or wife or children or lands, for My name's sake, shall receive a hundredfold, and inherit eternal life."** (Matthew 19:27-29)

Many are the militant Christians from the first century after the establishment of the Lord's church through the present who demonstrate in their daily lives -without apology - the effect of their **conviction and conversion.**

Zealous disciples of Jesus Christ **adamantly refuse to go back** to their former ways outside of Christ (Ephesians 2: 12). **"What shall we say then? Shall we continue in sin that grace may abound? Certainly not!**

**How shall we who died to sin live any longer in it?"** (Romans 6: 1-2). **"How shall we escape if we neglect so great a salvation, which at the first began to be spoken by the Lord, and was confirmed to us by those who heard Him"** (Hebrews 2:3). **"But Jesus said to him, 'No one, having put his hand to the plow, and looking back, is fit for the kingdom of God'"** (Luke 9:(2). Soldiers of Christ (2 Timothy 2:3), sheathed in the Gospel armor (Ephesians 6: I 0-17), boldly and steadily march forward with the (Captain of their salvation (Hebrews 2: 10) into the thickest and most heated spiritual war (2 Corinthians 10:4-5; I Timothy 1: 18). The Gospel armor provides no protection for the back slider; retreat simply is not an option. We will overcome with the Lamb of God (Revelation 17:14).

Zealous disciples of Jesus Christ are **determined to be Christians only -** nothing more and nothing less! They cannot be bribed to be otherwise, and neither can they be dissuaded from their **conviction and conversion** by persecution of any sort and to any degree.

> **But even if you should suffer for righteousness' sake, you are blessed. "And do not be afraid of their**

**threats, nor be troubled."**

> **But sanctify the Lord God in your hearts, and always be ready to give a defense to everyone who asks you a reason for the hope that is in you, with meekness and fear; having a good conscience, that when they defame you as evildoers, - those who revile your good conduct in Christ may be ashamed. For it is better, if it is the will of God, to suffer for doing good than for doing evil. (1 Peter 3: 14-17)**

**"Yet, if anyone suffers as a Christian, let him not be ashamed, but let him glorify God in this matter"** (1 Peter 4: 16). Militant disciples of Christ are determined to be Christians no matter what the world may inflict upon them - even death (Revelation 2: 10).

How, though, does a person become such a one who is willing to leave his or her former ways **on purpose,** even if it is inconvenient?

Further, how does one arrive at the determination that he or she **will not go back** to the way things were? What leads a man or a woman to become a Christian - **a Christian only** - nothing more and nothing less? Upon becoming acquainted with the pure Gospel of Christ, a soul's response **conviction and conversion** results in salvation and active service (John 15:8; James 4: 17; Romans 2: 13) of our Lord Jesus Christ. **"But be doers of the word, and not hearers only, deceiving yourselves"** (James 1 :22).


In Acts 2 on the birthday of the church, preaching the Gospel **"cut to the Heart"** (v. 37) about 3,000 souls (v. 41). They inquired, **"What shall we do?"** (v. 37). The apostle Peter responded in the next verse, **"... Repent, and let every-one of you be baptized in the name of Jesus Christ for the remission of sins ..."** Hence, they were baptized and conse-quently added to the church by our Lord (v. 47). The point here for our consideration is that these people's response to the Gospel was **conviction and conversion.**

They were proactive and desired to be saved from their sins because they possessed **conviction and conversion.** Later, in Acts 8, the Ethiopian treasurer was proactive in his own salvation as well. Upon being acquainted with tile (Gospel of Christ by Philip, he evidenced **conviction** leading to his **conversion** when he asked to be baptized (v. 36).

Rather than asking or even

begging someone to be baptized for the remission of their sins, it is a wonderful thing when someone essentially says, **"Please, baptize me!"** Earnest **conviction** and **conversion** that results from one's response to the Gospel of Christ resembles the **"good ground"** of the Parable of the Soils or the Sower (Matthew 13:8). **"But he who received seed on the good ground is he who hears the word and understands it, who indeed bears fruit and produces: some a hundredfold, some sixty, and some thirty"** (Matthew 13:23). Without *firm conviction* and *authentic conversion* though immersed (Romans 6: 3-5; Colossians 2: 12). souls will fall away and be lost (2 Peter 2:20-22) - resembling the **"stony places"** and **"thorns"** in our Lord's parable (Matthew 13 :5-7). If percentages can legitimately be extrapolated from the Parable of the Soils, at best, only a third of those who respond favorably to the Gospel - as a result or unwavering conviction upon which they base their conversion are reliable Christians upon whom our Lord can depend.

Brethren, please examine your personal conviction and conversion (2 Corinthians 13 :5). Furthermore, Brethren, please try to instill firm conviction and authentic conversion in those to whom you take the Gospel of the Christ. ***Without the companions of conviction and conversion, true redemption or salvation remains elusive.***





# Passing on our Faith

**Jerry Bates**

Most Christians are concerned with the spiritual welfare of their children. Many Christians are also aware of the statistic that the majority of young people raised in the church, possibly even 80%, eventually leave God and His church. This statistic should certainly alarm us and cause us to question how we are raising our own children. While there is no way to guarantee the future faithfulness of our children, we need to realize that we as parents have a very strong influence over their beliefs.

All parents have a strong influence over their children, both good and bad. For example, there is a series of hand-carved underground temples, the Ellora caves, in India that were built nearly 1,400 years ago and took 200 years to construct. These caves were carved out of solid rock and were originally built as holy places for adherents to Hinduism, Buddhism and Jainism. However, these caves were not built by one or two generations of workers; rather, ten generations were involved in their construction.

These people were worshipping different gods and practicing different religions, and yet, they were able to pass down their commitment to this project to several future generations. They passed along their commitment to their gods, their motivation to continue the project and their plans for completion. If these ancient people could do this, surely, we can pass along our commitment to the true God. Let us look at some ways that can help reach that worthwhile goal.

***First of all,*** parents must be involved in the lives of their children. Absentee parents certainly have little influence over their children. Parents need to give some time to their children so that they will look up to their parents as role models and examples to follow. When parents spend most of their time working and spend little time with their children, the only lesson they will probably teach is that money and the material things of this world are of supreme importance. **We must realize that passing along our heritage of faith does not happen by accident.**

**Secondly,** we must spend quality time. In other words, the time spent wilh our childrcn must teach them that spiritual things are of supreme importance. How do we do that? We cannot pass along our faith by simply taking them to church on Sunday. It seems that many think that is all which is necessary. Such parents imagine that if they take their children to Church on Sundays, they will hear sermons and Bible lessons, and they will automatically become Christians and remain faithful as adults. Those parents further suppose that if their children do not remain faithful, the Church is to blame. However, those ideas are not true. We cannot expect the Church alone to effectively train our children in the right way. In Deuteronomy 6:6-7, we find Moses' instruction to the Jews as to how to pass their faith on to their children. He wrote, ***"And these words which I command you today shall be in your heart. You shall teach them diligently to your children, and shall talk of them when you sit in your house, when you walk by the way, when you lie down, and when you rise up."*** Notice, that parents are to teach their children **diligently.** This word means to repeat or to do something time after time. Parents must teach their children at all hours of the day, not just on Sunday or during a devotional time. Often, the greatest lessons we can teach our children are at the seemingly insignificant times. Our religion must influence our behavior at all times. Unless our children see that our commitment to God comes before other commitments, our words will be useless.


**Thirdly,** we must treat our children with kindness and love. At first, one might think that most parents do this. However, some treat them harshly, demanding complete obedience, while others virtually idolize their children, allowing their desires to rule the house. Paul wrote in Ephesians 6:4, ***"And you,fathers, do not***

***provoke your children to wrath, but bring them up in the training and admonition of the Lord."*** This verse emphasizes the above exhortation. As parents, we must not anger our children by excessive rules and punishments. Rather, we must train our children in the nurture and admonition of the Lord. This includes rules or guidelines accompanied by appropriate discipline, teaching and example.

Parents must guide their children in the right way by instructing them in God's Truth. However, as we mentioned earlier, teaching without example is worthless. Parents must live what they teach, and children must be able to see that. Only by doing this will teaching be laid to the heart of the child.

Training our children in the admonition of the Lord is the most important legacy we can leave them. Never should we leave this responsibility to the church, to someone else or to neglect this obligation by emphasizing material rather than spiritual goals. While providing our children with a quality education and with material blessings are certainly necessary and good, nothing is more important than spiritual training.

To neglect that is the greatest tragedy of all. ***"For what profit is it to a man if he gains the whole world, and loses his own soul?"*** (Matthew 16:26).





# The Lord's Fervent Prayer

**J. C. Choate**

Listen to the words of Jesus: ***"... As thou hast sent me into the world, even so have I also sent them into the world. ... . Neither pray I for these alone, but for them also which shall believe on me through their word, That they all may be one; as thou, Father, art in me, and I in thee, that they also may be one in us: that the world may believe that thou hast sent me"*** (John 17: 18,20-21).

Christ came into the world for one purpose: to save mankind. All that He did while on this earth was done to bring about this result. In the prayer we just read, we can see this truth pointed out clearly. Why did God send His Son into the world? For the same reason that Christ sent His apostles forth: ***"Go and preach ... he that believeth and is baptized shall be saved."*** C***hristians have no other mission in life but to obey their Lord and to lead others to Him.***

Yet. how far away we have gotten through the years! Today, we as Christians live and work for the comforts of life, first. We seek security in a world that has never known security. We play with the true religion of Christ, bringing it down to a commonplace thing. We can see no further than the scant hour or two we spend in "worship" on Sundays. Our goals have fallen far short of the goals of the early disciples - to gain the crown of life, no matter what obstacles stand in the way.

Because we have aimed ourselves in the wrong direction,

as a body of believers, we are not united in the sense that Christ prayed we would be. Nowadays. one Christian seeks for one thing in life while another seeks for something else, and they can never be united on one major goal to the extent that they will put every ounce of effort they possess into the work of reaching that goal. However, Christ prayed, fervently and earnestly, that even as He and the Father are one, we might be one also. What does this mean? It means that from the beginning of time, **God's purpose was to make a way for man to be saved.** Jesus had the same purpose as His guide during the entire time He walked upon the earth. He allowed Himself to be shamefully and cruelly crucified in order that one thing might be made possible: that you and I might have a way of escape from an eternity in hell!

All of this was done to give us the hope of eternal life. Does it mean less to us, the beneficiaries, than it does to our Benefactors? Surely we are not such ingrates as that! If we are not grateful, let us open our eyes to the great task that has been set before us.

Is it possible for us to lift our sight above the material things of this life and to see the home that waits for us if, and ***only if,*** we are obedient to our Master? Every one of us should strive with all that is within us to do this very thing, because unless and until we do, we'll continue to drift along in the unconcerned way we have gone in the past.

Just think what we could do if all of us would put Christianity first and foremost in our lives! Here in America, we would be a body of one-and-a-half million courageous soldiers of the cross - not even counting the many Christians in other countries. The preachers in our midst wouldn't have to spend the major part of their time keeping the weak Christians faithful because all of us would be out working to win our neighbors and friends to Christ. We would use every minute of time possible in building up the kingdom. We would sacrifice in our living so that the church would be financially able to carry out its task of reaching the lost souls of the world. We would be such shining lights of real conversion that the people around about us would flock to the kingdom in order that they might have a part in such a wonderful thing! Why were people drawn so irresistibly to Jesus during His lifetime? Because He was living proof that He was willing to give His all for the sake of the truth He preached.

I am convinced that this dedication of first century

Christians - even in the face of death - was what so impressed onlookers that ***"the world was turned upside down"*** *by* the spreading and acceptance of the Gospel.

Our very lack of having world conversion as our goal is the thing that is dulling our influence every way we turn. If we today literally lived to see others converted from sin to righteousness, it wouldn't be so hard to accomplish. However, when we preach that we have the truth and want all men to accept it, and then live like we don't much care what happens next in the spiritual realm, you can see what the end result will be. In the eyes of all of those who are watching us, we, by our manner of unconcerned life, make the effect of the truth void.

Why is it necessary that we be united, even as God and His Son are one? Jesus said, ***"That the world may believe that thou has sent me."*** So, if we fail to march forward, even as one man, we will fail in reaching the world with the message of the Gospel. It's just that simple. Either we put everything else behind us and march, or we fail, and if we fail, not only have we lost the world, but ourselves in the bargain.

Notice further, did Christ pray "that the people in Jerusalem may believe or "that the people in Judea may believe?" No! He prayed, ***"That the world may believe".*** The field in which we are to work is not just our hometown or our home state but the whole world. The Gospel of Christ is too great for one area; the entire world and all mankind is its home. That's where it belongs and when we try to confine it to one area, either by our neglect or by our lack of faith, we are doing nothing less than limiting the power of God! Think about it! We hold within our grasp a power much greater than any other, and yet, we smother it down with our smallness.

Think about this. The sacrifice that would make it possible for humans to be forgiven of their sins had been planned since the foundation of the world! All of God's work, from Genesis to the last chapters of the Gospel accounts, had been done with that goal in mind! Then, the completion of that work - taking the message to humanity - was ***entrusted*** to the hands of humans!

Does its message die with me? Does it go further than to your heart? **What will we do with God's treasure?** The light of truth that we possess is strong enough to illuminate the whole world, but how often do we put a bushel over

it so that even those in our own area cannot see its radiance?

Christ taught in principle that we should march as a united front and let the world, all of it, see and believe. When will we begin to carry out our work? I pray that we'll not realize too late that it is our task, and that we must be up and about the Master's business if we expect to be rewarded. One thing is certain. We can't *earn* eternal life, but God has never promised it to shiftless, lazy bums who won't lift a finger in His vineyard after the "great task of being baptized." So often we preach "faith and works" and then practice "faith only."

It seems to me that the prayer we have been considering should make a deep impression upon our minds and move us to strive to be obedient. The circumstances under which it was uttered should make us even more aware of the grave importance of its every word. Christ was praying in the very shadow of the cross. He knew that torture, torment and death-all that the human body could endure-lay just ahead of Him. Therefore, in this, His last major request to the Father on the disciples' behalf, He was praying for the things uppermost in His mind. His words to God expressed fully His desire for His followers, not only for the eleven around Him at that time, but for all who should believe on Him-for you and me. He wanted God to help us carry out the work He left in our hands, and He prayed to that end.

Of one thing we can be sure. God will do His part, if we will do ours!



# బైబిలు దేవుని వాక్యమని నీవెల నమ్మవలెను

## (Why you should believe the Bible is the Word of God)

*- J.C.Choate*



ప్రపంచమందంతట కోట్ల కొలది ప్రజలు బైబిలు దేవుని వాక్యమని నమ్ముదురు. ఇది ఒక గొప్ప సత్యమని వారు అంగీకరించెదరు. అయితే దానిని కొందరు శంకించెదరు. కొందరు పుట్టుక నుండి వేరొక మార్గమున నడిపింప బడుటచే బైబిలును తిరస్కరించెదరు. నీవు పై నుదహరింపబడిన రెండు గుంపులలో ఏదో ఒక దానికి చెందిన వాడవైతే నీవు బైబిలు దేవుని వాక్యమని ఎట్లు నమ్మవచ్చునో క్లుప్తముగా వివరించెదను.

**1) బైబిలు దేవుని వాక్యమని ఆరోపించుకొనుచున్నది.** అది యెహోవా వాక్కు అని చెప్పబడెను (యిర్మి 14:1). మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగా పలికిరియని పేతురు చెప్పెను (2 పేతురు 1:21). క్రీస్తు పాత నిబంధనలోని వచనములను దేవుని మాటలని యెత్తి చూపించెను (యోహాను 10:35). ప్రతీ లేఖనము దైవావేశము వలన కలిగెనని పౌలు చెప్పెను (2 తిమోతి 3:16,17).

**2) బైబిలు పురావస్తు శాస్త్ర పరిశోధనలచే యదార్థమని నిరూపింప బడుచున్నది.** ఈ పరిశోధనల వలన క్రీస్తుకు పూర్వము వందలాది సంవత్సరములలో జరిగిన సంగతులను గూర్చి బైబిలు చెప్పునది యదార్థమని ఋజువైనది. బైబిలు చెప్పు జల ప్రళయము వంటి కథలను శంకించిన వారు కొందరున్నారు. అయితే 1872లో జార్జిస్మిత్ అనునతడు కనుగొనిన బబులోను రాతి పలకలు కూడ ఈ గొప్ప జలప్రళయాన్ని గూర్చి చెప్పుచున్నవి. ఇట్టి ఉదాహరణ లనేకములను మనమీయ వచ్చును.

**3) బైబిలు భూగోళ శాస్త్రము ఏకీభవించుచున్నవి.** అనేక పర్వతములు, నదులు, పట్టణములు ఈనాడు ఏయే పేర్లను కలగియున్నవో అవే పేర్లు బైబిలు నందు కనబడుచున్నవి. ఇందువలన బైబిలు నందు కల్పిత ప్రదేశము లేమియును లేవని గ్రహింపగుచున్నది.

**4) బైబిలు సామాన్య చరిత్ర ఈ రెండు ఒకటి మరొకదానిని నిరూపించుచున్నవి.** బైబిలు తెలుపుచున్న అనేక చారిత్రాత్మక సంగతులను గూర్చి మనమీనాడు సామాన్య చరిత్ర పుస్తకములలో కూడ వర్ణింపబడియుండుట చూడగలము. బైబిలు గనుక కట్టుకథల గ్రంథమయి నట్లయితే అది సత్య సంఘటనల నెట్లు పేర్కొనుచున్నది?

**5) బైబిలునందున్న సంగతుల నేకములు మానవ జ్ఞానమునకు మించిన వైనందున, అవి మనుష్యుల వలన వ్రాయబడి యుండలేదు.** దానిని మనుష్యులు మాత్రమే వ్రాసిన యెడల దానికంటె మిన్నయైన, గ్రంథమీనాటి కింకను ఎందుకు వెలువడలేదు? నిజానికి మనుష్యులే దానిని వ్రాసినట్లయితే దాని కంటే శ్రేష్టమైన గ్రంథమీ పాటికి యెవరో ఒకరు తప్పక వ్రాసియుందురు గదా!

**6) బైబిలు గొప్ప ఏకీభావము గల గ్రంథము.** దానిని 40 మంది వేర్వేరు వృత్తులు కలిగిన లేఖకులు వేర్వేరు ప్రదేశముల నుండి 1600 సంవత్సరముల వ్యవధిలో వ్రాసినను, అదంతయు ఒక పూర్ణసంపుటి వలె అమర్చబడినట్లున్నది. ప్రతి లేఖకుని దేవుడు నడిపించని యెడల ఇదెట్లు సాధ్యమగును?

**7) బైబిలు నందనేక ప్రవచనము లుండుటయే గాక వాటి నెరవేర్పు కూడ అగుపడుచున్నది.** ఉదా : యోవేలు 2:28, 29లో ప్రభువు తన ఆత్మను కుమ్మరించు దినములను గూర్చి వ్రాయబడెను. అయితే అపొస్తలుల కార్యములు, 2వ అధ్యాయములో జరిగిన సంఘటన యోవేలు ద్వారా ముందుగ ప్రవచింపబడినదేయని పేతురు చెప్పెను. పాత నిబంధనలో క్రీస్తును గూర్చిన అనేక ప్రవచనములు క్రొత్త నిబంధనలో



నెరవేరెను. యెషయా 53:5 మరియు లూకా 22:63, 64 లను చదవండి.

**8) కాల పరీక్షల నన్నిటి యందు బైబిలు జయించినందున అది దేవుని వాక్యమని నిరూపణయగుచున్నది.** దానికనేక శత్రువులు లేకపోలేదు. అయితే వారి నందరిని అది జయించినది అనేక శతాబ్దముల నుండి అది భద్రపరచ బడెను. మన భాషలో తర్జుమా చేయబడిన బైబిలును పురాతన ప్రతులతో సరిపోల్చి చూచిన అది మార్పు నొంద లేదని ఋజువగుచున్నది.


**9) గొప్ప మానవ సమస్యలకు బైబిలు జవాబిచ్చుచున్నది.** మనుష్యుడు ఎక్కడ నుండి వచ్చెను? వాని జీవన విధియేమి? అతడెక్కడికి వెళ్లుచున్నాడు? అను ప్రశ్నలకు బైబిలు మాత్రమే జవాబు చెప్పుచున్నది. మనుష్యుడు దేవునిచే చేయబడెను (అది 1:26,27). తన సృష్టికర్తను మహిమ పర్చుటయే మానవ జీవనవిధి (ప్రసంగి 12:13). అతడు తన నిత్యజీవితము నొకచోట తప్పక గడుపును (మత్తయి 25:46).

**10) మనుష్యునిపై అన్ని గ్రంథముల కంటె బైబిలుకున్న ప్రభావమెక్కువ.** ఈ లోకమెంత చెడ్డదైనను, బైబిలును బట్టి మనుష్యుడు మంచివాడగుచున్నాడు.

**11) బైబిలు ఎన్నడును గతించిపోదు.** అట్లని క్రీస్తు యోహాను 12:48లో చెప్పెను.

గమనిక నిజానికి బైబిలు దేవుని వాక్యమై యున్నది. అది దేవుని నుండి మనుష్యుని కీయబడినది. అది సత్యమై యున్నది. ఇహము నుండి పరలోకము నకు నడిపించు మార్గదర్శి అది. దానిని నమ్ముము. దాని బోధనలకు లోబడి అందున్న వాగ్దానముల ద్వారా దీవించ బడుము. ఇప్పుడు నీవు కూడా బైబిలు దేవుని వాక్యమని నమ్ముచున్నావు గదా!

**– జె.సి.ఛోట్**



# దేవుని వలన కలిగిన బైబిలు


# (The Devine Origin of the Bible)

***- Kevin Moore***



బైబిలు దేవుని నుండి కలిగిన దానినని ఆరోపించుకొనుచున్నది. మానవుని ప్రతీ ఆత్మీయావుసరమును అది తీర్చునట్టిది (2తిమో 3:14-17). బైబిలు లేఖకులు తాము వ్రాసినది దేవుని నుండి పొందిరియని చెబుతారు, పరిశుద్ధాత్మావేశము వలన వారు దానిని లిఖించారు (2పేతురు 1:16-21). దేవుడు ఏర్పరచుకొనిన ప్రత్యేక మనుష్యులకు దేవుని వర్తమానమును పరిశుద్ధాత్ముడు వారికి బయలుపరచెను. వారు వ్రాసిన దానిని మనం చదువునప్పుడు, దైవ ప్రేరణతో వారు వ్రాసినట్లు గ్రహించుకొనగలము (ఎఫెసీ 3:1-5).

అయితే ఈ మాటలు సత్యమో కాదో మనకెట్లు తెలియును? ఋజువు లేమైనా యున్నవా?




## బైబిలు యొక్క ఆశ్చర్యకరమైన ఐక్యత

బైబిలులో యున్న 66 పుస్తకములు 1600 సంవత్సరముల కాలములో 40 మంది లేఖకులచే వ్రాయబడెను. బైబిలు లేఖకులు వివిధ కాలములలోను, ప్రదేశములలోను, వివిధ సంస్కృతుల తోను విభజింపబడి వారందరు ఒక పరిశుద్ధ గ్రంథమును తయారుచేయుటలో దేవునికి సహకరించిరి. వారు వ్రాసిన దానిలో గొప్ప ఐక్యత, ప్రయోజనం కలిగియున్నది. బైబిలు గనుక కేవలము మానవుల అభిప్రాయముల గ్రంథమే అయితే దాని నిండా స్వవిరుద్ధ సంగతులు, ఒకరితో ఒకరు పొసగని అభిప్రాయములు వుండును. బైబిలు యొక్క ఆశ్చర్యకరమైన ఐక్యత అది ఒకే ఒక్క ఆత్మ నుండి కలిగెనని నిర్ధారణయగు చున్నది. అది మార్పు లేని దేవుని పరిశుద్ధాత్మయే (2తిమో 3:16).

## బైబిలు నందలి ఖచ్చితమైన వాస్తవములు

పురావస్తు శాస్త్రము బైబిలు వాస్తవమని పదే పదే నిరూపించు చున్నది. హిత్తీయులను గూర్చి బైబిలులో 40 చోట్ల చెప్పబడినది (ఆది.కా. 23:10; 26:34 మొ॥నవి). బైబిలు ఒక్కటి మాత్రమే వీరిని గూర్చి చెప్పియున్నది. 1906లో టర్కీ దేశపు మధ్య భాగములో జరిగిన త్రవ్వకములలో హిత్తీయుల ముఖ్య పట్టణము కనుగొనబడినది. మరొక విషయం సర్గోను అను అష్షూరు దేశ రాజును గూర్చి యెషయా 20:1లో మాత్రమే చెప్పబడియున్నది. అతని గూర్చి ఏ చరిత్రాత్మక రికార్డులలో ఎక్కడా కనబడలేదు. అయితే 1843లో అతని రాజభవనము, దేవాలయము, అనేకమైన రికార్డులు బయటపడినవి. అవి నీనెవ పట్టణ సమీపములో యుండెను. 1800 సం॥లో సర్ విలియం రామ్సే అనునతడు బైబిలు నమ్మతగినది కాదని నిరూపించుటకు ప్రయత్నించుట మొదలు

పెట్టాడు. అయితే అనేక సంవత్సరముల మట్టుకు జరిపించిన ప్రయత్నాలు, కనుగొన్న సత్యాలను బట్టి బైబిలు యదార్ధమని అతడు అంగీకరించక తప్ప లేదు.

కైసరయ దగ్గర జరిపిన త్రవ్వకాలలో పిలాతు మొదటి శతాబ్దములో యుండిన రోమా చక్రవర్తియేయని బయటపడినట్లు టైమ్స్ మేగజైన్ 1961లో ప్రచురించినది. మానవులు వ్రాసిన చరిత్ర గ్రంథములలో యున్న అనేక తప్పుల వలె గాక బైబిలు నందున్న సంగతులు నూటికి నూరు పాళ్లు యదార్ధము.

## నెరవేర్చబడిన ప్రవచనములు

పాత నిబంధనలో 800 పైగా ప్రవచనములున్నవి. అవి ఆయా రాజ్యముల ఔన్నత్యమును గూర్చియు, పతనమును గూర్చి చెప్పబడినవి. బైబిలు చెప్పినట్లు అవి అక్షరాలా నెరవేరెను. మెస్సీయను గూర్చిన 300 ప్రవచనములు కూడా అందున్నవి (లూకా 24:27,44; యోహాను 5:39). పీటర్ డబ్ల్యు స్టోన్ అను గణితజ్ఞుడు వీటిలో 8ని మాత్రమే మనము తీసికొంటే, వాటిని నెరవేర్చుటకు ఎవనికైనా ఒకటిలో 100,000,000, 000,000,000 ఛాన్సు వున్నదని చెప్పాడు. వందలాది సంవత్సరములకు ముందే చెప్పబడిన ప్రవచనములు నెరవేర్చుట ఏ మానవునికి సాధ్యము కాదు.

## నాశనము గావించబడకపోయిన బైబిలు

బైబిలు గ్రంథమును నాశనము చేయాలని కోకొల్లలుగా ప్రయత్నములు చేయబడినవి. మరి యే గ్రంథము అట్టి పరిస్థితిని ఎదుర్కొనలేదు. క్రీ॥పూ॥100 సంవత్సరము దరిదాపులో సిరియా రాజైన ఏంటియోకస్ ఎపిఫేనస్ అనునతడు కనబడిన ప్రతి లేఖన భాగమును తగులబెట్టేసాడు. మరియు లేఖనముల ప్రతిని కలిగియుంటే మరణ శిక్ష విధించాడు. క్రీ॥శ॥ 303లో రోమన్ చక్రవర్తియైన డయోక్లేషియన్ బైబిలు ప్రతులన్నిటిని తగులబెట్టాలని ఆదేశించాడు. తద్వారా క్రైస్తవ్యాన్ని తుదముట్టించాలని తలంచాడు. క్రైస్తవ మతము నాశనం గావించబడింది, దేవుండ్ల ఆరాధన పునరుద్ధరించబడింది" యని అతడు లిఖింపబడిన మెడల్స్‌ను తయారుచేయించాడు. క్రీ॥శ॥ 1700 లలో వోల్టెయిర్ అను నాస్తికుడు, ఇక వంద సంవత్సరమలలో క్రైస్తవ మతము సమూలముగా నాశనము గావించ బడునని" చెప్పాడు. ఇవ్విధమైన ఎన్ని దాడులు బైబిలుపై చేయబడినా బైబిలు ఇంకా నిలిచేయున్నది. సరిగదా దాని శత్రువులందరు "ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును" అని దేవుని వాక్యమును స్థిరపరచుచున్నారు (1 పేతురు 1:23-25).

**– కెవిన్ మూర్**

# బైబిలును ఎందుకు తెలిసికోవాలి?

## (Why Know The Bible?)

***- Frank J. Dunn***

**1) నిత్యజీవమును సంపాదించుకొనుటకు బైబిలును నీవు తెలిసికొనాలి :** "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 17:3). దేవుని గూర్చియు, క్రీస్తును గూర్చియు తెలిసికొను పరిపూర్ణ స్థావరము బైబిలు ఒక్కటి మాత్రమే.

**2) అత్యున్నత శ్రేష్టమైన గ్రంథమును తెలిసికొనుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** దేవుడే దానికి గ్రంథకర్త గనుక అది ఉత్కృష్టమైన గ్రంథము. దాని లేఖకులు నలువది మంది గాని గ్రంథకర్త ఒక్కడే. లేఖకులందరు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారు (2పేతురు 1:21). "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యము నకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2తిమో 3:16).

**3) నీవెవరవో తెలిసికొనుటకు బైబిలును తెలిసికొనాలి :** బైబిలు వలన మాత్రమే నీ ఆరంభము, నీ పని, నీ నిత్య గమ్యములను గూర్చి తెలిసికొనగలవు. నీవెక్కడ నుండి వచ్చావు? ఇక్కడ ఎందు కున్నావు? నీవెక్కడికి వెళ్లుచున్నావు? అనే ప్రశ్నలకు బైబిలు ఒక్కటి మాత్రమే జవాబిచ్చుచున్నది. నీవు పరిణామము వలన కలిగిన ఫలితము కాదు గాని దేవునిచే సృజింపబడినవాడవు. దేవుడు మానవుని తన స్వరూపమందు, తన పోలికె చొప్పున చేసారు గనుక మానవుడు నైతిక బాధ్యత గల జీవించు ఆత్మ అయ్యాడు (ఆది.కా. 1:26-27; 2-7). మనము దేవుని మహిమపర్చుటే మన కర్తవ్యము. తద్వారా దేవుని తత్వమును అలవరచుకొనుచు అంతిమ తీర్పునకు సిద్ధపడాలి. మన ప్రవర్తనను గూర్చి ఆయనకు లెక్క అప్పగించాలి (రోమా 14:11-12).

**4) పాపము నుండి రక్షించబడుటకు నీ బైబిలును నీవు తెలిసికొనాలి :** బైబిలు ఒక్కటి మాత్రమే మానవుని పాపవిమోచ నను గూర్చిన ముఖ్య వర్తమానము కలిగియున్నది. "రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?" అను ప్రశ్నకు జవాబిచ్చు చున్నది. "తండ్రి తన కుమారుని లోక రక్షకుడుగా వుండుటకు పంపియున్నాడు" (1యోహాను 4:14). ఆయన పాపులను

సువార్త ద్వారా రక్షించును. సువార్త పాపులను రక్షించుటకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అందువలన యేసు "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని" చెప్పారు (మార్కు 16:15-16).

**5) మన ప్రభువు సంఘమును, దాని ప్రాముఖ్యతను గుర్తించుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా ఒకడు సువార్తకు లోబడినప్పుడు అతడు నీటి మూలముగాను, ఆత్మ మూలము గాను తిరిగి జన్మించినవాడగును (యోహాను 3:3-5). అట్లు దేవుని కుటుంబ సభ్యుడగును. అది క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరము. దానికి క్రీస్తే శిరస్సు (ఎఫెసీ 1:22-23). క్రీస్తుకు ఒకే ఒక్క శరీరమున్నది (ఎఫెసీ 4:4). అదే ఆయన సంఘము (కొలస్స 1:18). ప్రభువు సంఘ సభ్యులు క్రైస్తవులని క్రొత్త నిబంధనలో పిలువబడిరి (అపొ.కా. 11:26). వారు ఏ డినామినేషన్‌కు చెందినవారు కారు. క్రైస్తవులు మాత్రమే.

**6) క్రైస్తవ జీవనము గూర్చి, ఆరాధన, పరిచర్యలను గూర్చి తెలిసికొనుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** ఆత్మావేశ లేఖనములు మాత్రమే క్రీస్తు సంఘము యొక్క బోధయై యున్నది. ప్రతి సత్కార్యమును జరిగించుటకు లేఖనములు మాత్రమే మనకు సహాయ పడును (2తిమో 3:16-17). "మనము భక్తిహీనతను, ఇహ లోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము ఈ లోకములో స్వస్థ బుద్ధితోను, భక్తితోను బ్రతుకుచుండ వలెనని'' బైబిలు ఒక్కటి మాత్రమే బోధించుచున్నది (తీతు 2:12-13).

**7) క్రీస్తు యేసు నందు దేవుని ఉన్నతమైన గమ్యమును చేరుకొనుటకు బైబిలును తెలిసికొనాలి (ఫిలిప్పీ 3:14) :** "ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము నిమిత్తము'' అపొ.పౌలు సమస్తమును నష్టముగా ఎంచుకొన్నాడు (ఫిలిప్పీ 3:8). పౌలు వలె యుండుటకు మనము ప్రయత్నించాలి. అతడు తన జీవిత అంతిమ ఘడియలకు చేరుకొనే సరికి "నేను మంచి పోరాటము పోరాడి తిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దిన మందు నీతి గల న్యాయాధిపతి యైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను ఆపేక్షించు వారందరికిని అనుగ్రహిం చును" అని చెప్పెను (2తిమో 4:7-8).


పైన చెప్పబడిన సంగతులను ఆలోచించుము. దేవుని గ్రంథమైన బైబిలును చదువుము, ధ్యానించుము, జీవ మార్గమును క్షుణ్ణముగా గ్రహించుము.

**- ఫ్రాంక్ జె. డన్**

# వాక్యము యొక్క ఏడు వింతలు

## (The Seven Wonders of the Word)

*- Charles Pugh*



ప్రపంచములోని ఏడు వింతలను గూర్చి మనం విన్నాము. గాని దేవుని వాక్యములోని వింతలను గూర్చి మనం ఎక్కువ వినాలి. "నీ ధర్మశాస్త్రము నందు ఆశ్చర్యకరమైన సంగతులు చూచునట్లు నా కన్నులు తెరువుము" అని కీర్తన కారుడు వ్రాసాడు (కీర్తన 119:18). మరల "నీ శాసనములు ఆశ్చర్యములు" అని అతడు వ్రాసాడు (కీర్తన 119:129). దేవుని వాక్యములోని దిగువ యేడు వింతలను చూచినపుడు నేను ఆశ్చర్యపడు చున్నాను.

**దాని ఆత్మప్రేరణ :**

దేవుని గ్రంథములో కొంత భాగము, కొన్ని తలంపులు కాదు గాని ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినది. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యము నకు సంపూర్ణముగా సిద్ధపడియుండు నట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము" (2తిమో 3:16,17). దేవుని వాక్యములోని ప్రతి సున్న ప్రతి పొల్లు... దైవావేశము వలన కలిగినది (మత్తయి 5:18).

**2. అది కలిగిన విధానము :**

దేవుని గ్రంథమంతా ఒకేసారి కలుగలేదు! గాని ఇంచుమించు 1600 సంవత్సరముల కాలంలో వ్రాయబడెను. "ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి

సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట" అది కలిగెను (యెషయా 28:10).

### 3. దాని ఏకత్వము :

అది 66 పుస్తకముల సంపుటియై యున్నది. అయినను అది ఒకే గ్రంథము. 40 మంది లేఖకులు 1600 సంవత్సరముల కాలములో దానిని వ్రాసిరి. అయినను దానిలో భిన్నత్వము యేమీ లేదు. అది అంతా ఒకే ఒక్క వర్తమానము (ప్రక 19:10).

### 4. దాని బయల్పాటు :

బైబిలు దేవుని సంగతులను గూర్చిన పరిపూర్ణ ఆఖరి బయలుపాటు అయ్యున్నది (1కొరింథీ 2:10-12). అది మనుష్యుల ఇచ్ఛను బట్టి గాక పరిశుద్ధాత్మ ప్రేరణ వలన కలిగినది (2పేతురు 1:20,21).

### 5. దానిలోని సమాచారము ఆశ్చర్యము:

అది ప్రపంచములో యున్న అత్యంత ఘనమైన సాహిత్యము. అయినను అంత కంటే ఎక్కువ అందున్నది. మన జీవముకు, భక్తికి కావలసినవన్నియు దానిలో యున్నవి (2పేతురు 1:3). మనుష్యుడు ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండగల్గునట్లు అది తయారుచేయును గనుక అదనపు సమాచారము ఏమియు అక్కరలేదు. ''దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునటుల దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుట కును, ఖండించుటకును, తప్పుదిద్దుట కును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది." (2 తిమో 3:16,17).

### 6. అది విస్తరించిన విధానము ఆశ్చర్యము :

దానిని అన్ని జాతులవారు, జనాంగములు, భాషలు, వర్ణముల వారు చదువుదురు. అది ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, ఎక్కువగా కొనబడుచున్న గ్రంథము.

### 7. అది భద్రపరచబడిన విధానము ఆశ్చర్యము :

అన్నిటికంటే అది ఎక్కువ ద్వేషించ బడుచున్న గ్రంథము. అయినను అది ఇంకా నిలిచేయున్నది. ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును! సర్వశరీరులు గడ్డిని పోలిన వారు. వారి అంతమంతయు గడ్డిపూవును పోలియున్నది. గడ్డి ఎండును; దాని పూవును రాలును. అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును. మీకు ప్రకటింపబడిన సువార్త ఈ వాక్యమే! (1పేతురు 1:24).

"నీ వాక్య భయము నా హృదయ మందు నిలుచుచున్నది" (కీర్తన 119: 161).

**– చార్ల్స్ పగ్**

# సమస్తమైన ఆదరణ నిచ్చు దేవుడు

## (The God of all Comfort)

***- David Deffenbaugh***

"కనికరము చూపు తండ్రి. సమస్త మైన ఆదరణనిచ్చు దేవుడు, ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు శక్తి గల వారమగునట్లు ఆయన మా శ్రమ అంతటి యందును మమ్మును ఆదరించు చున్నాడు" (2కొరింధీ 1:3-4).

ఆదరణ అవుసరం లేని వారెవరున్నారు? బాధలు, శోధనలు, అనారోగ్యము, నిరాశ, నిస్పృహ మొదలగునవెన్నో... ఈ లిస్టు పెద్దగానే యుంటాది. ఆదరణకు ఆధారభూతుడు అంతా దేవుడేయని మనం ప్రాముఖ్య ముగా గుర్తించాలి. ఆయాదరణను దేవుడెట్లు అనుగ్రహిస్తారో కూడ తెలిసికొనుట ముఖ్యము. దేవుడేదో అద్భుతం చేసి సహాయం చేస్తారని అనేకులు తలంచుదురు. అట్లుగాక దేవుడు మామూలు పద్ధతులలోనే సహాయం చేయును.

రెండవ కొరింధీ 2వ అధ్యాయము లోని మిగతా భాగము దేవుడా సహాయాన్ని ఎట్లు ఇస్తారో తెలియజేయు చున్నది.

**యితరులకు కలుగు శ్రమల వలన :** "మేము శ్రమ పొందినను మీ ఆదరణ కొరకును రక్షణ కొరకును పొందుదుము" (6వ). నీవెంత బాధపడుచున్నావో నేనెరుగుదును అని ఎవరైనా మనకు చెబితే గొప్ప ఆదరణ కలుగును కదా! మొదటి శతాబ్దపు క్రైస్తవులు గొప్ప హింసను ఎదుర్కొనిరి. కలిసి అనుభవించిరి, సహించిరి. ఒండొరుల నుండి ఆదరణ పొందిరి.

**యితరుల ప్రార్థనలు :** "ఆయన అట్టి గొప్ప మరణము నుండి మమ్మును తప్పించెను. ఇక ముందుకును తప్పించును. మరియు మా కొరకు ప్రార్థన చేయుట వలన మీరు కూడ సహాయము చేయుచుండగా ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయన యందు నిరీక్షణ గలవారమై యున్నాము'' (10వచ). ఏలయనగా "నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వక మైనదై బహుబలము గలదై యుండును'' (యాకోబు 5:16). మన దరపున నీతిమంతులైన క్రైస్తవులు ప్రార్థన

చేయుచున్నారని తలంచుట చాల ఆదరణ కరము.

**దేవుని వాగ్ధానములు :** "దేవుని వాగ్ధానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తు నందు అవునన్నట్టుగానే యున్నవి" (20వ). దేవుని వాగ్ధానములను అవునన్నట్టుగా యేసు ఈ లోకమునకవ తరించారు. "క్షణమాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారము కలుగజేయుచున్నది" (2కొరింథీ 4: 17-18).

శారీరకర, మానసిక, ఆత్మీయు శ్రమలు యదార్ధము. శ్రమల మధ్య ఆదరణ కొరకు ఎదురుచూచుట సహజము. ఈ ఆదరణ ఎవని నుండి కలుగునో గ్రహించుటయే గాక సమస్త ఆదరణనిచ్చు దేవుడు దానినెట్లు అనుగ్రహించునో తెలిసికొనుట ముఖ్యము.

**– దేవిడ్ డిఫెన్‌బాగ్**



# కీర్తన 121


"కొండల తట్టు కన్నులెత్తు
చున్నాను. నాకు సహాయము
ఎక్కడినుండి వచ్చును?

యెహోవా వలననే నీకు
సహాయము కలుగును.
ఆయన భూమ్యాకాశములను
సృజించినవాడు.
ఆయన నీ పాదము
తొట్రిల్లనియ్యడు
నిన్ను కాపాడువాడు కునుకడు
ఇశ్రాయేలును కాపాడువాడు
కునుకడు నిద్రపోడు
యెహోవాయే నిన్ను
కాపాడువాడు
నీ కుడిప్రక్కను యెహోవా నీకు
నీడగా ఉండును
పగలు ఎండ దెబ్బయైనను నీకు
తగులదు
రాత్రి వెన్నెల దెబ్బయైనను నీకు
తగులదు
ఏ అపాయము రాకుండ
యెహోవా నిన్ను కాపాడును
ఆయనే నీ ప్రాణములను
కాపాడును
ఇది మొదలుకొని నిరంతరము
నీ రాకపోకలయందు
యెహోవా నిన్ను కాపాడును"

# దేవుడు ఆలకించని సమయము

## (A Time When God will not Hear)

*- E.S. Underwood*



సామెతలు 28:9లో దేవుని గూర్చి మానవుని ప్రార్థనలను గూర్చి ఆసక్తికర మైన సంగతి కలదు : "ధర్మశాస్త్రము వినబడకుండా చెవిని తొలగించువాని ప్రార్థన హేయము". అంటే మానవుని ప్రార్థన దేవుడు ఆలకించని సమయమున్నదా? అవును అని దేవుడే దీనికి జవాబిచ్చుచున్నారు. అట్లయితే ఆయన ప్రార్థనను వినుటకు ఎప్పుడు నిరాకరిస్తారు? దేవుని ధర్మ శాస్త్రమును మానవుడు వినుటకు నిరాకరించి నప్పుడా? "నేను పిలువగా మీరు వినకపోతిరి, నా చేయి చాపగా ఎవడును లక్ష్యపెట్టకపోతిరి. నేను గద్దింపగా లోబడకపోతిరి. కాబట్టి ..... మీకు కష్టమును, దుఃఖమును ప్రాప్తించి నప్పుడు నేను అపహాస్యము చేసెదను. అప్పుడు నన్ను గూర్చి మొర్రపెట్టెదరు గాని నేను ప్రత్యుత్తరమీయను" (సామె 1:24-28).

"దేవుని నామమున ప్రార్థన చెయ్యండి" యని మనుష్యులు నేడు ప్రోత్సాహించుచున్నారు. ప్రార్థించి రక్షింప బడండి యని చెప్పేవారున్నారు. అట్టివారు దేవుని వాక్యమునకు చెవి యియ్యక యున్నవారు. అట్టివారి ప్రార్థనలను దేవుడు వినడు. అవి దేవునికి అసహ్యము. ఆయన వాక్యము ద్వారా దేవుని మాటలనాలకించుడి, హృదయ పూర్వకముగా దానికి లోబడుడి. అప్పుడు ఆయన మీ ప్రార్థనల నాలకించును.

**- ఎర్నెస్ట్ అండర్‌వుడ్**



# జీవితాన్ని మార్చేసే దర్శనము
## (A Life Changing Vision)

***- W.T. Allison***

మీ బైబిలును యెషయా 6వ అధ్యాయమునకు తెరువుము. యెషయా యొక్క మాటలలో దేవుని గూర్చి మనం అర్థం చేసికొనే సంగతులున్నాయి. ఆ అధ్యాయములో అతడు చూచిన దర్శనము వలన అతని ఆలోచనలు, బోధలో గొప్ప మార్పు సంభవించినది. ఆ దృశ్యమే మన జీవితాలను కూడా మార్చివేయును. ''రాజైన ఉజ్జియా మృతి నొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడై యుండగా నేను చూచితిని. ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను. ఆయనకు పైగా సెరావులు నిలిచియుండిరి. ఒక్కొక్కనికి ఆరేసి రెక్కలుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖమును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురుచుండెను'' (యెషయా 6:1-3).

ఉజ్జియా రాజు చనిపోయాడు. యెషయా అతని గూర్చి దుఃఖించాడు. ఈ భూ సంబంధమైన రాజు మీద యెషయా తన ఆశలు నిలుపుకొన్నాడు. అయితే ఇశ్రాయేలు యొక్క నిజమైన రాజు ఎవరో యెషయాకు దేవుడు తెలియజేయ నిశ్చయించుకొన్నారు. ఆయన తన పరిశుద్ధతను, ప్రభావమును యెషయాకు తన్ను తాను బయలు పర్చారు. ఆ దృశ్యము యొక్క ప్రభావము మూడు మాటలలో చెప్పుకొనవచ్చును.

యెషయా ''అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను'' అన్నాడు (యెషయా 6:5). దేవుని యొక్క పరిశుద్ధతను చూచి ప్రవక్త తన అపవిత్రతను గూర్చి సిగ్గుపడ్డాడు. అతడు మాటలు లేని వాడయ్యాడు. నశించిపోయాననుకొన్నాడు. దేవుని యొక్క గంభీర ప్రభావమును చూచి చచ్చినవాడననుకొన్నాడు.

ఎవడైతే తాను పాపినని తలంచడో అతడు దేవుని శక్తిని చూడలేదు. నీ జీవితాన్ని యేసుకు విరుద్ధముగా మల్చుకొనిన యెడల యెషయా వలె ఘోషిస్తావు. సీమోను పేతురు వలె "ప్రభువా నన్ను విడిచిపొమ్ము; నేను పాపాత్ముడనని'' ఒప్పుకొంటావు (లూకా 5:8).

అప్పుడు సెరావులలో ఒకడు బలిపీఠము నుండి కారుతో తీసిన నిప్పును యెషయాకు తగిలించి "ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపముకు ప్రాయశ్చిత్తమాయెనని'' చెప్పెను

(యెషయా 6:7). దేవుడు పాపిని కాదు గాని పాపమును నాశనము చేయగోరు చున్నారు. కాలుచున్న నిప్పును పెదవులకు తగిలించుట, యేసుక్రీస్తు యొక్క రక్తమునకు గురుతుగా యున్నది. పాపము మానవుని జీవితములో పాతుకుపోయియున్నది. హృదయము మలినమై యున్నందున పెదవులు అపవిత్రమైనవి. ఏ మానవుడు కల్మష హృదయముతోను, అపవిత్రమైన పెదవులతోను జీవించనవుసరం లేదు. దేవుడు తన పరిశుద్ధతలో క్రీస్తు రక్తము వలన మనలను శుద్ధి చేయును. నీవు క్షమించబడగలవు, పునరుద్ధరింపబడ గలవు, పవిత్రపరచ బడగలవు.

దేవుడు “నీవు పోయి ఈ జనులతో ఇట్లనుము” అని యెషయాకు చెప్పారు. అతని పాపము పరిహరింపబడిన వెంటనే ప్రజలకొక వర్తమానికుని కొరకు పంపుమని చెప్పారు. “నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవును?” అని దేవుడన్నారు (6:8). తన జీతభత్యాల కొరకేమి ఆశించకుండా యెషయా నేనున్నాను, నన్ను పంపుమని చెప్పెను. అపవిత్ర హృదయము తన కొరకే ఆలోచించుకొనును. పాపము ఎప్పుడు స్వార్ధముపై కేంద్రీకృతమై యుంటాది. అయితే హృదయము శుద్ధి చేయబడగా అది యితరులను గూర్చి ఆలోచిస్తాది. ఒకని పెదవులు పవిత్రపరచబడగా, అవి దేవుని గూర్చి మాట్లాడతాయి.

దేవుడు నీవు వెళ్లుము అని చెప్పారు. గాని కొందరే వింటారని ఆయన యెషయాకు హెచ్చరిక చేసారు. అప్పుడు యెషయా “ప్రభువా ఎన్నాళ్లవరకని నేనడుగగా ఆయన నివాసులు లేక పట్టణములును మనుష్యులు లేక యిండ్లును పాడగువరకు, దేశము బొత్తిగా బీడగువరకునని” సెలవిచ్చెను (6:11). వినడానికి ప్రజలున్నంతవరకు నీవు వారికి చెబుతూనే యుండు. కావలసిన వారమై మనం పరిచర్య చేయము గాని మనం అవుసరమైనందున పరిచర్య చేతుము. మనం అవుసరమైన వారమైనందున దేవుని వాక్యాన్ని చేబట్టుదుము. మనకు విజయం గ్యారంటీ చేయబడినందున వాక్యాన్ని చేపట్టుట లేదు. అదంతా ఎందుకు చేస్తామంటే ఆయన “వెళ్లి బోధించు” అని చెప్పారు. పవిత్ర హృదయము విధేయత గలది. ఎక్కువ కాలముండునది.


యెషయా దేవునినే చూచాడు, మరియు అవుసరంలో యున్న లోకాన్ని చూచాడు. రక్షించే కృప దేవుని నుండి కలుగును. అది మన జీవితాలను తాకును. మన ద్వారా యితరులకు తాకును. యెషయా చూచిన దర్శనము అతని నెట్లు మార్చెనో అది అట్లే మనలను కూడ మార్చును.

**– డబ్ల్యు టి. ఆలిసన్**

# బలి కంటే శ్రేష్టమైన సంగతులు

## (Things better than Sacrifice)

***- Roy Beasley***



ప్రజల నుండి దేవుడు ఎల్లప్పుడు బలిని కోరారు. ఆయన జంతువుల రక్తమును బలిగా కోరాడు. అది యేసు క్రీస్తు యొక్క సిలువ బలికి సాదృశ్యముగా యున్నది. బలి యిచ్చే వాడు గొర్రెలలో నేమి, మేకలలోనేమి, ఎద్దులలోనేమి వాటిలో శ్రేష్టమైన వాటిని, మచ్చలేని వాటిని, లోపము లేనివాటిని అర్పించాలి.

అయితే ఇప్పుడు జంతు బలులను కాదు గాని మనకు మనమే బలిగా అర్పించుకోవాలని ఆయన చెప్పుచున్నారు. మనము "పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా" మన శరీరములను దేవునికి అర్పించాలి (రోమా 12:1-2). మన సమయాన్ని, ధనాన్ని, మన తలాంతులను అన్నీ దేవునికి సమర్పించాలి. నిజానికి మన జీవితమునంతా ఆయనకు సమర్పించాలి.

అయితే బలుల కంటే శ్రేష్టమైనవి కొన్ని ఉన్నాయి. పాత నిబంధన కాలములో రాజైన సౌలు అమాలేకీయులపై దండెత్తి వారందరినీ, వారి పశువులను మందలను సమూలముగా నాశనము చేయవలెనని ఆజ్ఞాపింపబడ్డాడు. దేవుడతనికి విజయాన్ని అనుగ్రహించారు. సౌలు అమాలేకీయులలో ప్రతి పురుషుని, స్త్రీని, పిల్లలను నాశనము చేసాడు గాని వారి రాజైన



అగగును చెరపట్టి ప్రజలకు చూపించుటకు తీసికొని వచ్చాడు.

సౌలు జంతువులను, పశువులను అన్నీ నాశనం చేసాడు గాని వాటిలో బలిసిన వాటిని దేవునికి బలి యిచ్చుటకు తీసికొనివచ్చాడు. అతడు, తన సైన్యము విజయోత్సాహముతో తిరిగి రాగా ప్రవక్త యైన సమూయేలు అతనికెదురుగా వచ్చాడు. సౌలు అయితే సమూయేలు తనను అభినందించడానికి వచ్చాడని తలంచాడు. "యెహోవా ఆజ్ఞను నేను నెరవేర్చితినని సౌలు అనగా సమూయేలు అలాగైతే నాకు వినబడుచున్న గొర్రెల అరుపులును, ఎడ్ల రంకెలును ఎక్కడివి? అని అడిగెను. అందుకు సౌలు నీ దేవుడైన యెహోవాకు బలులనర్పించుటకై జనులు గొర్రెలలోను ఎడ్లలోను మంచి వాటిని ఉండనిచ్చిరి; మిగిలిన వాటినన్నిటిని మేము నిర్మూలము చేసితిమనెను". అందుకు సమూయేలు తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు ఒకడు దహన బలులను, బలులు అర్పించుట వలనను ఆయన సంతోషించునా? ఆలోచించుము బలులు అర్పించుట కంటె ఆజ్ఞ గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటె మాట వినుటయు శ్రేష్ఠము" అని చెప్పెను (I సమూ 15:12-23).

దేవుడు ఎల్లప్పుడు పరిపూర్ణ విధేయతనే కోరెను. సగము విధేయత, పూర్తి అవిధేయత దేవునికి హేయము. ఒకడు గొప్ప త్యాగములు చేయవచ్చును. అతడు తన సమయాన్ని ధనాన్ని త్యాగము చేయవచ్చును. ఒకడు కాల్చబడుటకు తన శరీరమును అప్పగించవచ్చును. గాని అతడు దేవునికి పరిపూర్ణ విధేయత చూపని యెడల అతడు చేసినదంతయు వ్యర్థము.

బలి కంటే శ్రేష్ఠమైన మరి రెండు సంగతులున్నాయని ప్రవక్తయైన హోషేయ చెప్పుచున్నాడు : "నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహన బలి కంటె దేవుని గూర్చిన జ్ఞానము నాకిష్టమైనది" (హోషేయ 6:6).

హోషేయు కాలములో ప్రజలు కూడుకొని దేవుని సరిగనే ఆరాధించు చుండిరి గాని వారిలో కొందరు యాజకులు సహా తమ పొరుగు వారి యెడల ఘోరముగా అపరాధులైరి. కొందరు దొంగలు, మరికొందరు నరహంతకులు. ఆ దేశములో న్యాయము లేదు. కనికరము అస్సలు లేదు. అనగా

వారి హృదయములో దేవుని గూర్చిన జ్ఞానము లేదు. దైవ వాక్య జ్ఞానము లేనందున అది వారి జీవితములలో కనబడినది.

ప్రవక్తయైన మీకా కాలములో కూడ అదే సమస్యయుండెను. అతడిట్లు వ్రాసాడు : "ఏమి తీసికొని వచ్చి నేను యెహోవాను దర్శింతును? ఏమి తీసికొని వచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును? దహన బలులను ఏడాది దూడలను అర్పించి దర్శింతునా? వేల కొలది పొట్టేళ్లను వేలాది నదులంత విస్తారమైన తైలమును ఆయనకు సంతోషము కలుగజేయునా? నా అతిక్రమమునకై నా జ్యేష్ట పుత్రుని నేనిత్తునా? నా పాప పరిహారమునకై నా గర్భ ఫలమును నేనిత్తునా? మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియజేయ బడియున్నది. న్యాయముగా నడుచుకొను టయు, కనికరమును ప్రేమించుటయు దీన మనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతే గదా యెహోవా నిన్నడుగుచున్నాడు?" (మీకా 6:6-8).

ఇప్పుడు దీని భావమేమంటే పరిశు ద్ధులతో కలిసి ప్రభువు దినమున కూడుకొనుట ప్రాముఖ్యము. పాటలు పాడుటకు, ప్రార్థించుటకు, వాక్యోపదేశ మునకు, ప్రభు రాత్రి భోజనములో పాలుపొందుటకు, కానుక లిచ్చుటకు ఆదివారమున కూడుకొనుట ప్రాము ఖ్యము. అయితే మన ప్రభువైన దేవుని పూర్ణ హృదయముతోను, పూర్ణ మనస్సుతోను, పూర్ణ ఆత్మతోను ప్రేమించుట అత్యవసరము. మన పొరుగువారిని మన వలె ప్రేమించుట అవసరము. వినయ విధేయతలతో మనం ప్రభువును సేవించుటకు వెదకాలి. ఇతరులు మనలనెట్లు గౌరవించాలని కోరుదుమో మనం వారిని అట్లు గౌరవించాలి. అవసరాల్లో యున్న వారికి సహాయం చేయాలి. క్రియాజనక విశ్వాసమే క్రైస్తవ్యము.


అవును బలి కంటే శ్రేష్టమైన కొన్ని సంగతులున్నాయి; విధేయత, కనికరము, దేవుని గూర్చిన జ్ఞానము !!

**- రోయ్ బీస్లే**

> *"నీవు బలిని కోరు వాడవు కావు. కోరిన ఎడల నేను అర్పించుదును. దహన బలి నీకిష్టమైనది కాదు. విరిగిన మనస్సే దేవుని కిష్టమైన బలులు. దేవా విరిగి నలిగిన హృద యమును నీవు అలక్ష్యము చేయవు."*
>
> - కీర్తన 51: 16-19

# దేవుని ప్రజలు
## (The People of God)

***- John Thiesen***



పాత నిబంధన కాలపు ప్రవక్తయగు హోషేయ భవిష్యత్ దేవుని ప్రజలను గూర్చి యిట్లు ప్రవచించాడు : "నా జనము కాని వారితో మీరే నా జనము అని నేను చెప్పగా వారు నీవే మా దేవుడవు అని అందురు. ఇదే యెహోవా వాక్కు" (హోషేయ 2:23).

దేవుని జనము కాని ఈ జనము ఎవరు? తరువాత వారు దేవుని జనమయ్యిరి. అపొ.పౌలు ప్రకారము వారు దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందలి విశ్వాసులు : "యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:26-27).

ఈనాడు ఎవరు యేసు క్రీస్తు నందు విశ్వాసముంచి, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుదురో వారిని దేవుడు తన ప్రజలుగా ఎంచుకున్నారు. హోషేయ ప్రవచనము ఇట్లు నెరవేరుచున్నది.

ఈ ప్రజలు ప్రభువు యొక్క సంఘమై యున్నారు. అది దేవుని మందిరము (Iతిమో 3:15). వారు నీటిమూలము గాను ఆత్మమూలము గాను తిరిగి జన్మించినందున దేవుని కుటుంబ సభ్యులయ్యారు (యోహాను 3:3-5).

వారు దేవుని బిడ్డలైన వారసులు, "అనగా దేవుని వారసులు, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమ పడిన యెడల క్రీస్తుతోడి వారసులు" (రోమా 8:16-17).

ప్రతి యుగములోని దేవుని ప్రజలు మూడు ప్రాముఖ్య లక్షణములను కలిగి యుండిరి :

### విశ్వాసము యొక్క లక్షణము

"విశ్వాసము లేకుండ దేవునికిష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6).

దేవుని ప్రజలు విశ్వాసభరితులు. హేబెలు విశ్వాసముతో దేవునికి శ్రేష్ఠమైన బలి అర్పించెను (హెబ్రీ 11:4). విశ్వాసమును బట్టి హానోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను (హెబ్రీ 11:5). విశ్వాసమును బట్టి నోవహు ఓడను నిర్మించెను (హెబ్రీ 11:7). అబ్రాహాము యాత్రికుడై యుండి విశ్వాసమును బట్టి తన కుమారుని అర్పించెను (హెబ్రీ 11:9, 17-19). విశ్వాసమును బట్టి మోషే దేవుని ప్రజలను ఐగుప్తు బానిసత్వము నుండి వెలుపలికి రప్పించెను (హెబ్రీ 11: 24-29). నేటి క్రైస్తవులు యేసు ప్రభువు తమ పాపముల విషయమై మృతి బొంది, సమాధి చేయబడి మూడవ దినమున సజీవునిగా లేచెనని విశ్వసించుదురు. ఆయన మృతులలో నుండి పునరుత్థాను డగుటయే గాక పరలోకమున కారోహణు డాయెను, దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడాయెను. విశ్వాసమును బట్టి క్రైస్తవులు ఆయన మరల వచ్చుననియు మృతులకును సజీవులకును తీర్పు తీర్చుననియు, దుష్టులను శిక్షించు ననియు, నీతిమంతులకు పరలోక నిత్య నివాసము ననుగ్రహించుననియు నమ్ముదురు.

### ఆరాధించే తత్వము

"దేవుడు ఆత్మయై యున్నాడు గనుక ఆయన నారాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను'' (యోహాను 4:24).

హేబెలు, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మొదలగువారందరు దేవునికి బలులనర్పించిరి. ఇశ్రాయేలీ యులు దేవాలయము దగ్గర బలులతోను, దశమ భాగములతోను, పండుగ దినములతోను, సబ్బాతులతోను, ప్రార్థనలతోను, అర్పణలతోను ఆరాధిం చిరి. క్రైస్తవులు దేవుని ప్రభు రాత్రి భోజనముతోను, పాటలతోను, ప్రార్థన తోను, వాక్యోపదేశముతోను, కానుకల తోను ఆరాధింతురు (అపొ.కా. 2:42; 20:7; ఎఫెసీ 5:19; I కొరింథీ 16:1-2). దేవునిచే అంగీకరింపబడే ఈ తత్వాన్ని యేసు బాగుచేసిన పుట్టు



గ్రుడ్డివాడిట్లు చెప్పాడు : "దేవుడు పాపుల మనవి ఆలకింపడని ఎరుగుదుము. ఎవడైనను దేవ భక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" (యోహాను 9:31).

## నీతిమంతము

"కావున మీరు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారి యింటి వలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపడుచు, కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు, ఆయన యందు నడుచు కొనుడి" (కొలస్స 2:6-7).

నోవహు నీతిమంతుడు. అతడు దేవునితో నడిచాడు (ఆది.కా. 6:9). లోతు నీతిమంతుడు (2 పేతురు 2:7-8). "మోషే భూమి మీద ఉన్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" (సంఖ్యా 12:3). తమ పాపములు క్షమించబడిన క్రైస్తవులు "దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు శరీరముకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి" తమ్మును తాము పవిత్రులనుగా చేసికొందురు (2 కొరింథీ 7:1).

మిత్రుడా నీవు దేవుని ప్రజలలో ఒకడవా? నీవు దేవుని బిడ్డవా? క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా నీవు దేవుని బిడ్డ కాగలవు.

**- జాన్ ధీసన్**



# దేవుని కృప
## (God's Grace)

*- Emily Fisher*

కృప అనగా యేమిటి? నిజానికి బైబిలు సంబంధమైన కృప అనగా యేమిటి? నీవు బైబిలును చదువుచుండగా దాని సంబంధమైన నేపధ్యమునంతా తెలిసికొనుము.

1) నీ బైబిలులో ముందుగా కృప అను మాట వ్రాసికొనుము (ఆది.కా. 6:8-9). "అయితే నోవహు యెహోవా దృష్టి యందు కృప పొందిన వాడాయెను". అతడు "యెహోవా తనకు ఆజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను" గనుక దేవుని కృప పొందెను (ఆది.కా. 6:22). నిర్గమ 33:17ను కూడ చూడుము.

2) జెకర్యా గ్రంథముకు వెళ్లుము అక్కడ కృప వాగ్ధానము చేయబడెను (I పేతురు 1:10-12). ఇక్కడ క్రీస్తు యొక్క ఆత్మ; ఆత్మ యొుక్క కృప అను సంగతులను గమనించుము (యోహాను 1:14-18).

3) నిర్గమ కాండములో ఇశ్రాయేలీయుల చరిత్ర ద్వారా కృపను గమనించుము (ఎజ్రా 9:8; జెకర్యా 13:2; 12:10).

4) I యోహాను మొదటి అధ్యాయములో "యేసు క్రీస్తు ద్వారా కృప"ను గమనించుము (I కొరింథీ 1:4; రోమా 3:24; I తిమో 1:14; 2 తిమో 1:9; 2:1; అపో.కా. 15:9,11ను కూడా గమనించుము.

5) అపో.కా. 15 అధ్యాయము తెరువుము. అందరు ఒకే విధముగ రక్షింపబడుదురు గనుక అందరికీ కృప యని గమనించుము (అపో.కా. 14:3).

6) "కృపా వాక్యమును వినుము" (అపో.కా. 18:27-28). అపో.కా. 11:21-24 కూడ చూడుము.

7) అపో.కా. 11లో ప్రజలు విశ్వసించి ప్రభువు తట్టు తిరిగినప్పుడు కృపను చూడగలము (రోమా 5ను చదువుము).

8) విశ్వాసము ద్వారా కృపను పొంద గలము (రోమా 4:16). రోమా 6లో, కృపను బట్టి మనము పాపము విషయమై మృతి బొంది క్రీస్తు యొక్క మరణము లోనికి బాప్తిస్మము పొందగలము. తీతు 2:11-3:7 వరకు చూడుము.

9) మనమెట్లు జీవించాలో కృప

మనకు బోధించును (2కొరింథీ 8:9).

10) మన క్రియలలో కృప యందు అభివృద్ధి జెందగలము (ఎఫెసీ 4:29; కొలస్స 3:16; 4:6). మన సంభాషణలోను, మన దైనందిన జీవితములోను కృప యందు విస్తరించ గలము. I పేతురు 4:8–11; హెబ్రీ 12:15 చూడుము.

11) కృపలో వెలితి కలిగియుండకుము, దానిని నిర్లక్ష్యము చేయకుము (గలతీ 2:21). దానిని వ్యర్ధముగా పొందకుము (2 కొరింథీ 6:1). దానిని నిర్వీర్యము చేయకుము (యూదా 4). కృప నుండి తొలగిపోకుము (గలతీ 5:4) I పేతురు 5:12 చూడుము.

12) కృపలో నిలుపుము (అపొ.కా. 13:43). 2 పేతురు 3:18.

13) కృపలో ఎదుగుము (అపొ.కా. 20:32).

14) కృపా వాక్యము మనకు స్వాస్థ్యమును ఏర్పరచును (I పేతురు 1:13).

15) కృప నిరీక్షణను కలుగజేయును (2 థెస్స 2:16; హెబ్రీ 4:16).

16) క్రీస్తు వలన సింహాసనము యొద్ద కృప పొందుదుము (హెబ్రీ 12:28; 2 కొరింథీ 4:15).

17) కృప కృతజ్ఞతను కలిగించును (ఎఫెసీ 2:1–10).

18) ఎఫెసీ పత్రిక చదువుము. అది అంతా కృపతో నిండయున్నది. కృప రక్షించును. దేవుడు సర్వ కృపానిధి (I పేతురు 5:10).

**– ఎమిలీ ఫిషర్**

యెహోవా దయాళుడు, ఆయనకు కృతజ్ఞతా స్తుతులు
చెల్లించుడి
ఆయన కృప నిరంతరముండును
దేవదేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి.
ఆయన కృప నిరంతరముండును
ప్రభువుల ప్రభువునకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి
ఆయన కృప నిరంతరముండును

(కీర్తన 136:1–3)

# క్షయమైనది అక్షయతను ధరించుకొనును
# (The Mortal will Put on Immortality)

***- James W. Farris***



**"మనందరం ఎక్కడో ఒక చోట నిత్యము ఉందుము"** అనే పుస్తకాన్ని సోదరులు తామస్ బి. వారెన్‌గారు వ్రాసారు. ఆ పుస్తకం ఒక వాస్తవాన్ని ఉద్ఘాటించుటయేగాక, బైబిలు సిద్ధాంతాన్ని ధృవపరచుచున్నది.

నిత్యత్వము అనే భయంకర వాస్తవాన్ని బట్టి ఇప్పుడు భూమి మీద జీవించుచున్న ప్రతి వ్యక్తి దేవుని వాక్యపు వెలుగులో తన జీవితాన్ని ఒకసారి పరీక్షించుకోవాలి. ఒకడు చనిపోయిన తరువాత తన స్థితిని ఏ మాత్రము మార్చుకోలేడు. చనిపోయిన వారికి రెండవ తరుణం అంటూ యేమీ వుండదు. యేసు "పునరుత్థానమును జీవమును నేనే; నా యందు విశ్వాస ముంచువాడు చనిపోయినను బ్రదుకును. బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడును మరి ఎన్నటికిని చనిపోడు"

అని చెప్పెను (యోహాను 11:25-26). అపొ.పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : “మృతుల పునరుత్థానము లేని యెడల క్రీస్తు కూడ లేపబడియుండలేదు” (I కొరింథీ 15:13). “అంతే కాదు. క్రీస్తు నందు నిద్రించిన వారును నశించిరి” (I కొరింథీ 15:18).

అయినను క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నందున మనకు నిత్య జీవమును గూర్చిన నిరీక్షణ యున్నది. “గనుక ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు విజయ మందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును” (I కొరింథీ 15:54). గనుక మన నిరీక్షణ క్రీస్తు యొక్క పునరుత్థానము వలనను, ఆయన రెండవ రాకడను గూర్చిన వాగ్ధానము మీదను యున్నదని పౌలు చెప్పుచున్నాడు.

ఈ భౌతిక, తాత్కాలిక ఉనికికి బదులు అమర్త్యతను ప్రజలు వెదుకుచున్నారు, కాంక్షించుచున్నారు. నిజమే సహో. వారెన్‌గారు తన గ్రంథములో చెప్పినట్లు మనందరి వ్యక్తిత్వము నిత్యము నిలిచియుండును. అయితే మనలను మార్చగల వ్యక్తి ఒకే ఒక్కరున్నారు. గొప్ప పునరుత్థానము ద్వారాను తన అమర్త్యత్వము వలనను దేవుని కుమారుడైన యేసు ఒక్కరే. క్రైస్తవునికైతే నిత్య జీవిత నిరీక్షణ యున్నది గాని, పాపికైతే నిత్య నాశనమున్నది. మత్తయి 25:46లో యేసు దానిని గూర్చి చెప్పారు.

**ప్రాణము అను చిన్న గీత ద్వారా మనము నిత్యత్వము నుండి వేరుచేయబడి యున్నాము :** మన జీవము అంతలో కనబడి అంతలో ఆవిరియైపోవునట్టిది (యాకోబు 4:14). దేవుని బిడ్డల వలె మనం ప్రతి దినము సంభ్రమాశ్చర్యముల తోను, ప్రతిష్టించుకొనిన పరిచర్యతోను ప్రతిదినము మనము గడుపుదుము. ఈ జీవితాంతమున దేవుని బిడ్డయైనవాడు భౌతిక సమాధిలో ఉంచబడ్డాడు. అయితే పౌలు ఉపదేశించినట్లు “ప్రభువు నందు నిద్రించినవారు మొదట లేతురు” అనే నిరీక్షణ కలిగి సమాధి చేయబడ్డాము (I థెస్స 4:16).

“ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తు నందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటల చేత ఒకని నొకడు ఆదరించుకొనుడి” (I థెస్స 4:16-18).

**- జేమ్స్ ఫేరిస్**

# క్రీస్తే సర్వ లోక రక్షకుడు
## (Christ is the Saviour of the World)

***- S.R. Tirugulla***

సృష్టికి పూర్వము అనగా ఆది యందే దేవుని వాక్యమున్నదనియు అది ఆయన వద్దనే కలదనియు, ఆయనే దేవుడనియు పరిశుద్ధ గ్రంథము తెలుపుచున్నది. ఆ వాక్యమే శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మనుష్యుల మధ్య కొంతకాలము నివాసమున్నను ఆదిలోనే ఆయన దేవునితో ఉన్నటుల కూడ చదువగలము. ఆయన లేకుండ ఏమియు కలుగలేదు. గనుక అన్నియు ఆయన వలన మాత్రమే కలిగియుండెనని గ్రహించగలము. (దైవత్వమనగా తండ్రి కుమార పరిశుద్ధాత్మల ఏకత్వమే గాని భిన్నత్వమెంత మాత్రము కాదని తెలియుచున్నది). తండ్రి వలన కలిగిన అద్వితీయ (ఏకైక) కుమారుని మహిమ వలె మనమాయన మహిమను కనుగొన్నాము. స్వకార్యములకే పరిమితమయిన మానవులు క్రీస్తుకు కలిగిన మనస్సు కూడ పొంది ఇతరుల పనులు (తోడ్పాటు) కూడ చూడవలెను. ఎందుకనగా ప్రభువైన క్రీస్తు యేసు దైవ స్వరూపుడయినను, దేవునితో సమానముగా నుండు భాగ్యమును విడచి మనుష్య పోలికెగా పుట్టి, దాసుని వలె తన్ను తాను తగ్గించుకొని రిక్తునిగా నుండెను. అందుకే పరమందున్నవారు గాని, భూ నివాసులు గాని, భూమి క్రింద నున్న వారేగాని ప్రతివాని మోకాలు యేసు క్రీస్తు నామమున వంగునట్లును, తండ్రియైన దేవుని మహిమపరచుటకు గాను, ప్రతి నాలుక యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనుటకును ఆయన క్రీస్తును అధికముగా హెచ్చించి అన్ని నామములకు పై నామమును ఆయన కిచ్చియున్నారు

### కన్యకు జన్మించుట

“.... ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు (దీనికి దేవుడు మనకు తోడని అర్థము) పెట్టును” (యెషయా 7:14) అను ప్రవచనము నెఱవేరినట్లు మత్తయి 1:22,23లో మనము చూడగలము. ముప్పది మూడున్నర సంవత్సరముల పాటు భూనివాసము కొనసాగించినను ఆయన ఏనాడూ భూసంబంధి కాలేదు! మనుష్య కుమారునిగ పిలుపించు కొనినను ఎట్టి పరిస్థితులలోను యేసు దేవ కుమారుడని ఆయన క్రియలే వ్యక్తపరచెడివి. “మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో

సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధించబడినను, ఆయన పాపము లేని వాడుగా ఉండెను" (హెబ్రీ 4:15). అదే విధముగా "ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటము కనబడలేదు" (I పేతురు 2:22). దీనిని లోకము గ్రహించగలదు. ఒకనాడు బేతనియ అను గ్రామములో మార్తయను స్త్రీ తన ఇంటి పని ఒత్తిడి వలన విచారించుచూ తన సోదరి మరియ సహాయము నాశించగా ఆమె (మరియ) నిజమగు అవుసరత గుర్తెరిగి, వారి యింట అతిథిగా వచ్చిన యేసు పాదముల వద్ద కూర్చొని శ్రద్ధగా ఆయన బోధను వినుచుండెను. అయితే ఆయన "మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచు కొనెను, అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని'' (లూకా 10:42) మార్తతో చెప్పెను. మన పనులలో ఏది ఉత్తమమైనదో సర్వోత్తముడయిన క్రీస్తే తెలిపెను కదా! "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17).

## ఆశ్చర్యకరమైన ఆయన బోధలు

యేసు బోధకు అచటి జన సమూహములే ఆశ్చర్యపడుచుండెడి వారని మత్తయి 7:28,29లో వ్రాయబడినది. శాస్త్రుల ధోరణి వలె విమర్శనాత్మకముగా కాక, అధికారము గల వాని వలె ఎల్లరకు బోధించెడివాడు. ఆయన "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6) అని రూఢిగా పల్కెను. అట్లే తనను నమ్మిన సహచర యూదులను ధైర్యపరచుచూ నిర్ద్వందముగా ఇట్లనెను– "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" పలికెను (8:31,32).మత్తయి సువార్త చివరి వచనము చూడగా, యేసు–"నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నిటిని గైకొనవలెనని వారికి (యేసు శిష్యులుగా మారుచున్న జనులకు) బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదా కాలము మీతో కూడ ఉన్నాను" అని చెప్పెను.

మన రక్షణ కొరకై ఇల దిగిన యేసు త్యాగనిరతని దైవవాక్కులందనేక పర్యాయములు కనుగొనగలము. ఉదాహరణకు "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7). అటులనే, "పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన

రక్తము చేత అనగా, నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా (I పేతురు 1:18,19).

## ఆయన ఆరోహణము

క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడినట్లు మనము I కొరింథీ 15:12 వలన మాత్రమే గాక మత్తయి 28:5,6 వంటి వచనములు గూడ ఆధారమగును. కృపతో మనకు రక్షణార్థమైన సువార్తననుగ్రహించినాడు. "... మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును'' (మార్కు 16:15,16). ఆలాగునే అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము పఠించి రక్షణను గూర్చి సోదాహరణముగా తెలుసుకొనగలము. అందలి 2:38 పాపక్షమాపణను అనగా, పాపములను కడిగివేసికొనుట (22:16) గూర్చి వివరించును. ఇదియంతయు "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" (యోహాను 3:16) గనుకనే జరుగుచున్నది. రోమా 5:6-11 చూడగా ఆయన ప్రేమకు అంతే లేదని తెలియుచున్నది. పాపులయిన మానవులను రక్షించుటకు తండ్రియైన దేవుడు తన సొంత ప్రియ కుమారునే సిలువ మరణమునకు గురి చేసెను కదా! కాబట్టి "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు'' (ఎఫెసీ 2:8,9) మరియు "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై..." (తీతు 2:11-) యున్నది.

అనేకుల సమక్షమున పరలోకారోహణుడై లేఖనము చెప్పురీతిన తండ్రియైన దేవుని కుడిప్రక్కన ఆసీనుడైన క్రీస్తు హఠాత్తుగా నొకదినమున తిరిగిరానైయున్నాడు. ఆయన రెండవ రాకడ ఏ దినమందు జరుగునో దాని వేళ విశేషములు తెలుపలేదు. కాని అదొక రాత్రివేళలో ఇంట చొరబడు దొంగ యొక్క రాకడ సమయముతో పోల్చబడినది. నిర్ణయించబడని ఆ క్షణమునకు ముందు ఇంకను రక్షింపబడని ఆత్మల కొరకు దేవుడే దీర్ఘ శాంతము వహించుచున్నట్లు సత్యవాక్యమే చెప్పుచున్నది! నిరీక్షణ లేని ఇతరుల వలె మనము దుఃఖపడకుండుట ఎంత మాత్రము ఆయనకు యిష్టము లేదు కనుక మరణము నొందు వారిని గూర్చిన సత్యము ముందుగానే మనకు తెలుపుచున్నాడు (దీనికి అనుగుణ వాక్యములుగ I థెస్స 4:13-18 మరియు యోహాను 14:1-6 చూడండి).

**- యస్.ఆర్.తిరుగుళ్ల, చీపురుపల్లి**

# ప్రభువా, మేమెవరి యొద్దకు వెళ్లుదుము?
## (Lord to Whom Shall We Go?)

*- Alfred Meeks Sr.*

యేసు ప్రభువు ఈ లోకములో యున్నప్పుడు జనసమూహములు ఆయన మాటలను వినుటకు తండోపతండము లుగా వచ్చేవారు. ఆయన వారిని చూచి ఒక కొండ యెక్కి కూర్చుండెను (మత్తయి 5:1). ఆయన కొండ దిగి రాగా గొప్ప జన సమూహము ఆయనను వెంబడించెను (మత్తయి 8:1). ఆయన పేతురు ఇంటి యొద్ద ఉండగా నానావిధ రోగులను వారాయన యొద్దకు తెచ్చిరి. ఆయన వారినందరినీ స్వస్థపరచెను (మత్తయి 8:14-16). ''సామాన్య జనులు ఆయన మాటలను సంతోష ముతో వినుచుండిరి" యని చెప్పబడెను (మార్కు 12:37). ఆయన గలిలయ సముద్రమును దాటివెళ్లగా అక్కడ కూడ ఆయనను వెంబడించిరి (యోహాను 6:1-2).

ప్రజలు యేసునొద్దకు వచ్చుటకు అనేక కారణములుండెను. కొండ మీద నుండి ఆయన చేసిన ప్రసంగము ముగించగా, ''జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రుల వలె గాక అధికారము గలవానివలె వారికి బోధించెను" (మత్తయి 7:28-29).

యేసు చెప్పిన మాటలు అనేకులు వినిరి, గాని ఆయన బోధను బట్టి ఆయన విడిచి వెళ్లిపోయినవారు కూడ అనేకులుండిరి. ఐదు రొట్టెలు రెండు చేపలతో ఆయన 5000 మందికి ఆహారము పెట్టెను. మరునాడు కూడ ప్రజలు ఆయన యొద్దకు రాగా "జీవాహారమును గూర్చి ఆయన వారికి బోధించెను" (యోహాను 6:41-59). ఆ బోధను వినిన తరువాత "యిది కఠినమైన మాట, యిది ఎవడు వినగలడని చెప్పుకొనిరి" (యోహాను 6:60). ఆయన మరి కొన్ని మాటలు చెప్పిన తరువాత, "అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి మరి ఎన్నడు ఆయనను వెంబడించలేదు. కాబట్టి యేసు మీరు కూడ వెళ్లిపోవలెనని యున్నారా? అని ఆ పండ్రెండు మందిని అడుగగా, సీమోను పేతురు ప్రభువా యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గల వాడవు, నీవే దేవుని పరిశు ద్ధుడవని మేము విశ్వసించియున్నామని ఆయనతో చెప్పెను (యోహాను 6:66-68).

పేతురు వేసిన ప్రశ్న అపొస్తులు లందరికి ముఖ్యమైనది. "నిత్యజీవమును

గూర్చి నీవు తప్ప మాకింక ఎవరు చెప్పగలరు?" అనే భావము ఆ ప్రశ్నలో యున్నది. నీకు, నాకు కూడ ఆ మాటలు చెప్పేవాడొకడు అవుసరము. పేతురు వలె మనమును ప్రభువునొద్దకు రావాలి. ఆయన ఇంకను ప్రభువే. ఆయనే నిత్య జీవపు మాటలు గలవాడు. ఆయన మాటలను మనం వింటే దీవించ బడుదుము.

యేసు క్రీస్తుకు ఇహపరముల యందు సర్వాధికారమీయబడియున్నది (మత్తయి 28:18). ఈయధికారము వలన నిత్య జీవమును పొందుట యెట్లో ఆయనే మనకు చెప్పగలరు.

యేసు యొక్క మాటలను నేరుగా వినుట ద్వారా అపొస్తలులు నిత్య జీవపు మార్గమును గ్రహించుకొనిరి. అయితే ఆయన ఇప్పుడు శారీరకముగా భూమిపై లేనందున మనం ఆ నిత్యజీవపు మాటలను వేరేవిధముగా అనగా చదువుట ద్వారా తెలిసికొనవలెను. యేసు అపొస్తలుల ద్వారా తన మాటలను మనకు తెలియజేసారు. ఆయన పునరుత్థానుడై ఆరోహణుడైన తరువాత అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందుదురని వారికి తెలియజేసెను. "ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులను మీకు జ్ఞాపకము చేయును" అని ఆయన వారికి చెప్పెను (యోహాను 14:26).

అపొస్తలులు పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మను పొందిరి (అపొ.కా. 2:1-4). అపొస్తలులు సర్వసృష్టికి సువార్త బోధించాలని ఆయన ఆజ్ఞ యిచ్చెను (మార్కు 16:15-16). "వారు బయలు దేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచు చుండెను, ఆమేన్" (మార్కు 16:19-20). అపొ.కా. 2వ అధ్యాయము తరువాత అపొస్తలులు, మిగతా ఆత్మావేశ బోధకులు నిత్య జీవ మాటలను ప్రకటించుచు వచ్చిరి.

అపొస్తలులలో కొందరును, మరి కొందరును పరిశుద్ధాత్మావేశముతో బోధించుటయేగాక, ఆ వాక్యమును కూడ లిఖించిరి. దేవుడు ఆ లేఖనములను మన కొరకు నేటికిని భద్రము చేసియుంచారు. క్రొత్త నిబంధనను చదువుట ద్వారా నిత్య జీవపు మాటలను ఇప్పుడు మనము తెలిసికొనవచ్చును (2పేతురు 1:3,15; 3:1-2; యూదా:3). మనము క్రొత్త నిబంధన వర్తమానమునకు కలుప కుండా, దాని నుండి తీసివేయకుండా దానిని విశ్వసించాలి (ప్రకటన 22: 18-19). ఆయన ఇంకను ప్రభువై యున్నారు. ఆయన వాక్యములో ఇంకను శక్తియున్నది. మనం వాక్యము విని విశ్వసించి, దానికి లోబడితే నిత్య జీవమార్గములో ప్రవేశించగలము.

**- ఆల్ఫ్రెడ్ మీక్స్**

# క్రీస్తే కేంద్రమైయున్న మతము
# (A Christ Centered Religion)

*- Cliff Homes*

మన విశ్వాసము (మతము) యొక్క కేంద్రము యేసు క్రీస్తే. మన దృష్టికి కేంద్రము ఆయనే. ఆయన అట్లే యుండవలెను. ఆదిమ సంఘమునకు ఆయన ఎట్లు కేంద్రమై యుండెనో గమనించుము.



**ఆయనే వర్తమానము :** స్తెఫను హతసాక్షి యైన తరువాత క్రైస్తవులు అంతియొకయకు వచ్చి "ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి" (అపొ. కా. 11:20). అపొ. పౌలు సిలువ వేయ బడిన యేసును గూర్చి ప్రకటించాడు (I కొరింథీ 1:23). అతడు యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములను గూర్చిన శుభవార్త ప్రకటించాడు (I కొరింథీ 15:1-4). అట్లే మన బోధ యొక్క కేంద్రం అంతా యేసే అయ్యుండాలి. మనం ప్రకటించే సువార్త యొక్క ముఖ్యాంశము ఆయనే.

**ప్రజలు ఆయన వైపే మార్పు జెందారు :** అంతియొకయలో ప్రభువైన యేసును గూర్చి విన్నవారు విశ్వసించి "అనేకులు ప్రభువు తట్టు తిరిగిరి" (అపొ.కా. 11:21). థెస్సలోనికయలో యున్నవారు విగ్రహములను విడిచిపెట్టి

"ఏలాగు దేవుని వైపు తిరిగితిరో" పౌలు వారికి జ్ఞాపకము చేసాడు (I థెస్స 1:9). ''నీవు క్రీస్తు సంఘం సభ్యుడవు ఎప్పుడయ్యావు?'' అని ఒక్కోసారి కొందరు మనలనడుగుదురు. మనము క్రైస్తవులమైనప్పుడు క్రీస్తు శరీరములో అనగా ఆయన సంఘములో ఒక భాగమవుదుము, నిజమే (అపో.కా. 2:47). నిజానికి "నీవు ప్రభువు తట్టు ఎప్పుడు తిరిగావు?'' అని అడిగితే మంచిది. ఒకడు క్రైస్తవుడయినప్పుడు అతడు క్రీస్తుతో సంబంధము కలిగియుంటాడు. మనము ఆయన తట్టే తిరగాలి.

**క్రైస్తవులు తమ భక్తి విశ్వాసములను ఆయన పైనే కలిగియుంటారు :** బర్నబాసు అంతియొకయలో నూతనముగా క్రైస్తవులను చూచి సంతోషించి ''ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను'' (అపో.కా. 11:23). క్రైస్తవుని యొక్క నమ్మకత్వము అంతా క్రీస్తుకే ప్రతిజ్ఞ చేయబడినది. మనం ఆయన ధ్వజము చేతబట్టి నడువవలెను. మనం హిత బోధ విషయమై యదార్థత కలిగియుండాలి. ఆయన ప్రజలుగా ఒండొరుల యెడల నమ్మకము కలిగి యేసులో జీవించాలి. మనము సత్యమునకు, ఆయన సంఘమునకు నమ్మకముగా లేని యెడల, క్రీస్తుకు అపనమ్మకస్థులమవుదుము.

**పాపులు ఆయన యొద్దకే తేబడిరి :** అంతియొకయలో అనేకులు ప్రభువు పక్షమున చేర్చబడిరి యని లూకా వ్రాసాడు (అపో.కా. 11:24). ''నా యొద్దకు రండి" అని యేసు పిలిచారు (మత్తయి 11:28). మన వర్తమానమునకు, విశ్వాసమునకు ముఖ్య కేంద్రముగా యేసు వుండాలి. ఎవడైనను క్రైస్తవ్యములో నుండి క్రీస్తును తీసివేసిన యెడల దానిలో మిగిలియున్నదేమిటి? క్రీస్తుకు బదులు మానవ కల్పిత బోధలను, విశ్వాస ప్రమాణములను, డినామినేషన్లను ఉంచిన యెడల, క్రీస్తును గాక మానవుని హెచ్చించిన యట్లగును. అట్టి ప్రయత్నము వలన సంఘ శిరస్సుగా క్రీస్తును గాక ఒక మానవుని, పారంపర్యమును, వారి బోధలను ఘనపరచినట్లగును. క్రీస్తే సంఘమునకు శిరస్సు, ఒక మానవుడు కాదు. ఆయనే సంఘము కొరకు తన రక్తాన్ని చిందించారు. ఒక మానవుడు కాదు. ఏదైనా భక్తి, విశ్వాసము, మతమునకు క్రీస్తు కేంద్ర బిందువు కాని యెడల అది భక్తి కాదు, విశ్వాసము కాదు, మతము కాదు!

**– క్లిఫ్ హోమ్స్**



# గొప్ప సువార్త ప్రసంగము

## (Great Evangelistic Preaching)

*- Cecil May Jr.*



మనము గొప్ప శక్తితో బోధించి మంచి ఫలితములను సాధించాలంటే మనము దిగువ వాస్తవములను విశ్వాసముతో బోధించాలి.

**క్రీస్తు లేకుండా ఎవడు రక్షింపబడజాలడు:** "నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు చెప్పారు (యోహాను 14:6). "ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము'' (అపొ.కా. 4:12). మనుష్యులు క్రీస్తును గూర్చి వింటేనే గాని జీవించలేరు. సువార్త అందరికీ. ఈ లోకం ఉన్నా రీతిగానే అంతా బాగుంటే, వాళ్లకు ఇంకా ఏమి చెప్పగలము? ఈ లోకం ఎరుగనిది మనం ఎరుగుదుమని హృదయపూర్వకముగా నమ్మితే, దానిని ఆసక్తితో వారికి ప్రచురించుదుము.

**రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది :** "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తియై యున్నది" (I కొరింథీ 1:18). "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను ఏలయనగా నమ్ము ప్రతివానికి ........

రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16). తన కుమారుని బలి యిచ్చుట ద్వారా దేవుడు బయలుపరచిన ప్రేమ మనలను దేవుని యొద్దకు ఆకర్షించును (యోహాను 12: 32-33). ప్రేమించుటకు అది నడిపించును (I యోహాను 4:19). సువార్త త్రాగుబోతును, మత్తుమందు బానిసను మార్చి సద్వర్తనులుగా చేయును. అబద్ధ బోధకునికి అది దేవుని మార్గమును మరింత విపులముగా విశదీకరించును. స్వార్థపరుడైన లోభిని సంతోషముగా యిచ్చువానిగా చేయును. సువార్త వాక్యము దేవుని కుమారుని స్వరము నిత్యజీవమును ప్రసాదించును. నిత్య నరకము నుండి మనలను తప్పించును (యోహాను 5:24-25).

**మానవుని రక్షించుటకు దేవుడు సువార్త ప్రకటనను ఒక సాధనముగా వినియోగిస్తారు :** మంటి ఘటములైన వారిలో సువార్త ఉంచబడియున్నది (2 కొరింథీ 4:5). "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుండి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడునని" యేసు తన శిష్యులకాజ్ఞాపించారు (మార్కు 16:15-16). ''దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానము చేత దేవుని ఎరుగకుండినందున సువార్త ప్రకటన యను వెర్రితనము చేత నమ్ముువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" (I కొరింథీ 1:21). సువార్త ప్రకటన ద్వారా ప్రజలు దేవుని తెలిసికొనాలి. అది దేవుని సంకల్పము.

**సువార్త ప్రకటించుటలో గొప్ప సంగతులు సంభవించును :** పేతురు మొట్టమొదటి సువార్త ప్రసంగము చేయగా ఇంచు మించు మూడు వేల మంది హృదయములో నొచ్చుకొని రక్షణను కోరుకొన్నారు (అపొ.కా. 2:37). ఫిలిప్పు నపుంసకునికి బోధించగా సువార్తను గ్రహించుకొని బాప్తిస్మము పొందాడు (అపొ.కా. 8:27-39). ఏథెన్సులో పౌలు సువార్త ప్రకటింపగా కొందరు హేళన చేసారు గాని మరికొందరు అతని హత్తుకొన్నారు (అపొ.కా. 17:32-34).

**మానవ కల్పిత బోధలు, పారంపర్యములు సంఘములను ఖాళీగా ఉంచును :** కల్పనా కథలతోను, మానవ సొంత భావములతోను బోధించబడే సువార్త ఎవరినీ రక్షించదు. అది చెవికింపుగా యుండవచ్చును గాని సత్యమును సంపూర్తిగా ప్రజలకు తెలియజేయవు. ఒకడు బోధించిన యెడల దేవోక్తులను బోధించినట్టు బోధించవలెను (I పేతురు 4:11). దేవుని సంకల్పము నంతయు బోధింపవలెను (అపొ.కా. 20:27). తద్వారా దేవుడు మహిమపరచబడును.

**– సీసెల్ మే**

# మనము ఋణస్థులము

## (We are Debtors)

***- John Harris***




రోమా 1:14-17లో అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు : "గ్రీసు దేశస్థులకును, గ్రీసు దేశస్థులు కానివారికిని జ్ఞానుల కును, మూఢులకును నేను ఋణస్థుడను. కాగా నా వలన నైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించు టకు సిద్ధముగా యున్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికిని మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది".

గొప్ప అపొస్తలుడైన పౌలు తన్ను తాను ఋణస్థునిగా ఎంచుకొనుచున్నాడు. జ్ఞానులకును, మూఢులకును అతడు ఋణపడియున్నాడు. ఎందు విషయమై పౌలు వీరికి ఋణపడియున్నాడు? వారి దగ్గర అప్పు చేసి తీర్చకయున్నాడా? కానే కాదు. సువార్త ప్రకటించు విషయంలో పౌలు వారికి ఋణపడియున్నాడు. వారి ఆత్మలను రక్షించు శక్తి అది.

సువార్త ప్రకటించుటలో పౌలు మాత్రమే గాక క్రైస్తవులందరు కూడ ఋణపడియున్నారు, ఏలయనగా సంఘము సత్యమునకు స్థంభమును దాని ఆధారమునై యున్నది (I తిమో 3:15). సత్యము మనలను స్వతంత్రులునుగా చేయునని యేసు చెప్పెను (యోహాను 8:32). దీనిని బట్టి మానవులు సత్యమును విని దానికి లోబడువరకు పాపవిముక్తులు కారని గ్రాహ్యమగు చున్నది. యోహాను 8:32లో యున్న స్వతంత్రము, పాపము నుండియా? యని కొందరడుగుదురు. రోమా 6:17 ఇట్లు చెప్పుచున్నది : "మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయపూర్వకముగా లోబడిన వారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము."

గనుక చదువరీ మనము ఋణపడి యున్నామని గ్రహించగోరుచున్నాను. ఈ



లోకమున కంతటికిని సువార్త ప్రకటించుటకు మనము ఋణపడి యున్నాము. అంతమాత్రమే కాదు దేవుడు పక్షపాతి కాదు అని గ్రహించిన తరువాత సర్వజనాంగానికీ సువార్త ప్రకటించుటలో ఋణపడియున్నాము.

**మొదటిగా మనము తండ్రియైన దేవునికి, కుమారుడైన యేసుక్రీస్తుకు ఋణపడియున్నాము.** ఏలయనగా, "దేవుడు లోకమునెంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయన ననుగ్రహించెను" (యోహాను 3:16). మరల "ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (I యోహాను 4:19). "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8).

**క్రైస్తవులమైన మనము ఒకరినొకరు ప్రేమించుటలోను గౌరవించుటలోను ఋణపడియున్నాము** (I పేతురు 1:22-23). ప్రేమ ఆజ్ఞాపింపబడినది. ఎంతమందిని మనము ప్రేమించాలి? "అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి" (I పేతురు 2:17).

**క్రీస్తు యొక్క వధువును ప్రేమించుటలో మనము ఋణపడి యున్నాము.** ఆ వధువే క్రీస్తు సంఘము! పరిశుద్ధ లేఖనములను మనకిచ్చినందున పరిశుద్ధాత్మకును, అపొస్తలులకును, లేఖకులకును మనము ఋణపడి యున్నాము. మంచి క్రైస్తవ పాఠశాలలకు, కాలేజీలకు మనము ఋణపడి యున్నాము. మన సంఘ పెద్దలకు, సువార్తికులకు ఋణపడి యున్నాము. ఇంకా ఎంతమందికి ఋణపడి యున్నామో మనం చాల చెప్పుకొన వచ్చును. మనం ఋణస్థులమని ఎల్లవేళలా జ్ఞాపకముంచు కొనుడి!

**- జాన్ హేరిస్**



# ఏ అధికారము వలన?

## (By What Authority?)

***- Rod Kyle***

యెరూషలేము దేవాలయములో రూకలు విక్రయించువారిని యేసు బయటకు త్రోలివేసారు. "ప్రధాన యాజకులు, శాస్త్రులు, పెద్దలు ఆయన యొద్దకు వచ్చి "నీవు ఏ అధికారము వలన ఈ కార్యములు చేయుచున్నావు? వీటిని చేయుటకు ఈయధికారము నీకెవ డిచ్చెనని అడిగిరి" (మార్కు 11:28).

అది నిజముగా సరియైన ప్రశ్నయే. అధికారము వలననే జీవన స్రవంతి కొనసాగును. అనుదినము దీనిని మనము ఎదుర్కొనుచుయుందుము.

ఆధ్యాత్మిక నైతిక విషయాల్లో మానవుని అధికారము మానవుని తలంపుల వలననే కలిగితే అతని అధికారము సరియైనదా? నా తలంపుల కంటే వేరొక మానవుని తలంపులు మత సంబంధ విషయాల్లో సరియైనవి ఎట్లగును? పొరబాటుకు గురియగు మానవునికి పొరబాట్లు చేయని దేవుని నియమము అత్యవసరము.

అట్టి నియమము లేక స్థాయి ఉన్నది. బైబిలు ఇట్లు చెప్పుచున్నది : "ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో కాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించు చున్నాము" (I కొరింథీ 2:11-13).

దేవుని మనస్సు మనకు తెలియజేయ బడినదని ఈ లేఖన భాగము మనకు తెలియజేయుచున్నది. అది పరిశుద్ధాత్మా వేశ లేఖకులచే లిఖింపబడిన బైబిలు గ్రంథములో బయలుపరచబడినది. ఈ సత్యాన్ని బోధించు మరికొన్ని లేఖన భాగములు యివిగో : 2 తిమోతి 3:15-17; రోమా 10:17; ఎఫెసీ 3:3-4. వాటిని చదువుము. అవే నీవు అనుసరించవలసిన దేవుని నియమములు.


యోహాను 12:48లో యేసు ఇట్లు చెప్పారు : "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలదు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును". దేవుని వాక్యమే నీయధికారమా?

**- రాడ్ కైల్**

# నోవహు దినములు ఏలాగుండెనో

# (As the Days of Noah were...)

***- Kabita Gootam***



యేసు దేవాలయము నుండి బయలుదేరి వెళ్లుచుండగా ఆయన శిష్యులాయన యొద్దకు వచ్చి - దేవాలయపు వినాశనము ఎప్పుడు జరుగును? మరియు నీ రాకడకును ఈ యుగసమాప్తికి సూచనలేవి? అని రెండు ప్రశ్నలు అడిగిరి. మొదటి ప్రశ్నకు సమాధానం మత్తయి 24:1-26 నందు వ్రాయబడియున్నది. మరియు రెండవ ప్రశ్నకు సమాధానం 27 నుండి 50 వచనముల యందు చదువగలము. "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను

పరలోకమందలి దూతలైనను, కుమారు డైనను ఎరుగరు. నోవహు దినములు ఏలాగుండెనో మనుష్య కుమారుని రాకడయును అలాగే ఉండును. “జలప్రళ యమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినము వరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసి కొనుచు పెండ్లికిచ్చుచు నుండి జలప్రళ యము వచ్చి అందరిని కొట్టుకొని పోవు వరకు ఎరుగక పోయిరి; అలాగుననే మనుష్య కుమారుని రాకడయు ఉ ండును” (మత్తయి 24:36-39). ఇక్కడ యేసు ఆయన యొక్క రెండవ రాకడను నోవహు సమయములో జలప్రళయము ముందు రోజులతో పోల్చెను.

నరులు భూమి మీద విస్తరింప నారంభించిన తరువాత వారి చెడుతనము భూమి మీద గొప్పదని దేవుడు చూచి నరులను చేసినందుకు సంతాపము నొంది జలప్రళయము ద్వారా భూమిని నాశనము చేయాలని నిర్ణయించుకొనెను. అయితే నీతిపరుడైన నోవహు యెహోవా దృష్టియందు కృపపొందిన వాడాయెను. దేవుడు నోవహును చితిసారకపు మ్రానుతో ఓడను చేసి అరలు పెట్టవలెనని ఆజ్ఞాపించెను. నోవహును అతని భార్యయు, అతని కుమారులును కోడండ్రును సమస్త జీవులలో ప్రతి జాతిలోను రెండేసి చొప్పున ఓడలోనికి ప్రవేశించి నలుబది పగళ్లును, నలుబది రాత్రులును కురిసిన ప్రచండ వర్షము నుండి రక్షింపబడెను. అప్పటి దినము వరకు భూమి మీద వర్షము పడలేదు. అయినా నోవహు దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారము యావత్తును చేసెను. “విశ్వాసమును బట్టి నోవహు అదివరకు చూడని సంగతులను గూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై తన యింటి వారి రక్షణ కొరకు ఒక ఓడను సిద్ధము చేసెను. అందువలన అతడు లోకము మీద నేరస్థాపన చేసి విశ్వాసమును బట్టి కలుగు నీతికి వారసు డాయెను” (హెబ్రీ 11:7). మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక భక్తిహీనుల సమూహము మీదికి జలప్రళయమును రప్పించి నప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను (2 పేతురు2:5). మనము జల ప్రళయము ముందటి తరమును రెండు వర్గాలుగా విభజించగలము... నోవహు అతని భార్యయు అతని కుమారులు, అతని కోడండ్రును ఓడలోనికి ప్రవేశించి రక్షింపబడెను. వీరు మొదటి వర్గము, మరియు రెండవ వర్గమునకు చెందిన ప్రజలు ఓడ వెలుపల ఉన్నవారు తినుచు త్రాగుచు, పెండ్లిచేసికొనుచు, పెండ్లి కిచ్చుచు నుండి జలప్రళయము వచ్చి అందరిని కొట్టుకొనిపోవువరకు ఎరుగకపోయిరి (మత్తయి 24:38,39).

ఇప్పుడు మనము యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందు రోజులలో

జీవించుచున్నాము. మనము ఈ తరములోను రెండు వర్గాల ప్రజలను చూడగలము. ఎవరు సువార్త విని దానికి విధేయులై యున్నారో వారు సురక్షితముగా నోవహు యొక్క కుటుంబము ఓడలో రక్షింపబడినట్లు సంఘముతో చేర్చబడి రక్షింపబడియున్నారు. ఎవరు దేవునికి మరియు దేవుని యొక్క వాక్యమునకు దూరముగా ఉన్నారో వారు రెండవ వర్గమునకు చెందినవారు.

"ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్లలోనుండియు నీళ్లవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్లవలన అప్పుడున్న లోకము నీటి వరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువ చేయబడినవై అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి" (2 పేతురు 3:5-7). అయితే ఆ దినమును గూర్చియు, ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను యెరుగరు (మత్తయి 24:36). మీ హృదయములు ఒకవేళ తిండి వలనను మత్తువలనను ఐహిక విచారముల వలనను మందముగా ఉన్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదకి ఉరి వచ్చినట్టు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి. ఆ దినము భూమి యందంతట నివసించు వారందరి మీదికి అకస్మాత్తుగా వచ్చును. కాబట్టి మీరు జరగబోవు వాటినెల్లను తప్పించుకొని, మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగల వారగునట్లు ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు మెలకువగా ఉండుడని యేసు చెప్పెను (లూకా 21:34-36). అపోస్తులుడైన పౌలు థెస్సలోనికయుల సంఘమునకు ఈ విధముగా వ్రాసెను. "లోకులు నెమ్మదిగా ఉన్నది, భయమేమియు లేదని చెప్పుకొను చుండగా, గర్భిణి స్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి ఆకస్మికముగా నాశనము తటస్థించును గనుక వారెంతమాత్రము తప్పించుకొనలేరు" (1 థెస్సలోనికయులు 5:3).

జలప్రళయము ముందటి తరము వారు నోవహు బోధయందు నమ్మిక యుంచలేదు, దానిని లక్ష్యపెట్టలేదు. నోవహును నిర్లక్ష్యము చేసి ఎగతాళి చేసిరి. వారు తినుచు త్రాగుచు పెండ్లిచేసికొనుచు, పెండ్లికిచ్చుటలో నిమగ్నవైరి. మనము ఇప్పుడు యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడ ముందటి సమయములో జీవించుచున్నాము గనుక, రెండవ వర్గపు ప్రజలు వలె నశింపబడకుండ ఉండునట్లు మెలకువగా ఉండి దేవుని కలిసికొనుటకు మనల్ని మనము సిద్ధపరచుకొందము.

**- కబితా గూటం**

# మార్పు జెందుట
## (Conversion)

***- Bill Dillon***



మార్పు జెందుట అనగానేమి? అది ఎందుకు అవుసరం? ఒక వ్యక్తి మార్పు జెందినప్పుడు ఖచ్చితంగా యేమి జరుగును? ఈ ప్రశ్నలకు బైబిలు కరక్ట్ జవాబులనిచ్చుచున్నది.

కన్వర్షన్‌లో నిజానికి మార్పు కనబడతాది. ప్రకృతిలో అనేక మార్పులు మనం చూస్తూయుంటాము. కర్ర నుండి పేపరు తయారుచేస్తారు. బొగ్గు ముక్కను డయమండ్‌గా మార్పు చేయవచ్చును.

ఆత్మీయ విషయాల్లో పాపపు జీవితం నుండి నీతి గల జీవితానికి మార్చబడడం కన్వర్షన్ అని చెప్పుకోవచ్చును. మత్తయి 18:3లో యేసు, "మీరు మార్పునొంది బిడ్డల వంటి వారైతేనే గాని మీరు పరలోకములో ప్రవేశింపనే ప్రవేశింపరు" అని చెప్పారు.

ఏదైనా ఒక పురుషుడు గాని, స్త్రీ గాని మార్పు జెందితే వారి జీవితంలో ఒక విధమైన కరువు సంభవిస్తాది. అది ఆహార విషయమైన కరువు కాదు గాని, భావములోను, ప్రయోజనములోను అది

కనబడ్తాది. సర్వశక్తుడైన దేవుడు తన వాక్యము ద్వారా ఒకని ఆత్మను కదలించగా అతని అంతరాత్మ బాధింప బడుట ఆరంభమగును. అప్పుడతడు, "నా పాపమును గూర్చి నేనేమి చేయాలి?" యని ప్రశ్నించుకొనును.



అతని ఆత్మ నిస్సహాయస్థితిలో పడును. చివరి దశకు వచ్చేశాం. ఇహ లోక సంబంధ వినోదములు, సుఖములు అర్ధరహితమగును. చివరకు మనం దేవునితో సమాధానపడు వరకు మనకు శాంతి యుండదు, విశ్రాంతి యుండదు. ఈ లోక దుష్టశక్తులను గూర్చి తెలిసికొనుచు, దేవుడు లేకుండా మనం యేమీ చేయలేము. మనం నశించిపోతాం, మనం మార్పు జెందాలి.

మార్పు జెందుటలో 1) హృదయ మార్పు కావాలి. యిది విశ్వాసము ద్వారా సాధ్యమగును (అపొ.కా. 15:9). 2) భక్తిలో మార్పు అవసరం. క్రీస్తును ఇతరుల ఎదుట ఒప్పుకొనుటలో యిది సాధ్యమగును (రోమా 10:9-10; అపొ.కా. 8:37). 3) స్థితిలో మార్పు బాప్తిస్మము పొందుటలో మన స్థితి, సహవాసములో మార్పు కలుగును (గలతీ 3:26-27).

మార్పు అవసరం ఎందుకనగా మార్పు జెందని పాపులు దేవునికి పనికి రారు, దేవునిచే అంగీకరింపబడరు. పాపులు పరిశుద్ధులుగా మారాలి. యిది ఒక గొప్ప క్రియ. దీనిని దేవుడు మాత్రమే చేయగలరు.

నేను దేవుని వైపు మారి, ఆయనను తెలిసికోవాలంటే నేను మొట్టమొదట దేవుని వెదకి ఆయన ఆజ్ఞలను గైకొనాలి. దేవుని ఏకైక కుమారుడగు యేసుక్రీస్తు మన నిమిత్తము భువి నుండి దివికి సుదీర్ఘ ప్రయాణం చేసారు. "ఏలయనగా మనమింకను పాపులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను" (రోమా 5:6). ఆయన సిలువపై వ్రేలాడుచు తన రక్తాన్ని ప్రాణాన్ని ధారబోసారు. ఎందువలన? మారు మనస్సు పొంది, ఆయనకు విధేయులైన వారందరినీ రక్షించుటకు. నీవు మార్పు జెందావా? క్రీస్తు నందు విశ్వాసముంచి, మారు మనస్సు పొంది బాప్తిస్మము పొందుము. అప్పుడు నీ జీవితం మార్పు జెందును.

**- బిల్ డిల్లాన్**

# మారు మనస్సు పొందుడి లేదా నశించుడి
## (Repent or Perish)

*- Dennis Gulledge*



మారు మనస్సును గూర్చిన ఆవశ్యకతను తెలియజేయడానికి బోధకులు పై మాటలను తరుచు వినియోగిస్తారు. మార్పు జెందుటలో పాపము నుండి ఒకడు వైదొలగాలనుటలో సందేహము యేమీ లేదు (అపొ.కా. 17:30-31). మనం నమ్మి ఆచరించు ప్రతి దానికి లేఖనముల అధికారముండ వలెననుది నిస్సందేహము (Iథెస్స 5:21). ఈ సందర్భములో లూకా 13:1-5ను గమనించుదము :

"పిలాతు గలిలయుల కొందరి రక్తమును వారి బలులతో కలిపి యుండెను. ఆ కాలమున అక్కడనున్న కొందరు ఆ సంగతి యేసుతో చెప్పగా ఆయన వారితో ఇట్లనెను : "ఈ గలిలయులు అట్టి హింస పొందినందున, వారు గలిలయులందరి కంటె పాపులని మీరు తలంచుచున్నారా? కారని మీతో చెప్పుచున్నాను. మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు. మరియు సిలోయములోని గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిది మంది యెరూషలేములో కాపురమున్న వారందరి కంటే అపరాధులని తలంచుచున్నారా? కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును ఆలగే నశింతురు" (లూకా 13:1-5).

ఇదియు, మరి కొన్ని లేఖన భాగములును మనము తప్పక ఉద్ఘాటించాలి. రక్షణ సంకల్పములో ఈ



అంశమును ఉపదేశించాలి. ఈ ప్రత్యేక సందర్భములో యేసు జనసమూహము నకు ఉపదేశించు చున్నారు (లూకా 12:1; 13,9). వేషధారణను గూర్చి ఆయన చేసిన ఉపదేశము ఈ భాగములో యున్నది. ధనాశను గూర్చి, లోభత్వమును గూర్చి, మెళకువగా యుండుటను గూర్చి, సంభవింపబోవు విషాదమును గూర్చి (లూకా 12:49-59), మారుమనస్సును గూర్చి ఆయన బోధించారు (లూకా 13:1-9). మొదటి వచనములో లేఖనములలో లేని సంఘటన గూర్చి లూకా వ్రాసాడు. ఆందోళనలు, తిరుగుబాటులు ఆ రోజులలో సహజముగా జరిగేవి. పిలాతు యొక్క దుష్టత్వము ఇక్కడ చెప్పబడినది. చంపబడినవారు పాపులని పెక్కు మంది యూదులు తలంచేవారు. మేము వారి కంటె నీతిమంతులమని తలంచేవారు.

అట్టి అసత్య భావములను గూర్చి యేసు ముందుగనే బోధించారు (యోహాను 3:9). ప్రభువు సిలోయము గోపురము కూలిపోయి చనిపోయిన 18 మందిని గూర్చి కూడా చెప్పారు. మారు మనస్సును గూర్చిన ప్రాముఖ్యతను బోధించడానికి యేసు ఈ రెండు ఉదాహరణలను వారికి చూపించారు. ఇశ్రాయేలు మారుమనస్సు పొందాలి (మత్తయి 4:17). నలుబది సంవత్సరముల తరువాత యెరూషలేము నాశనమగుటలో కూడ ఇశ్రాయేలీయుల మారుమనస్సు అవుసరం. గనుక మనమును మారుమనస్సు పొందని యెడల నశించెదము. చారిత్రాత్మక వాస్తవములను బట్టి మారుమనస్సు పొందని యెడల మనము కూడా నశించెదమని గమనించాలి.

**- డెన్నిస్ గుల్లెడ్జ్**

# సిద్ధముగా లేనివారు
## (They Who Were Not Ready)

***- Bradley S. Choate***

"ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు" (ప్రక 3:3). ఈ వచనం యేమి చెప్పుచున్నదో ఎన్నడైనా ఆలోచించావా? అది యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి చెప్పుచున్నది. దీనిని గూర్చి బైబిలు అనేకసార్లు చెప్పుచున్నది. వాటిలో అనేకమున్నవి గాని నేను రెండు ఉదాహరణలు మీకు చెబుతాను.

### పది మంది కన్యకలు (మత్తయి 25:1-13)

యేసు పది మంది కన్యకలను గూర్చి ఉపమానము చెప్పారు. వారిలో ఐదుగురు బుద్ధిగలవారు, ఐదుగురు బుద్ధి లేనివారు. ఈ కన్యకలు తమ దివిటీలతో పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు బయలు వెళ్లిరి. బుద్ధిలేనివారు తమ దివిటీలతో వెళ్లారు గాని సరిపడినంత నూనెతో వెళ్లలేదు. గాని బుద్ధిగలవారు తమ దివిటీలకు అవుసరమైన నూనెతో వెళ్లిరి. పెండ్లికుమారుని రాక సమీపించగా బుద్ధి లేనివారు " మా దివిటీలు ఆరిపోవు చున్నవి గాన మాకు నూనె ఇయ్యుడి" యని బుద్ధిగలవారినడిగిరి. అయితే మావద్ద నున్నది "మీకును మాకును సరిపోదని" ఉత్తరమిచ్చిరి.

బుద్ధిలేనివారు నూనె కొనడానికి వెళ్లగా, పెండ్లికుమారుడు వచ్చెను. సిద్ధముగా యున్నవారు అతనితో పెండ్లికి వెళ్లిరి. వారు లోపలికి పోగా ద్వారము మూయబడెను. తదుపరి బుద్ధిలేని కన్యకలు వచ్చి "అయ్యా మాకు తలుపు తీయుడి'' యని అరచారు గాని "'మీరెవరో నాకు తెలియదు" అని పెండ్లి కుమారుడు వారికి చెప్పెను. గనుక పెండ్లి కుమారుడగు క్రీస్తు వచ్చేసరికి మనం సిద్ధముగా యుండాలి.

### నోవహు జలప్రళయము (ఆది.కా. 6-9 అధ్యా)

నోవహు మనకు మరియొక ఉదాహరణగా యున్నాడు. ఇతని సందర్భమును ఆదికాండము 6-9 అధ్యాయాలలో మీరు చదువగలరు. దేవుడు చేసిన భూమి మీద నరులు విస్తరించినప్పుడు వారితో కూడ పాపమును విస్తరించెను. గాని ఒకే ఒక్కడు నీతిమంతునిగా దేవుని కగుపడెను. అతడే నోవహు.

దేవుడు నోవహును ఒక గొప్ప ఓడ నిర్మించుమని ఆజ్ఞ యిచ్చెను. ఆయన

త్వరలో ఆనాటి ప్రపంచాన్ని నాశనం చేయబోవుచున్నారు. దేవుడు ఎట్లు ఆజ్ఞాపించెనో అట్టివిధముగానే నోవహు ఒక ఓడను నిర్మించెను. మరియు రాబోవు జలప్రళయమును గూర్చి, నాశనమును గూర్చి అతడు ప్రజలకు బోధించెను. గాని ఎవడును అతని బోధకు లోబడలేదు. చివరకు నోవహు, అతని కుమారులు షేము, హాము, యాపెతులు వారి భార్యలు మరియు నోవహు భార్య మాత్రమే రక్షింపబడిరి.

కాలము సంపూర్తి అయినప్పుడు నోవహు తన కుటుంబముతో ఆ ఓడలోనికి ప్రవేశించెను. దేవుడు ఆ ఓడ తలుపులు మూసివేసెను. ఆకాశపు వాకిండ్లు, తూములు విప్పెను. వర్షము కురియుట కారంభించెను. నలువది రాత్రింబగళ్లు ఎడతెరిపి లేని వర్షము కురిసెను. ఆ జలప్రళయములో సమస్తమును నీట మునిగి నశించెను. నాడున్న దుష్ట లోకము నాశనమయ్యెను. ఆ ఓడలో వున్నవారు మాత్రమే బ్రదికి యుండిరి. 150 దినముల తరువాత నీరు ఆరిపోవుట మొదలిడగా ఆ ఓడ ఆరారాతు కొండ మీద నిలిచెను.

మరియొక సారి ఈ భూమిని నీటి ద్వారా నాశనము చేయనని దేవుడు వాగ్ధానము చేసెను. గాని అగ్నితో దానిని నాశనము చేయును. యేసు ప్రభువు రెండవసారి వచ్చునప్పుడు ఆయన అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై సువార్తకు లోబడని వారికి ప్రతిదండన చేయుచు అగ్నితో ఈ లోకమును నాశనము చేయును. అది తీర్పు దినము కూడాను. ఆయన మరల వచ్చునప్పుడు తెలియని సమయంలో దొంగ వలె వచ్చును (ప్రక 16:15). ఆయన రాకడ దినమును గూర్చి పరమందలి దూతలు సయితము ఎరుగరు (మత్తయి 24:36).

బుద్ధిలేని కన్యకలు ఆలస్యముగా వచ్చి, అయ్యా మాకు తలుపు తెరువుము అని బ్రతిమాలాడారు. గాని తలుపు తీయబడలేదు. “ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకమందు ప్రవేశింపడు” అని యేసు చెప్పారు (మత్తయి 7:21). అలాగే నోవహు యొక్క ప్రకటనను వినియు ఓడలో ప్రవేశింపని వారికి ఓడ యొక్క ద్వారము తీయబడలేదు.

తీర్పు దినమున క్రీస్తు వచ్చు సరికి మనం సిద్ధముగా యుండాలి. సిద్ధముగా యుండకపోతే పరలోక ద్వారము నిత్యము మన కొరకు మూయబడియుంటాయి. గనుక నీవు యేసు నందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు బొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది సిద్ధపడుము. తీర్పు దినము కొరకు సిద్ధపడుము. క్రీస్తును ఆయన సంఘమును తెలిసికొనుము (రోమా 16:16).

**– బ్రేడ్లీ ఖోట్**

# గురి యొద్దకే పరుగిడుము

## (Press on to the Goal)

*- Mark N. Posey*



**ఫిలిప్పీ 3:13-14**

**పరిచయము :**

క్రైస్తవులు ఎల్లప్పుడు భవిష్యత్తులోనే జీవించాలి. వారు నిత్యము సంసిద్ధులై యుండాలి.

అనుదినము మనము పరలోకము కొరకు శ్రమించాలి.

**క్రీస్తు వంటి జీవితం జీవిస్తు గురి యొద్దకు పరుగిడాలి (కొలస్స 3:1-4):**

చెల్లించబడిన మూల్యమును గమనించుము (I కొరింథీ 6:19-20; అపొ.కా. 20:28; I పేతురు 1:18-19).

దాని కొరకు వేయబడిన అడుగులు గమనించుము (I పేతురు 2:21; I కొరింథీ 11:1; రూతు 1:16).

దాని కొరకై కలిగియున్న మనస్సును గమనించుము (ఫిలిప్పీ 2:5; సామె 23:7; ఫిలిప్పీ 4:8).

**వెలిచూపు వలన గాక విశ్వాసముతో గురి యొద్దకు వెళ్లుము (2 కొరింథీ 5:7) :**

బైబిలు బలహీనమైన విశ్వాసము, అల్ప విశ్వాసము, ఇంత విశ్వాసము, గొప్ప విశ్వాసము, బలమైన విశ్వాసమును గూర్చి చెప్పుచున్నది.

రక్షించు విశ్వాసము, సజీవమైన విశ్వాసము (ఎఫెసీ 2:8-9; రోమా 4:20).

సజీవమైన విశ్వాసము వ్యక్తిగతమైనది, ప్రయోజనకరమైనది. “నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము” (ఫిలిప్పీ 1:21).

**వాక్యమును వినుటమట్టుకు కాదు గాని దాని ప్రకారము చేయుచు గురి యొద్దకు వెళ్లుము (యాకోబు 1:17-25):**

దేవుని వాక్యము ప్రశస్తమైన బహుమానము (I సమూ 1:17; I సమూ 3:1).

అది ప్రశస్తమైనది. (యోహాను 1:41; లూకా 15:8-10; మత్తయి 13: 45-46).

దేవుని వాక్యము అంగీకరించబడాలి (యాకోబు 1:21; అపో.కా. 17:11).

దేవుని వాక్యము రక్షిస్తాది, దీవిస్తాది (యాకోబు 1:21,25; అపో.కా. 20:32).

**క్రీస్తు ఏ సంఘము కొరకై తన ప్రాణమర్పించెనో దాని కొరకు కష్టపడి పని చేయుము (I కొరింథీ 15:24-25):**

సంఘము విశిష్టమైనది. అది ఒక్కటే నిజ సంఘము (ఎఫెసీ 4:4).

క్రీస్తు దాని శిరస్సు గనుక ప్రేమించబడ్డాది (ఎఫెసీ 5:23).

అది దాని నిర్మాణ పద్ధతిలో సరియైనది (ఫిలిప్పీ 1:1).

దాని ప్రయోజనములో సరియైనది (ఎఫెసీ 1:10-12).

ఆరాధనలో శోధలో సరియైనది (అపో.కా. 20:7; ఎఫెసీ 5:25-27).

**నీకు కుటుంబమును రక్షించుట కొరకు గురి యొద్దకే పరుగిడుము (కీర్తన 127:3-5).**

“నీ పిల్లలలో కొందరు సత్యమును అనుసరించి నడుచుచుండుట కనుగొని బహుగా సంతోషించుచున్నాను'' (2 యోహాను 1:4).

ప్రతి కుటుంబము ఇంటిలో బైబిలును చదువవలెను (ఎఫెసీ 6:4).

తండ్రులు మాటలోను చేతలోను కూడ పిల్లలకు దేవుని వాక్యమును బోధించాలి.


ప్రతి కుటుంబము దేవుని పనిలో నిమగ్నమైయుండాలి (ఫిలిప్పీ 2: 19-22). “ప్రభువా, నేనున్నాను నన్ను పంపుమని” ప్రతి కుటుంబము చెప్పగలిగియుండాలి (యెషయా 6:8). ప్రతి కుటుంబము జీవమును కృపావరములో పాలి భాగస్థులై యుండాలి (I పేతురు 3:7). క్రైస్తవ కుటుంబాలు ప్రేమతోను, ఒకే ప్రభువు పరిచర్యలోను, గురి యొద్దకు చేరుకొనుటలోను, ఒకే ప్రమాణమును పాటించుచు ముందుకు పోవాలి.

**– మార్క్ పోసీ**

# సౌలు దమస్కు మార్గమున రక్షింపబడెనా?

## (Was Saul of Tarsus Saved on the Road to Damascus?)

*- Ron Tyler*



తార్సు వాడైన సౌలు దమస్కులోనికి వెళ్లకముందే మార్గములో అతడు చూచిన వెలుగులో రక్షింపబడెనని కొందరు వాదింతురు. అయితే అతడు మార్పు జెందిన విధానాన్ని మీరు జాగ్రత్తగా గమనించితే మీరు సరియైన జవాబును కనుగొందురు.

సౌలు మార్పు జెందిన విధానము అపొ.కా. 9వ అధ్యాయములో వ్రాయబడి యున్నది. అతడు మార్పు జెందిన సంఘటనను 22,26 అధ్యాయములలో మరల విశదీకరించాడు. దమస్కునకు పోయి అక్కడ వున్న క్రైస్తవులను బంధించి యెరూషలేమునకు తీసికొనివచ్చుటకు సౌలు బయలుదేరాడు (అపొ.కా. 9:2). అతడు దమస్కు సమీపించినప్పుడు ఆకాశము నుండి ప్రకాశమానమైన వెలుగు అతనికి కనబడెను (అపొ.కా. 9:3). అతడు నేల మీద పడి "సౌలా సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని" యొుక స్వరమును అతడు వినెను (అపొ.కా. 9:4). ప్రభువా నీవెవరవని సౌలు అడిగెను. నీవు హింసించుచున్న

నజరేయుడగు యేసును అని అతనికి జవాబిచ్చెను (9:5). సౌలు ఆశ్చర్యపడి వణుకుచు ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న నడిగెను. ప్రభువా నేనేమి చేతునని అతడు అడిగాడు. అప్పుడు ప్రభువు నీవు లేచి పట్టణములోనికి వెళ్లుము. అక్కడ నీకు తెలియజేయబడుననెను (9:6).

సౌలు గ్రుడ్డివాడైనందున అతనిని పట్టణములోనికి నడిపించవలసివచ్చెనని అపో.కా. 9:8 తెలియజేయుచున్నది. అతడు మూడు రోజులు చూపులేక యుండి, యేమీ తినకుండగను త్రాగ కుండగను యుండెను. అతడు ప్రార్థన చేయుచుండెనని 9:11 చెప్పుచున్నది. దీనిని బట్టి అతడు మారుమనస్సు పొందెనని గ్రాహ్యమగుచున్నది.

దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. సౌలు యేమి చేయవలెనో తెలియజెప్పుటకు ప్రభువు అననీయను అతని యొద్దకు పంపెను (9:6-11). సౌలు క్రైస్తవులను హింసించుచున్నందున అననీయ అతని గూర్చి సంశయించెను (9:13-15). అననీయ సౌలునొద్దకు వచ్చి అతని దృష్టిని పునఃప్రతిష్ఠించి రక్షింపబడుటకేమి చేయవలెనో అతనికి తెలియజెప్పెను. పౌలుగా మారిన సౌలు మాటలలో, "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని" అతడు చెప్పెను (అపో.కా. 22:11).

ఈ అంశము విశదముగానే యున్నది. సౌలు దమస్కు మార్గమున రక్షింపబడలేదు గాని అననీయ వచ్చి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పగానే అతడు బాప్తిస్మము పొంది రక్షింపబడెను. అతడు దేవుని ఆజ్ఞకు విధేయుడయ్యాడు, రక్షింప బడ్డాడు.


దమస్కు మార్గములో గొప్ప వెలుగును చూడగానే సౌలు రక్షింపబడితే అది చాల వింతయైన సంఘటనే యగును. అతడక్కడ రక్షింపబడినట్లు సౌలుకే తెలియదు. ఏలయనగా ప్రభువా నేనేమి చేయాలి? అని అడిగాడు. నీవు పట్టణములోనికి వెళ్లుము అక్కడ నీకు తెలియజేయబడునని ప్రభువతనికి చెప్పారు. అతడా వెలుగును చూడగానే రక్షింపబడితే తదుపరి అతని స్థితి బహు దీనముగా యున్నది. గ్రుడ్డివాడైపోయాడు, మూడు దినములు నిద్రాహారములు లేక యున్నాడు. ప్రార్థన చేయుచున్నాడు. రక్షింపబడినవాని పరిస్థితి యిదా? కానే కాదు. మారుమనస్సు పొందిన సౌలు లేచి బాప్తిస్మము పొందినప్పుడు తన పాపములు కడుగవేయబడి రక్షింప బడ్డాడు! "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని" యేసు చెప్పారు (మార్కు 16:16). బాప్తిస్మము పొందిన తరువాత సౌలు రక్షింపబడ్డాడు, అంతకు ముందు కాదు!!

**– రాన్ టేలర్**

# సూచికలు

## (Signs)

*- Dan Winkler*



యోహాను వ్రాసిన సువార్తలో యేసు చేసిన 7 అద్భుత కార్యములను గూర్చి చెప్పబడ్డాయి. వాటిలో ఒక్కొక్క దానిని మనము గమనించిన యెడల మనకు గొప్ప ప్రోత్సాహము లభించును.

**నిరాశలా?** యేసుక్రీస్తు నీళ్లను ద్రాక్షా రసముగా మార్చిన సందర్భము జ్ఞాపక మున్నదా? అదొక నిరాశజనకమైన సందర్భము. జీవితంలో మనం నిరాశను ఎదుర్కొనుచున్నప్పుడు ఆయన యొద్దకే మనము వెళ్లాలి (యోహాను 2:1–11). పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు : "నేను మొదట సమాధానము చెప్పినప్పుడు ఎవడును నా పక్షముగా నిలువలేదు; అందరు నన్ను విడిచి వెళ్లిపోయిరి… అయితే నా ద్వారా సువార్త పూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తము ప్రభువు నా ప్రక్కను నిలిచి నన్ను బలపరచెను గనుక సింహము నోట నుండి తప్పింపబడితిని" (2 తిమో 4:16–17).

**అనుమానములా?** దూరములో నున్న ఒక బాలుని యేసు స్వస్థపరచిన సంగతి జ్ఞాపకమున్నదా? నీ కుమారుడు బాగు పడియున్నాడని యేసు అతని తండ్రితో చెప్పగా సందేహింపకుండా ఆ తండ్రి తిరిగి వెళ్లాడు (యోహాను 4:46–54). మన విశ్వాసము, నిరీక్షణ ఇప్పటికింకా ఆయనే. "ఏలయనగా మనకు జీవమై యున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును

ఆయనతో కూడ మహిమ యందు ప్రత్యక్షపరచబడుదురు” (కొలస్స 3:4).

**అసమర్థతలా?** బేతెస్థ అనబడిన కోనేటి దగ్గర అసమర్థుడుగా 38 సంవత్సరముల నుండి అసమర్థుడుగా పడియుండిన ఒక మనుష్యుడు జ్ఞాపక మున్నాడా? (యోహాను 5:2-9). అయినను యేసు అతని స్వస్థపరిచారు. అందుకే “నన్ను బలపరచు వాని యందే నేను సమస్తమును చేయగలను” అని పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 4:13).

**కోరికలా?** ఒక చిన్నవాడు తన మధ్యాహ్న భోజనము నిమిత్తము తెచ్చుకొన్న ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలతో ఆయన 5 వేల మందికి ఆహారము పెట్టుట జ్ఞాపక మున్నదా? (యోహాను 6:1-14). నేటికిని ఆయన ఆత్మీయ తృష్ణగొనియున్న వేలకొలదీ స్త్రీ పురుషుల ఆకలిని తీర్చు చున్నారు. “ఏలయనగా నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే; చావైతే లాభము” (ఫిలిప్పీ 1:21).

**నిస్సహాయతా?** పేతురు నీళ్ల మీద నడుచుచు మునిగిపోవుట చూచితివా? యేసు చెయ్యి చాపి వాని రక్షించారు (యోహాను 6:16-21; మత్తయి 14:23-32). “నిన్ను ఏ మాత్రము విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను గదా!” (హెబ్రీ 13:5). ఆయన అభయ హస్తము ఇంకను మనయెడల చాచి యున్నందున ఆయనకు కృతజ్ఞులమైయున్నాము.

**అంధకారమా?** పుట్టుక నుండి గ్రుడ్డియైన వానికి ఆయన దృష్టి కలుగజేసిన సంగతి జ్ఞాపకమున్నదా? (యోహాను 9:1-11). ఆ మనుష్యుడు సాతాను యొక్క కటిక చీకటిలో బంధింపబడియుండెను. గాని యేసు ఇంకను “ఈ లోకమునకు వెలుగై యున్నారు” (యోహాను 8:12).

**మరణమా?** ఆయన తన మిత్రుడైన లాజరు సమాధి దగ్గర శోక నయనాలతో నిలబడి “లాజరూ బయటికి రమ్మని బిగ్గరగా అరచుట జ్ఞాపకమున్నదా? (యోహాను 11:1-44). అంతకంటే శ్రేష్టమైనది, “ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసినవారు తీర్పు పునరుత్థానము నకును బయటికి వచ్చెదరు” (యోహాను 5:28-29).


యేసు చేసిన ఈ 7 అద్భుతములను మనము ధ్యానించుచుండగా, ఆయనే “రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును” అని స్తుతించబద్ధులమై యున్నాము (ప్రక 17:14; 19:16). మన జీవితాలను పలు విధములుగా ఆయన ప్రభావితము చేయుచున్నందున, తోమా వలె మోకాళ్లూని “నా ప్రభువా, నా దేవా” అని అరవకుండా యుండలేము!” (యోహాను 20:28).

**- డేన్ వింక్లర్**

# నా దేవుడు విఫలుడు కాడు

# (My God is not A God of Failure)

*- Clayton Pepper*



అపొస్తలుల కార్యములలోని మొదటి కొన్ని అధ్యాయములు మొదటి శతాబ్ధపు క్రీస్తు సంఘము యొక్క అభివృద్ధిని మనకు వర్ణించును. మొదటి దినముననే 3000 మంది బాప్తిస్మము పొందగా, వారితో అనుదినము మరికొంతమంది చేర్చబడు చుండిరి (అపొ.కా. 2:41,47). త్వరలో 5000 మంది పురుషులు స్త్రీలు కూడ వారితో చేర్చబడిరి (అపొ.కా. 4:4). వారు ధారాళముగా విత్తారు, ధారాళముగా పంట కోసారు. "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూష లేములో బహుగా విస్తరించెను. మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" (అపొ.కా. 6:7). చిన్న నేలలో కొద్దిగా విత్తుటకు, పెద్ద పొలములో విస్తారముగా విత్తుటకును గొప్ప వ్యత్యాసమున్నది. గనుక వారు "ప్రతి దినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించు చుంటిరి" (అపొ.కా. 5:42).

## దేవుని అదుపులో యుంటే అభివృద్ధి

"దేవుని అదుపులో యున్నది అభివృద్ధి జెందునను" మాటను నేను యిష్టపడతాను. దేవుని అదుపులో యున్న జీవితం ఆత్మీయముగా వృద్ధి జెందును, మరియు అతడు ఆత్మలను సంపాదించును (I పేతురు 2:2; 2 తిమో 2:2; హెబ్రీ 5:12). మరియు దేవుని



ఆధీనములో యున్న సంఘము సంఖ్యలో విస్తరించును. నిర్దేవులున్న చోట సంఘము విస్తరించదు.

ఇప్పుడు ప్రశ్న యేమంటే కొన్ని స్థానిక సంఘములు దేవుని ఆధీనములో యున్నవా? చాల సంఘములలో క్రొత్తగా చేర్చబడుచున్నవారు కనబడరు. ఏలయనగా సువార్త చాటుటలో వారు పెద్దగా ప్రయత్నము చేయరు. సువార్త చాటే నాయకత్వలేమి, ఆత్మలు సంపాదించే వారి కొరత వలన అభివృద్ధి కుంటుబడును. అట్టి ప్రదేశాలను దేవుడు కంట్రోలు చేయుచున్నట్లయితే ఆయన విఫలుడయ్యే దేవుడని మనం తలంచాలి. దేవుడు విఫలుడయ్యే దేవుడైతే ఆయన కంట్రోలు కోల్పోయిన వాడవుతాడు. అయితే మన దేవుడు ఎన్నడు విఫలుడు కారు!!


సిద్ధాంత పరంగా బలముగా యున్న సంఘము గాఢ నిద్రలోనికి పోకూడదు. సిద్ధాంతపరంగా బలముగా యుండి, ఆత్మీయముగా మెలకువ కలిగి, సువార్త ప్రకటనలో మృతులైయుండలేరు! అట్టిది అసాధ్యము. నేడు అభివృద్ధి సాధ్యము కాదని కొందరు తలంచవచ్చును. మానవ పారంపర్యములననుసరించిన అభివృద్ధి కాదు. దేవుని సువార్త విఫలం కాదు, ఎన్నడు కాదు. మీ సంఘము ఎవరి అదుపులో యున్నది?

**– క్లేటన్ పెప్పర్**

# అపొ.కా. 16:30-33

## (Acts 16:30-33)

*- Kevin L. Moore*



"ప్రభువైన యేసు నందు విశ్వాస ముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షింపబడుదురు". ఫిలిప్పయి చెరసాల అధిపతి రక్షింపబడుటకు నేనేమి చేయవలెనని పౌలు సీలాల నడిగినప్పుడు అతనికి వారిట్లు జవాబిచ్చిరి : "ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షింపబడుదురు'' (అపొ. కా. 16: 30-31). వారిచ్చిన జవాబులో మారు మనస్సు ఒప్పుకోలు బాప్తిస్మము ఎందుకు చెప్పబడలేదు?

అందరికీ రక్షణ సంకల్పము ఒక్కటే అయినను (ఎఫెసీ 4:4-6). వివిధ ప్రజలకు వివిధ రీతులుగా జవాబియ్య బడినట్లు మనకగుపడును. రక్షణ సంకల్పములో వారున్న స్థితిని బట్టి వారికీయబడిన జవాబులు వేర్వేరుగ అగుపడును. ఫిలిప్పయి చెరసాల అధిపతి ఒక అన్యుడు, విగ్రహారాధికుడు. అతడు

యేసు నందు విశ్వాసి కాదు. అందువలన విశ్వాసము లేకుండా తాను రక్షణ సంకల్పములో ముందుకు వెళ్లలేడు. గనుక పౌలు సీలాలు "అతనికిని అతని ఇంటనున్న వాందరికినీ దేవుని వాక్యము బోధించిరి'' (అపొ.కా. 16:32). వాక్యమును విన్న తరువాత అతడు అతని కుటుంబము యేసు నందు విశ్వాస ముంచిరి. ఏలయనగా "వినుట వలన విశ్వాసము కలుగును" (రోమా 10:17). విశ్వసించిన తరువాత వారు ఇంకేమి చేయాలి? మారుమనస్సు పొందాలి. "రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొనివచ్చి వారి గాయములు కడిగెను" అంటే మారుమనస్సు పొందెను ! (అపొ.కా. 16:33). "వెంటనే అతడును అతని యింటి వారును బాప్తిస్మము పొందిరి" (33వ). ఈ మనుష్యుడు, అతని యింటివారు విశ్వసించే వరకు తదుపరి రక్షణ షరతులను అతనికి తెలియజేయనక్కరలేదు.

అపొ.కా. 2:37-38లో పెంతెకొస్తు నాడు యూదులు అపొస్తలులను అదే ప్రశ్న అడిగినప్పుడు వారికీయబడిన జవాబు వేరుగ యున్నది. అది ఇంకొక రక్షణ సంకల్పము కాదు గాని, ఆ ప్రశ్న అడిగేసరికి వారు అప్పటికే విశ్వాసిం చారు. వారు యేసును గూర్చి విన్నారు. విశ్వాసించారు. గనుక వారు మారు మనస్సు పొంది బాప్తిస్మము పొందాలని హెచ్చరింపబడ్డారు. ''మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ.కా. 2:38) యని చెప్పబడగా ఆ దినము నందు ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2:47).

రక్షింపబడాలంటే అవిశ్వాసులు యేమి చేయాలి? సువార్త వినాలి, విశ్వాసించాలి, మారుమనస్సు పొందాలి, ఒప్పుకోవాలి, బాప్తిస్మము పొందాలి (రోమా 10:17; మార్కు 16:16; అపొ.కా. 2:38; 3:19; 22:16; రోమా 10:9-10). మారుమనస్సు పొందిన విశ్వాసులు బాప్తిస్మము పొందిన తరువాత యేమి చేయాలి? వారు విశ్వాసములో నిలకడగా యుండాలి (అపొ.కా. 2:42; 14:22).

అపొ.కా. 2:44లో శిష్యులు "విశ్వసించిన వారందరు" అని చెప్పబడి యున్నది. వారందరు బాప్తిస్మము పొందినవారైనను "విశ్వసించినవారు" అని చెప్పబడియున్నది. బాప్తిస్మము పొందిన తరువాత ఫిలిప్పయి చెరసాల అధిపతి "దేవుని యందు విశ్వసించిన వాడై తన యింటి వారందరితో కూడ ఆనందించెను" అని చెప్పబడియున్నది (అపొ.కా. 16:34). బాప్తిస్మము పొందిన వారందరు విశ్వాసములో కొనసాగుచు యుంటారు, కొనసాగుచు విశ్వాసులై యుందురు.

– కెవిన్ మూర్

# రండి, ఆరాధించుదము !

## (Oh Come, Let us Worship !)

***- Betty Burton Choate***

"రండి నమస్కారము చేసి సాగిల పడదము. మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము. ఆయన మన దేవుడు" (కీర్తన 95:6).

క్రొత్త నిబంధన యుగములో యేసు ఆరాధనను ఇట్లు వర్ణించారు : "అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది" (యోహాను 4:23).

తరములబడి వారం వారం పారంపర్యాచారముగా మనం చేయు ఆరాధన గాక ఆరాధనను గూర్చి బైబిలు చెప్పు యథార్థ సంగతులను గమనించుటకు ప్రయత్నించుదాం.

"ఆ మనుష్యుడు తన తలవంచి యెహోవాకు మ్రొక్కెను" ఆది.కా. 24:26.

"అబ్రాము సాగిలపడియుండగా, దేవుడతనితో మాట్లాడెను..." ఆది.కా. 17:3.

"అందుకు మోషే త్వరపడి నేల వరకు తలవంచుకొని నమస్కారము చేసెను" నిర్గమ 32:8.

"సర్వజనులారా యెహోవాను సన్నుతించుడి" "ఆయన బహుగా స్తుతి నొందతగినవాడు. ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిని ఉన్నవి!! "యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి... ఆయన సన్నిధికి రండి... ఆయన యెదుట సాగిలపడుడి". "జనులందరు ఆమేన్ అని చెప్పి యెహోవాను స్తుతించిరి" (1దినవృ 16:23, 26, 29, 36).

"సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కీర్తించును నీ నామమును బట్టి నిన్ను కీర్తించును" (కీర్తన 66:4).

"మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి, ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి. ఆయన పరిశుద్ధుడు" (కీర్తన 99:5).

"ఆయన నివాస స్థలములకు పోదము రండి. ఆయన పాద పీఠము ఎదుట సాగిలపడుదము రండి" (కీర్తన 132:7).

"ఇందువలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచారము చేయుచు అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును" (I కొరింథీ 14:25).

"ఆ నాలుగు జీవులు ఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి" (ప్రకటన 5:14).

సాతానుడు కూడ క్రీస్తును శోధించి నప్పుడు, తన ఘనత కొరకు ఆయన యేమి చేయాలో ఎరిగినవాడయై యుండెను. "నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పెను'' (మత్తయి 4:9).

''ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించ వలెనని'' యేసు ప్రభువు చెప్పెను (యోహాను 4:24). అందువలన ఆరాధించువారు తమ్మును తాము పరీక్షించుకొని ఆరాధించుట యుక్తమని నేను భావిస్తాను.

ఆరాధనను గూర్చియున్న ఈ లేఖన భాగములను పునః పఠించుము. అవి నరదాగా, హాయిగా, కూర్చుని, గడియారాన్ని గమనిస్తూ యున్నట్లున్నవా? లేదా అవి మన శక్తి సామర్థ్యాన్ని, భక్తిని కోరుచూ దేవుని సన్నిధిలో మనం వుండవలసిన విధానాన్ని సూచించు చున్నవా? ఆత్మీయారాధనలో నిమగ్ను లమై మనం గడియారాన్ని గమనిస్తు యుండవలసిన పనిలేదు. అట్టి పని దేవదూషణయే అగును.

దేవుడిచ్చిన మార్గదర్శక సూత్రములను పాటించుచు ఆయన కోరు రీతిగ ఆరాధించుటకు మనం యేమి చేయాలి? యేమేమి మార్పులు చేయాలి? దిగువ కొన్ని సహాయార్థకరమైన సలహాలనిచ్చుచున్నాను. వీటిని పాటించిన యెడల మన ఆరాధనలో ఆత్మీయంగా మేలు పొందలగమని నా విశ్వాసము.

## ఎల్లప్పుడు, ఎల్లప్పుడు, ఎల్లప్పుడు...

ఆరాధన క్రమమును జరిగించు పురుషులు ఎల్లప్పుడు, ఎల్లవేళలా తాము చేయునదంతా దేవుని ఘనతకు, మహిమ కొరకు మాత్రమేయని గుర్తుంచుకోవాలి. ఆరాధనలో పాల్గొనువారు బలపరచ బడుదురు. అనేక రీతులుగ మేలు పొందుదురు. గాని ఈ సమయం మాత్రం స్వీయ ఘనత కొరకు గాక దేవుని కొనియాడుటకు ఉపయోగింపబడాలి. బైబిలు తరగతి సమయంలో కూడ యిట్టి విధమైన పఠనము జరిగించబడాలి.

1. ఎ) శనివారం రాత్రి నుంచి విశ్రాంతి నొంది ఆరాధనకు సిద్ధపడాలి. బి) ఆదివారం ఉదయాన్నే లేచి ఆరాధన కొరకు సిద్ధపడాలి. సి) ఆరాధన స్థలమునకు ముందుగానే చేరుకొని ఆరాధించుటకు మానసికంగా సిద్ధపడాలి. యిలా చేయడానికి మనం నిశ్చయించు కొని పని చేయాలి.

2. ఆరాధన స్థలము దగ్గరకు వచ్చిన తరువాత సహోదరులను పలకరించడం, వారితో సంభాషించడం అంతా వెలుపల

ఆవరణలో జరిగితే మంచిది. మనం లోపల హాలులో ప్రవేశించేసరికి ఆరాధించుటకు సిద్ధంగా యున్నామని అర్థం.

3. ఆరాధన ప్రారంభం కావడానికి ఇంకా సమయం వున్నట్లయితే బైబిలు చదువుటయో, ప్రార్ధన చేసికొనుటయో, ధ్యానించుటయెా జరుగవలెను. ఈ సందర్భంలో దేవుని గూర్చి ధ్యానిస్తు యుంటే మంచిది.

**ఆరాధన :** ఆరాధన అంతటిలోను దేవత్వమే మన ముఖ్యాంశము. ప్రతివారు తమ హృదయపూర్వకముగా పాడునట్టి పాటలను ఎంచుకోవాలి. దేవుని స్తుతించ డానికి, ఘనపరచడానికి, కృతజ్ఞత చెల్లించడానికి, ప్రేమను ప్రకటించడానికి ఉపకరించే పాటలు పాడాలి.

బి) ప్రార్ధనలు కూడా స్తుతికి, కృతజ్ఞతకు సూచనగా యుండాలి గాని ప్రార్థించువాని వ్యక్తిత్వానికి కాదు. అంతే కాదు వ్యక్తిగత క్రైస్తవుల అవుసరాలను తెలిసికొని వాటి కొరకు ప్రార్థించుటలో జాగ్రత్త వహించాలి. ఏదైనా ఒక ప్రాంతము గాని, దేశము గాని ఇబ్బందిలో యుంటే దాన్ని గూర్చే ప్రార్థించాలి. మన పరలోకపు తండ్రి అందరికి ప్రభువైయున్నారు. గనుక ఆయన సన్నిధికి మన విజ్ఞాపనములు తీసుకొని వెళ్ళాలి. ఆయన చిత్తమైతే ఆయా ఇబ్బందులను తొలగించమని ప్రార్థించాలి.

ప్రార్థనలు క్లుప్తముగా యుండాలి, తరచు ప్రార్థించాలి. ప్రార్థనలోని మాటలు నిష్కల్మషముగా యుండాలి. పదే పదే వల్లించకూడదు. ప్రతి తలంపు హృదయ పూర్వకమైనదై యుండాలి.

సి) ఆదిమ క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభు రాత్రి భోజనములో పాలుపొంది సహవాసము కలిగియున్నట్లే నేడు కూడ మన ఆరాధనలో అట్లే యుండవలెను. ప్రభు రాత్రి భోజనంలో మనం ఒండొరులతోను, దేవునితోను, సహవాసము కలిగియుందుము.

ప్రభు రాత్రి భోజనములో పాల్గొనక ముందు ప్రార్థనలో గడిపి ప్రతివాడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. సహోదరులలో ఏమైనా ఆరోపణలున్నట్ల యితే ఈ సమయమందు అవి కరెక్ట్ చేయబడుటకు అవకాశము కలుగును.

ఈ రీతిగా అందరి హృదయాలు ఏకమై పరిశుద్ధ పరచబడినవై యుండగా లేఖన భాగము చదివి దాన్ని కొంత వివరించుట మంచిది.

డి) ఈ సందర్భముగా పురుషులు ప్రసంగాలు చేయడం కంటే క్రీస్తు సిలువ వైపు ప్రజల మనస్సులను కేంద్రీకరించే టట్లు చేసే మాటలు హెచ్చరికలు చేయుట మంచిది.

ఇ) కానుకలు వ్యక్తుల యొక్కయు సంఘము యొక్కయు ప్రేమను ధారాళముగా ప్రతిబింబింప చేయునట్లు

ఉండాలి. దేవుని యొక్కయు ఆయన ప్రేమ యొక్కయు గొప్పతనాన్ని మనం గ్రహించినట్లయితే, అంధకారములో యున్నవారికి సువార్తనందించునట్లు ఇచ్చుటలో మనం ప్రోత్సహించబడాలి.

మనం ఆరాధన చేయునప్పుడు నిలబడాలా? కూర్చోవాలా? సాగిల పడాలా? లేఖనాల్లో ఇందు విషయమైన నియమం యేదీ ఇయ్యబడలేదు. అయితే మనం చదివిన లేఖన భాగాలు కొంత మాదిరిని మనకు చూపించుచున్నది. ఆరాధన కూర్చుని గాని, నిలబడి గాని చేయవచ్చును. కూర్చోగలిగితేనే ఆరాధన అంతటిలోను పాల్గొనగలము. లేఖనాల్లో ప్రజలు దేవుని సన్నిధిలో నిలబడినట్లు కూడ వ్రాయబడింది.

అన్నిటికంటే ముఖ్యముగా ఆరాధన దేవుని సన్నిధిలో వంగి నమస్కారము చేసినట్లు వ్రాయబడింది. వారి ముఖములు నేలవైపు వంగియుంచినట్లగు పడును. మన ఆరాధనలలో యిట్టి విధేయత, దీనత్వము కనబడుట లేదు. హేబెలు, అబ్రాహాము, దావీదు మొదలగు వారు ఆరాధనలో అనుభవించిన అనుభూతిని మనం పొందలేకపోవు చున్నామని నాయభిప్రాయం.

ఆరాధనను లేఖనములు ఎట్లు వివరించుచున్నవి? దైవావేశ లేఖకుడు సంఘారాధనను, ఇశ్రాయేలీయులు అనుభవించిన దేవుని ప్రత్యక్షతను దిగువ రీతిగా వర్ణించుచున్నాడు.

"ఇప్పుడైతే సీయోను కొండకును, జీవము గల దేవుని పట్టణమునకు అనగా పరలోకపు యెరూషలేముకును, వేవేల కొలది దేవదూతల యొద్దకును, పరలోక మందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమున కును అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మయొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్ద కును హేబేలు కంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షక రక్తమునకును మీరు వచ్చియున్నారు" (హెబ్రీ 12:22-24).

ఎంత ఆశ్చర్యకరమైన సమూహమో! మనం ఆరాధన చేయునప్పుడు ఎంత మహిమ గల ప్రదేశములో ప్రవేశించె దమో! అట్టి సమూహములో మనం ఆత్మలను పరీక్షించుకొనుచు, దీన హృదయంతో ప్రవేశించుట ఎంత అవుసరమో! ప్రభువు దినమందు మనందరికీ ఎంత ఆత్మ ఉద్రేకపూరిత అనుభవమో గదా!


అందువలననే బైబిలు పఠన కాలములో ప్రవేశించి దేవుని వాక్యమును ధ్యానించి ఆరాధనలో ప్రవేశించుట ఉత్తమము. ఒకరినొకరు హెచ్చరించు కొనుచు, పురికొల్పుచు ఆరాధనలో పాల్గొందుము గాక !

**– బెట్టీ ఛోట్**

# పరిశుద్ధత, ఆరాధన యొక్క ముఖ్యోద్దేశ్యము

## (Holiness, The Heart of Worship)

*- Clarence DeLoach*



దేవుని యొక్క ప్రేమను గూర్చి కృపను గూర్చి ఎక్కువ ప్రాధాన్యత మనం యిచ్చినను, దేవుని యొక్క పరిశుద్ధతను మనం నిర్లక్ష్యం చేసాము. “నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి” (I పేతురు 1:16). ఈ మాట లేవీయ కాండము మనకు వర్ణించుచున్నది. ఇశ్రాయేలీయుల యెదుట దేవుని పరిశుద్ధపరచలేనందున నాదాబు అబీహులు అవిధేయులయ్యిరి (లేవీ 10:1-2). “పరిశుద్ధ దూతల సభలో ఆయన మిక్కిలి భీకరుడు, తన చుట్టునున్న వారందరి కంటే భయంకరుడు” (కీర్తన 89:7),

దేవుని పరిశుద్ధతను మనం ఎరుగుటలో ఆయన మచ్చలేనివాడని, దోషరహితుడని, పాపరహితుడని, పూర్తిగా నీతిమంతుడని మనం గ్రహిస్తాము. సత్యారాధన యొక్క ముఖ్య ఉద్దేశ్యము యిది. మంచి పాటలు పాడడం, సంతోషముగా ఫీల్ అవడం, మంచి తలంపులు కలిగియుండుటయే కాదు. ఆయన పరిశుద్ధత మనలను భక్తి పూర్వక భయమునకు నడిపించాలి. అది ఆరోగ్యదాయకం. దేవుని యొక్క మహోన్నత పరిశుద్ధతను చూచినప్పుడు యెషయా తన పాపపుతత్వాన్ని గూర్చి తనలో తాను కుమిలిపోయాడు (యెషయా 6:1-6).

ఆటపాటలతో, సరదాగా, చిలిపి చేష్టలతో దేవుని సన్నిధికి రావడం పరిశుద్ధతను గూర్చి అజ్ఞానము కలిగి యుండుటయే. విరిగి నలిగిన జీవితం, పాపపు ఒప్పుకోలును బట్టి యదార్థమైన ఆరాధన ఉత్పన్నమగును.

మనము ఆరాధించుటకు ఎప్పుడు సిద్ధపడియుండవలెను? హెబ్రీ 10:22 మనకొక సూచన యిచ్చుచున్నది. "మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గల వారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి యదార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము". దేవుని సన్నిధానమునకు చేరుటకు కావలసిన వాటిని ఈ వచనములో గమనించుము.

**నిష్కల్మష హృదయము :** "ప్రోక్షింపబడిన హృదయము". మన ఆరాధన అంతా హృదయపూర్వకముగా యుండాలి. అర్థ మనస్సు కలిగియుండరాదు. మనస్సు లేని ఆరాధన ఆరాధన కాదు. అదొక నాటకం. వేషధారణ. మనలో పరిపూర్ణత లోపించినా మనస్ఫూర్తిగా దేవుని ఆరాధించాలి. అయితే నిష్కాపట్యము లేకపోతే ఆయనను ఆరాధించిన యట్లవదు.

**నమ్మకత్వము :** "సంపూర్ణ నిశ్చయత కలిగి'' యుంటే నీతిమంతులముగా తీర్చబడుదుము. యూదుల విషయానికి వస్తే యిది ధర్మశాస్త్రమును విడిచిపెట్టుట. మరియు శ్రేష్టమైన వాగ్దానముల కొరకు క్రొత్త నిబంధనను స్వీకరించుట యగును. గనుక మనము నిష్కపట హృదయంతో ఆరాధనకు వచ్చుటయే గాక, యేసు నందును క్రొత్త నిబంధన యందును స్థిర నిశ్చయత విశ్వాసము కలగియుండుట.

**వినయము :** "మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయము గలవారము" అనగా వినయ విధేయతలు గల హృదయము. మనము సర్వ సమృద్ధితో వచ్చుట లేదు గాని యేసు క్రీస్తు రక్తముతో మాత్రమే దేవుని యొద్దకు చేరుకోగలము. దేవుని సన్నిధానములో మనం నిష్ప్రయోజకులము.

**పవిత్రత :** "నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గల వారమునై యుండ" వలెను. అనుదినము దేవుని కుమారుని యెదుట మన పాపములు ఒప్పుకొనుచు ఆయన రక్తములో కడుగబడుచు యుందుము. జీవితం అంతా ఆరాధన కాదు. గాని జీవితంలో చేయునదంతా ఆరాధనయే. ప్రతిరోజు సాతాను కొరకు జీవించి ఆదివారమున దేవుని ఆరాధించలేవు. మరియే దినమున ఆరాధించలేవు. నిష్కాపట్యము, నమ్మకత్వము, వినయము, పవిత్రత యివి ఆరాధనకు అవుసరం. దేవుడు నిత్యుడు, పరిశుద్ధుడు, మహిమగలవాడు, ఆరాధనీయుడు.

**– క్లేరెన్స్ డిలోచ్**

# ఆదివారముననే ఎందుకు ఆరాధించాలి?

## (Why Worship on Sunday?)

***- Ken Tyler***



క్రైస్తవులు సంఘముగా కూడి ఆదివారమున ఆరాధింతురు ఏలయనగా ఆ దినమందు కొన్ని ప్రత్యేక ప్రాముఖ్య సంగతులు జరిగెను.

**వారములో మొదటి దినమున యేసు మృతులలో నుండి సజీవుడై లేచెను (మార్కు 16:9) :** "ఆదివారమున తెల్లవారినప్పుడు యేసు లేచి తాను ఏడు దయ్యములను వెళ్లగొట్టిన మగ్దలేనే మరియకు మొదట కనబడెను" అని అక్కడ వ్రాయబడియున్నది.

**ఆదివారమున పరిశుద్ధాత్ముడు అపొస్తలులపై కుమ్మరించబడెను :** "పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలి వంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న ఇల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపనట్లుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగా అందరు పరిశు

ద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొ. 2:1-4).

పెంతెకొస్తు అనగా 50వ దినము అని అర్థము. అది యూదుల ధర్మశాస్త్ర ప్రకారము ఆచరించబడే ఒక ప్రత్యేక పండుగ దినము. అది పస్కా పండుగ అనంతరము 50 దినముల తరువాత ఆచరించబడాలి. అది ''విశ్రాంతి దినమునకు మరుదినమున" ఆచరింప వలెను (లేవీ 23:11,15). గనుక అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందిన దినము, సువార్త ప్రకటించుటకు మొదలిడిన దినము ఆదివారము. ఏలయనగా పెంతెకొస్తు ఎప్పుడు ఆదివారముననే వచ్చును.

**ప్రభువైన యేసుక్రీస్తు సంఘము ఆ దినమునే ఆరంభమాయెను :** క్రీస్తు నామమున రక్షణను అపొస్తలులు ప్రకటించుట కారంభింపగా, ప్రజలు మారుమనస్సు పొంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2: 37-42). వారందరు ఏకముగా సహవాసముగా చేర్చబడి లోకమంతయు సువార్త చాటుట కారంభించిరి. క్రొత్త నిబంధనలో ఆ క్షణము నుండి సంభవించిన మార్పును గమనించ వచ్చును. క్రీస్తు సంఘము స్థాపించబడి యుండెను !

**ప్రభు రాత్రి భోజనములో పాలు పొందు నిమిత్తము క్రీస్తు సంఘము ప్రతి ఆదివారమున కూడుకొనుచుండిరి (అపొ.కా. 20:7) :** "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనై యుండి అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపొ.కా. 20:7).

**స్థానిక సంఘములు ప్రతి ఆదివారమున ఆరాధనకు కూడుకొను టయే గాక వారికి అదనపు హెచ్చరికలు ఈయబడెను :** "వారు ప్రతి ఆదివారమున చందా పోగుచేయవలెనని" హెచ్చరిక చేయబడిరి (I కొరింథీ 16:1-2). వారు ఒకరినొకు హెచ్చరించుకొనవలెనని చెప్పబడెను (హెబ్రీ 10:25).

యూదులు సబ్బాతునాచరించుట సరియే. గాని క్రొత్త నిబంధన క్రైస్తవుల కీయబడెను. సరిగదా వారు మోషే ధర్మ శాస్త్రము నాచరించవలదని ప్రత్యేకముగా హెచ్చరిక చేయబడిరి (రోమా 7:1-6). ఆ ధర్మశాస్త్రము నెరవేర్చబడి సిలువకు మేకులతో కొట్టబడెను (ఎఫెసీ 2:14-16; కొలస్స 2:14). క్రైస్తవులు క్రీస్తును వెంబడిస్తారు. వారు క్రొత్త నిబంధన ననుసరిస్తారు (హెబ్రీ 8:6-8). ఈ క్రొత్త నిబంధనను బట్టి ఆదిమ క్రైస్తవులు ఆదివారమున ఆరాధనకు కూడుకొనుచుండిరి. అది వారములో మొదటి దినము. అది ప్రభువు దినము!!

**- కెన్ టేలర్**

# పరిశుద్ధులతో సమాజముగా కూడుకొనుట

## (Assembling with the Saints)

***- Steve Miller***

కోవిడ్ వలన గాని మరి దేని వలన గాని చాల మంది ఆదివారపు ఆరాధనకు రాలేకపోవుచున్నందున ఆరాధనను జరిపించుట నిలిపివేయవచ్చునా? ఆరాధన సమయం నిలిపివేయుట వలన సాతానుడు మనలను మోసగించుటకు, దొంగిలించుటకు, పాడుచేయుటకు, అనాసక్తి కలిగించుటకు, సభ్యులను క్రీస్తు శరీరము నుండి దూరము చేయుటకు వానికి తరుణమిచ్చుచున్న వారమగుదుము. దేవుని ఆరాధించడానికి, స్తుతి చెల్లించడానికి మిగతా క్రైస్తవులతో కూడుకొనినప్పుడు సభ్యులు బోధింపబడుటకు, విశ్వాసములో బలపడుటకు తరుణము లభించును (ఎఫెసీ 4:12).

దేవుని ప్రజలు ప్రతి ఆదివారమున సమాజముగా కూడుకొనవలెనని హెచ్చరించారు (అపొ.కా. 20:7; I కొరింథీ 16:1-2). అపొస్తలుల ద్వారా దేవుడు హెచ్చరించారు గనుక ఆదిమ సంఘము ప్రతి ఆదివారమున కూడుకొనుచుండిరి (మత్తయి 28:20; I కొరింథీ 16:1-2). మనం ప్రతి ఆదివారమున ఆరాధనకు కూడుకొనాలని దేవుడు కోరియుంటే ఆయన దానిని గూర్చి నేరుగా ఆజ్ఞాపించును గదా యని కొందరు చెబుతారు. ఆదివారమున మనం కూడుకొనాలని లేఖనములలో ఆయన ఎక్కడ చెప్పారు? మనం ఒక బిల్డింగులో కూడుకొనాలని ఆయన ఎక్కడ చెప్పారు? చర్చి బిల్డింగ్‌లో బెంచీలు వేసుకోవాలని ఎక్కడ చెప్పారు? యివి సంఘ కార్యక్రమములకు సహాయపడును గనుక వీటిని వాడుకొనవచ్చును.

"మీ మధ్య నున్న దేవుని మందను పై విచారణ చేయుచు వారిని కాయుడి" యని సంఘ పెద్దలు హెచ్చరింపబడిరి (I పేతురు 5:2). "మీ పైన నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పుజెప్పవలసిన వారి వలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాట విని వారికి లోబడియుండుడి" (హెబ్రీ 13:17). పరిశుద్ధులు ఆదివారమున ఆరాధనకు రావలెనని పెద్దలు సంఘమును హెచ్చరించినప్పుడు వారు క్రీస్తు యొక్క అధికారమునకు లోబడి ఆ పని చేయుచున్నారు. ఆరాధన కూడికలు మనకు సహాయపడుటకే గాని,

నష్టము కలుగజేయుటకు కాదు. ప్రభువులో మనం ఎదుగుటకు ఆరాధన సహాయపడును. అయతే కొందరు ఈ హెచ్చరికలను మన్నించకపోవడం విచారకరము.

"కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక ఒకని నొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినది కొలది మరి యెక్కువగా ఆలాగున చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:25). ఈ లేఖనములో కొన్ని సంగతులు విపులీకరించబడినవి :

1) సహోదర ప్రేమ మనం ఒకరితో నొకరు కలసి ఆరాధించాలని హెచ్చరించుచున్నది.

2) ఈ కూటములకు హాజరుకావలెనని క్రైస్తవులు హెచ్చరింపబడిరి. సరి గదా అపొస్తలుల అధికారమును బట్టి ప్రతి కూటమునకు హాజరు కావలెనని ఆజ్ఞాపింపబడినది.

3) సమాజముగా కూడుకొనినప్పుడు హెచ్చరికలు చేయబడ్డాయి.

4) మనము ఆలోచించుచున్న హెచ్చరికలు, అవి సమాజ హెచ్చరికలు.

5) ఈ కూడికలలో కలుగు హెచ్చరికల వలన క్రైస్తవులకు క్షేమాభివృద్ధి కలుగును. అందువలన వారు సమాజముగా కూడుట మానరాదు.

పరలోకము వెళ్లగోరుచున్న యెడల మనం సమాజముగా కూడుకొనుట అవసరం అని లేఖనములు బోధించుచున్నవి. అయితే కొందరు మిగతా పరిశుద్ధులతో సమావేశమగుటకు ఇష్టపడరా? యిది ఎందువలన? వారు ఈ భూమి మీద దేవుని నుండి తప్పించుకొనజూతురు. అయినను వారు పరలోకము వెళ్లగోరుదురు! పరిశుద్ధులతో సమాజముగా విడువక కూడుకొనుట నమ్మకమైన క్రైస్తవుని లక్షణము.

ఆరాధన కూడికలకు అప్పుడప్పుడు హాజరయ్యే వారు నులివెచ్చని తనమును సూచించుచున్నారు. ఉదాసీనత, స్వార్ధపరత్వము, దేవుని కంటే ఈ లోకప్రేమను వారు కలిగియుందురు. యిది హృదయ కాఠిన్యమునకు దారితీయును. నీతిమార్గము నుండి దూరముగా తొలగిపోవునట్లు చేయును. ఆరాధనకు హాజరుకానివారు చెప్పే సాకులు సాధారణముగా బలమైనవి కావు.

"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును'' (మత్తయి 6:33).

**– స్టీవ్ మిల్లర్**

# ప్రభువు కొరకు స్మారకం
# (A Memorial to the Lord)

*- Gary C. Hampton*



విగ్రహములు, సమాధులు, రాతి పలకలు మొదలగునవి గతంలో మరణించినవారి యొక్క స్మారకములు. ప్రభు రాత్రి భోజనము కూడ ఒక స్మారక చిహ్నమే. "పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి వారికిచ్చి – ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని – ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన" (లూకా 22:19–20). "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునపుడెల్లా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురింతురు" (I కొరింథీ 11:26). గనుక ప్రభు రాత్రి భోజనములో ఒక క్రైస్తవుడు పాల్గొనునపుడెల్లా అతడొక స్మారక విందులో పాలుపొందుచున్నాడు.

పస్కా ప్రభు రాత్రి భోజనము యొక్క ఛాయయైయుండెను. ఇశ్రాయేలీయులు ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల పొందిన దానికి స్మారకముగా పస్కాను ఆచరించిరి (నిర్గమ 11:1–8; 12: 25–27,46). "క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను" అని అపో.పౌలు

చెప్పాడు (I కొరింథీ 5:7). పాప బంధకముల నుండి విడుదల పొందుటకు గాను యేసు యొక్క బలి మార్గమాయెను (ఎఫెసీ 1:7). ఆయన మన పస్కా అయినందున ఆయన ఎముకలలో ఒకటియు విరుగగొట్టబడలేదు (యోహాను 19:31-36).

ఈ స్మారక విందులో రెండు అంశము లున్నాయి. రొట్టె ద్రాక్షారసము (మత్తయి 26:26-28; మార్కు 14:23-25). రొట్టె సహజముగా పులియని రొట్టెయై యుండును. ఏలయనగా పస్కా భోజనమైన తరువాత ప్రభువు దీనిని ప్రతిష్టించారు (నిర్గమ 12:15). "అది పులియని రొట్టెల పండుగలో మొదటి దినమందు...." అని మత్తయి తెలియ జేయుచున్నాడు (మత్తయి 26:17). అప్పుడు యేసు "ఇది నా శరీరము" అని చెప్పెను.

ప్రభు రాత్రి భోజనమును ప్రతి ఆదివారమున ఆచరించవలెను. "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనై యుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపొ.కా. 20:7). పౌలు త్రోయలో ఆరు దినములుండెను. అయినను శిష్యులు ప్రభువు దినమున అనగా ఆదివారమున సంఘముగా కూడుకొనిరి. అది యేసు యొక్క పునరుత్థాన దినము (మార్కు 16:9; అపొ.కా.2; లేవీ 23:15-16).

"సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము" అని ప్రభువు చెప్పినప్పుడు (నిర్గమ 20:8), అది ప్రతి సబ్బాతు దినమున అని యూదులు గ్రహించుకొనిరి. "నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" అని పౌలు చెప్పినప్పుడు, అది ప్రతి ఆదివారమున యని మనమెరుగుదుము (I కొరింథీ 16:2).

ఆదివారమున జీతము లిచ్చెదనని యజమాని చెబితే అది ప్రతి ఆదివారమున యని మనం గ్రహించు కొందుము. అట్లయినప్పుడు ప్రభు రాత్రి భోజనము నాచరించుటకు సంఘము ప్రతి ఆదివారమున కూడుకొనెనని మనం ఎందుకు గ్రహించుకొనలేము? మన పాప పరిహారము నిమిత్తము ప్రభువు చేసిన బలి యాగమును జ్ఞాపకముంచుకొను నిమిత్తము ప్రతి వాడు ఆదివారమున కూడుకొనవలెను.

**- గేరీ హాంప్టన్**



# పసిబిడ్డలు పాపముతో పుట్టలేదు !

## (Babies are not Born Sinners)

***- Dennis Sumpter***



పసిబిడ్డలు పాపముతో పుడతారని నమ్మేవారు కొందరున్నారు. రోమన్ కేథలిక్కులు, ఆంగ్లికన్ సంఘస్థులు, ప్రెస్బిటేరియన్లు, లూథరన్లు మొదలగు వారు అట్లు నమ్ముతారు. అందువలన వీరిలో చాల మంది పసిపిల్లలకు చిలకరింపు (బాప్తిస్మము) ఇస్తారు. అయితే వారనుకొనుచున్నట్లు అది బాప్తిస్మము కాదు. దాని వలన పసివారు భద్రత కలిగియుండరు !

పసివారు పాపముతో పుడతారని నమ్మేవారు మాత్రమే గాక, అది లేఖనముల ప్రకారమైనదని వారు తలస్తారు. అయితే ఈ విషయంలో బైబిలు యేమి చెప్పుచున్నది? “అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి – ఇక మీదట నరులను బట్టి భూమిని మరల శపించను ఎందుకనగా నరుల హృదయము వారి బాల్యము (Youth) నుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను” అనెను

(ఆది. కా. 8:21). మనుష్యుని హృదయము పసితనము నుండి చెడ్డదా? యనునది గ్రహింపుము. వాని జన్మ నుండి గాక వాని యవ్వనము నుండి (బాల్యము నుండి యని తెలుగులో అనువదించబడినది) గాని వాని యవ్వన దశ నుండి చెడ్డదియని బైబిలు చెప్పుచున్నది.

మరల ప్రవక్తయైన యిర్మియా కలము ద్వారా ఈ మాటలు గమనించుదము : "సిగ్గు నొందిన వారమై సాగిలపడుదము రండి; మనము కనబడకుండ అవ మానము మనలను మరుగుచేయును గాక; మన దేవుడైన యెహోవా మాట వినక మనమును మన పితరులును మన బాల్యము (Youth) నుండి నేటి వరకు మన దేవుడైన యెహోవాకు విరోధముగా పాపము చేసితిమి" (యిర్మియా 3:25). పరిశుద్ధాత్మ ప్రేరణ వలన మోషే యేమి వ్రాసాడో దానితో యిర్మియా కూడ ఆత్మ ప్రేరణ వలన అదే వ్రాసాడు.

పసివారు పాపముతో పుడతారని చెప్పేవారికిష్టమైన లేఖన భాగము కీర్తన 51:5. అది యిట్లు చెప్పుచున్నది : "నేను పాపములో పుట్టినవాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భము ధరించెను". దావీదు యొక్క పాపములను గూర్చి ఈ లేఖనము చెబుతున్నదని వారు తలంచు దురు. అయితే ఆజ్ఞాతిక్రమమే పాపమని మనమెరుగుదుము (I యోహాను 3:4). ఈ పై వచనము దావీదును గూర్చి గాక అతని తల్లిని గూర్చి చెప్పుచున్నది. దావీదు జన్మించక ముందు అతని తల్లి పాపములో యుండెను.

మరియొక పాత నిబంధన లేఖకుడేమి చెప్పుచున్నాడో ఇప్పుడు గమనించుదాం : "పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి యొక్క దోషశిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోషశిక్షను తండ్రి మోయడు. నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును; దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును" (యెహెజ్కేలు 18:20). ఇప్పుడొక ప్రశ్న : క్రొత్తగా జన్మించిన శిశువు పాపము చేయునా? లేదు! క్రొత్తగా జన్మించిన శిశువు మాట్లాడలేదు, గ్రహించుకొనలేదు, పసిపిల్లలకు ఆకలి మాత్రం తెలియును. అంతకుమించి వారికేమీ తెలియదు.

ఇప్పుడు క్రొత్త నిబంధనలో పసివారిని గూర్చి యేసు చెప్పిన ప్రతి మాటను గమనించుదము : "తమ చిన్న బిడ్డలను ముట్టుకొనవలెనని కొందరాయన యొద్దకు వారిని తీసికొని వచ్చిరి; అయితే శిష్యులు (వారిని తీసికొనివచ్చిన) వారిని గద్దించిరి. యేసు అది చూచి, కోపపడి – చిన్నబిడ్డలను నా యొద్దకు రానీయుడి. వారినాటంక పరచవద్దు; దేవుని రాజ్యము ఈలాటి వారిదే" యనెను (మార్కు 10:13–14).

యేసు చెప్పిన మాటలను గమనించుము. వారిని నా యొద్దకు రానీయుడి, పరలోక రాజ్యము ఈలాటి

వారిదే. చిన్నబిడ్డలు క్రైస్తవులని యేసు చెప్పుట లేదు. గాని చిన్నబిడ్డలు పవిత్రులు, అమాయకులు అని ఆయన చెప్పారు. చిన్నబిడ్డలు పాపముతో పుడతారని చెప్పేవారికి యేసు యొక్క మాటలకు చాల వ్యత్యాసమున్నది.

ఇప్పుడు మత్తయి 18:1–4ను చూచు కొందము : "ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా – ఆయన యొక చిన్నబిడ్డను తన యొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను – మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డ వలే తన్ను తాను తగ్గించు కొను వాడెవడో వాడే పర రాజ్యములో గొప్పవాడు".

యిది గమనించదగిన లేఖన భాగము. "మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపలేరని" ఆయన చెప్పారు. తన శిష్యులు మార్పునొందాలని యేసు వారిని హెచ్చరించారు. వారి జీవితాల్లో మార్పు కలగాలి. చిన్నబిడ్డలు ఎట్లు పవిత్రులో వారు కూడ అట్లే పవిత్రులుగా యుండాలి. చిన్నబిడ్డలు తగ్గించు కొంటారు. అందువలన చిన్నబిడ్డల వలే తన్ను తాను తగ్గించుకొనువాడే పరలోక రాజ్యములో ప్రవేశించును. యిది చాల ప్రాముఖ్యమైన మాట!

మనము ఇంతవరకు చూచిన బైబిలు లేఖనములు పసిబిడ్డలు పాపులుగా పుట్టరని ఉద్ఘాటించుచున్నవి. ప్రజలు తమ యౌవనదశ పైబడి నుండి పాపము చేయువారని చెప్పు లేఖన భాగములనేక ములున్నవి. "నీవు నాకు కఠినమైన శిక్ష విధించియున్నావు. నా బాల్య (Youth) కాలపు పాపములను నాకు స్వాస్థ్యముగా నీవు విధించియున్నావు'' (యోబు 13:26). మరల "వారి యెముకలలో యౌవన బలము నిండియుండును గాని అదియు వారితో కూడ మంటిలో పండు కొనును'' (యోబు 20:11). కీర్తనాకారుడు ఇట్లు వ్రాసాడు : "నా బాల్య (Youth) పాపములను నా అతిక్రమము లను జ్ఞాపకము చేసికొనకుము. యెహోవా నీ కృపను బట్టి నీ దయ చొప్పున నన్ను జ్ఞాపకములో ఉంచు కొనుము" (కీర్తన 25:7). "ప్రభువా నా జన్మ పాపములను జ్ఞాపకముంచు కొనకుము" అను మాటలను మనము బైబిలులో ఎక్కడా చదువము. అవి బైబిలులో లేవు. ఒక వ్యక్తి పాపముతో పుడతాడు అని బోధించుట దేవునికి అన్యాయము చేసినట్లే.

దేవుడు సృష్టినంతటిని ముగించిన తరువాత మనం ఆదికాండములో యేమి చదువుదుము? "దేవుడు తాను చేసిన పని యావత్తును చూచినప్పుడు అది చాల మంచిగ యుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ



దినమాయెను'' (ఆది.కా. 1:31). ఆదామును దేవుడు నేల మంటి నుండి సృజించెనని మనమెరుగుదుము (ఆది.కా. 2:7). హవ్వను ఆయన ఆదాము యొక్క ప్రక్కటెముకలలో ఒక దాని నుండి సృజించెను (ఆది.కా. 2:22). అయినను మానవజాతి అంతయు దేవుని స్వరూపమున సృజింపబడెను.

ఒకడు రక్షింపబడక ముందు తన పాపముల విషయమై మారుమనస్సు పొందాలని లేఖనముల నుండి మనమెరుగుదుము (లూకా 13:3; అపొ.కా. 2:38; 3:19; 17:30). ఈ ఆజ్ఞను గూర్చి జాగ్రత్తగా ఆలోచించుదుము. ఒకడు మారుమనస్సు పొందక ముందు అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించాలి (యోహాను 8:24). అయతే క్రొత్తగా జన్మించిన శిశువు యేసుక్రీస్తునందు విశ్వాసముంచగలవాడా? పసిపిల్లలకు యిది యేమీ తెలియదు. గ్రహించుకోడానికి వారికి సాధ్యము కాదు. వారు పవిత్రులు గనుక మారుమనస్సు పొందడానికి పాపములు యేమీ వారికి లేవు.

విచక్షణ జ్ఞానము కలిగిన వయస్సు వచ్చేసరికి అప్పుడు మాత్రమే ఒకడు విశ్వసించి మారుమనస్సు బొంది బాప్తిస్మము పొందవలెను. దాని కంటె ముందు పసిబిడ్డలు, చిన్నబిడ్డలు నశించిన స్థితిలో యుండరు. వారు యేసు యొక్క చేతులలో క్షేమముగా యుందురు.

**ముగింపు**

పసిపిల్లలు పాపముతో పుట్టరు. చిన్నబిడ్డలు పాపులు కారు. క్రీస్తు యొక్క దృష్టిలో వారు చాల ప్రశస్తమైనవారు. అట్లే తండ్రి యొక్క దృష్టిలో కూడ వారు పాపులు కారు. దీనికి విరుద్ధముగా బోధించితే దేవునినే అబద్ధకునిగా చేయువారమగుదుము. "ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరదు" (రోమా 3:4). దేవుని వాక్యమే సత్యము. యేసు దానిని ఉద్ఘాటించారు (యోహాను 17:17). దేవుని వాక్యాన్ని కలుషితము చేయువాడు నశించును గాక ! (ప్రకటన 22: 18-19). అట్టివారు దేవుని ఉగ్రతకు పాత్రులగుదురు. "జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:31).

**- డెన్నిస్ సంప్టర్**

# బర్నబా వలె యుండుము

## (Be a Barnabas)

***- Patrick Morrison***



బైబిలులోని గొప్ప వ్యక్తులలో బర్నబా ఒకడు. అతడు ఎంత ప్రోత్సాహపరచే వాడంటే అపొస్తలులు అతని పేరునే మార్చేశారు. ''కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తలులు హెచ్చరిక పుత్రుడు అను అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి'' (అపో.కా. 4:36).

బర్నబాను గూర్చి ఏ సందర్భములో నైనను మనము చదివినయెడల అతడు సహోదరులను ప్రోత్సాహించుచున్నట్లు చూడగలము. మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘానికి ఇతడు ఎంత ప్రయోజకుడో! నేటి సంఘములో అనేకులు బర్నబా వలే యున్నట్లయిన సంఘము యొక్క స్థితి ఎట్లుండునో గదా? సహోదరులలో తప్పులెన్నుట చాలా సులభమే, వారి పొరబాట్లను భూతద్దములో చూపించుట సులభమే, అట్లు గాక మన శక్తి సామర్ధ్యములను ప్రోత్సాహపర్చుటలో వినియోగించితే ప్రభువు కొరకు ఎన్ని ఆత్మలను సంపాదించగలవో ఆలోచించుము. అంత గొప్ప హెచ్చరిక పుత్రునిగా బర్నబా ఎట్లయ్యాడు? మనమతని అనుకరించునట్లు అతడేమి చేసాడో గమనించుము !

అవుసరాలలో యున్న వానిని ఒకని కనుగొని అతనికి సహాయపడును. క్రొత్తగా క్రైస్తవులైన వారు గొప్ప అవుసరాలలో యుంటే, బర్నబాయును అతనిలాంటి మనస్సుగలవారును ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకొన్నారు. "అతడు భూమి గలవాడైయుండి, దానిని అమ్మి, దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను" (అపో.కా. 4:37). అతని ఉదార స్వభావమును ప్రజలు గమనించారు. అతని వలె

వారును దేవుని కుటుంబములో భాగము కావాలనుకొన్నారు. ఈ ఆస్థి నాది, దానిని నేనెందుకు ఇతరులకు పంచిపెట్టాలి? యని బర్నబా తలంచియుంటే? బర్నబా లాంటి ఉదార స్వభావులు లేకపోతే మొదటి శతాబ్దములో సంఘము అంత త్వరితగతిని అభివృద్ధి జెందియుండునా?

తార్సువాడైన సౌలు ప్రభువు యొక్కయు ఆయన ప్రజల యొక్కయు గొప్ప శత్రువు. అతడు ఆదివు సంఘమును ఘోరముగా హింసించు చుండెను (అపొ.కా. 8:3). అతడు త్వరలోనే మార్పు జెంది, క్రీస్తు అనుచరు డాయెను. అయితే సహోదరులు అతని గూర్చి మొదట శంకించిరి. సంఘములో ఏదోలాగున ప్రవేశించి క్రైస్తవులను హింసించుటకు అట్లు చేయుచున్నాడేమో యని క్రైస్తవులు భయపడిరి (అపొ.కా. 9:36). అయితే సౌలు నిజముగా మార్పు జెందాడని బర్నబా నమ్మాడు. క్రొత్తగా క్రైస్తవుడైన సౌలును బర్నబా అపొస్తలులకు పరిచయము చేసాడు (అపొ.కా. 9:27). సౌలును బర్నబా కూడా అంగీకరించి యుండకపోతే? గొప్ప సువార్తికుడైన పౌలును సంఘము కోల్పోయి వుండునా?

పౌలును బర్నబాయును మొదటి సువార్త దండయాత్ర జరిపిన తరువాత వారు అన్యజనుల మధ్య చేసిన సువార్త పనిని గూర్చి తెలియజేయుటకు అపొస్తలుల యొద్దకు తిరిగి వచ్చిరి. వారు మరల సువార్తయాత్రకు బయలుదేరక ముందు బర్నబా మార్కును తనతో కూడ తీసికొని వెళ్లుటకు కాంక్షించాడు. అందుకు పౌలు తీవ్రముగా వ్యతిరేకించాడు. అందువలన పౌలు, బర్నబాలు ఎవరి దారిన వారు సాగి పోయారు (అపొ.కా. 15:39). ఇంతకు ముందు మార్కు పౌలు, బర్నబాలతో సువార్తయాత్రలో పాల్గొన్నాడు. గాని మనకు తెలియని కారణము వలన అతడు వెనుదిరిగి పోయాడు. అయితే బర్నబా ఆ యువకునికి ఇంకొక తరుణం ఇద్దామను కొన్నాడు. అయితే పౌలు మార్కు యెడల తన అభిమానాన్ని కోల్పోయాడు. అయినను తదుపరి మార్కు పౌలుకు గొప్ప సహాయకుడై యున్నట్లు మనము చూడగలము (2 తిమో 4:11).

మార్కు యొక్క పొరబాటు వలన బర్నబా కూడా అతని నిర్లక్ష్యము చేసియుంటే ఏమయ్యేది? మార్కుకు ఇంకొక తరుణం ఇద్దాం అని అనుకొనక యుంటే యేమి జరిగేది?

బర్నబా యొక్క జీవితంలో జరిగిన ఈ సంఘటనను గూర్చి దేవుడు తన గ్రంథములో మనకు తెలియజేసినందున దేవునికి వందనములు. మనకు సమయము దొరికినప్పుడెల్లా సహోదరులను ప్రోత్సాహించెదము గాక! గొప్ప బోధకులుగా యుండే శక్తి మనకు లేకపోవచ్చును, గాని మనలో ప్రతివాడు ఒక బర్నబా వలె యుండగలము !!

**– పేట్రిక్ మోరిసన్**

# వినయము నుండి పరిశుద్ధత

## (Holiness from Humility)

***- Jeff Wealan***

పరిశుద్ధత, వినయము !! ఒక దానిని మనం దేవుని నుండి పొందుదుము, రెండవ దానిని మనలను మనవే తగ్గించుకొనుట వలన పొందుదుము. ఈ రెండును మనకు అత్యవుసరము. లేని యెడల మనం ఎన్నటికి మన రక్షకుని పోలియుండము, సరిగదా పరలోకము వెళ్లలేము. “మీరు మార్పునొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపనేరరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు” అని యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 18:3-4). “అందరితోను సమాధానము ను పరిశుద్ధతయు కలగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు” అని అపొ.పౌలు చెప్పాడు (హెబ్రీ 12:14). పరిశుద్ధత, వినయము రెండును ప్రాముఖ్యవే. ఈ రెండిలో యేది లేకపోయినా మనం రక్షింపబడ నేరము. మన పాపముల యొక్క భారీ మూల్యము చెల్లించక తప్పదు.

రక్షింపబడుటకు దేవుని వాక్యము వినుట అవుసరము. వినయము వలన అది సాధ్యపడును (రోమా 10:17).

వినయము వలన మనం విను దానిని విశ్వసించుటకు దోహదపడును (మార్కు 16:16; హెబ్రీ 11:6).

మన పాపముల విషయం మారు మనస్సు పొందుటకు వినయము సహాయ పడును (లూకా13:3; అపొ.కా.17:30).

వినయ హృదయము వలన యేసు క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనగలము. అట్లు ఒప్పుకొనకపోతే రక్షింప బడజాలము (రోమా 10:9).

వినయము వలన బాప్తిస్మము యొక్క సరియైన భావమును గ్రహించుకొందుము. పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుదుము (అపొ.కా.2:38; I పేతురు 3:21; రోమా 6:3-4).

వినయము వలన విశ్వాసపూరిత జీవితము జీవించవీలగును. తద్వారా రక్షణలో ఎదుగుదుము (I పేతురు 2:11,12).

వినయము లేని యెడల మనము రక్షించబడలేము. వినయముతోనే రక్షణ విషయంలో మనం ప్రతి అడుగు

ముందుకు వేయగలము.

రక్షింపబడడానికి మనకు అనేక సంగతులు అవుసరమైయున్నవి. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు బాప్తిస్మము అవుసరము. అయినను మారుమనస్సు బాప్తిస్మములను గూర్చి కొందరు వాదింతురు. ఎందువలన? దేవుని యెడల వినయము లేకపోవుట వలననే గదా? దేవుని మాటలను గౌరవించుట వినయము. వినయము కలిగియుంటే విధేయత సహజముగానే సంభవిస్తాది.

దేవుడు మాత్రమే మన ఆత్మలను శుద్ధి చేయగలరు. మనం ఆయనకు విధేయత చూపితే ఆయన పరిశుద్ధత మనకు ప్రసాదించును. మనము వినయమును గూర్చిన పాఠాన్ని నేర్చుకొనినప్పుడు మాత్రమే ఆయన మనలను పరిశుద్ధ పరచగలరు (లూకా 9:23). దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధాత్మ వరము ద్వారా మనకు పరిశుద్ధతను ప్రసాదించగలడు (అపో.కా. 2:38,39).

పరిశుద్ధత ఆయన మనకు అనుగ్రహిస్తారు. అయినను దానిలా మనం అనుదినము జీవించాలి. పేతురు ఇట్లా చెప్పుచున్నాడు : "పరలోకము నుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకు తెలుపబడిన ఈ సంగతుల విషయమై తమ కొరకు కాదు గాని మీ కొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలుపరచబడెను. దేవదూతలు ఈ కార్యమును తొంగి చూడగోరు చున్నారు.

"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగి యుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి అని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశలననుసరించి నడువక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి. పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానికి తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు. గనుక మీరు పితరు పారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారము వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా. ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను" (I పేతురు 1:12-20).

**– జెఫ్ వీలన్**

# స్తెఫనుకు అవుసరమైనప్పడు దేవుడెక్కడ వున్నాడు?

## (Where was God When Stephen Needed Him?)

***- Royce Frederick***



స్తెఫను యొక్క పరిస్థితిలో నీవుంటే ఏలాగుంటాది? ఆ పట్టణములో యున్న వేల మంది క్రైస్తవులలో నుండి అతడును మరి ఆరుగురు పురుషులును పరిచర్య చేయుటకు ప్రత్యేకముగా నియమించ బడిరి (అపో.కా. 6:1-6). పరిచారకు లలో ఒకనిగా అపొస్తలులు అతని నియమించారు. మిగతా ఆరుగురితో కలిసి బీదలైన విధవరాండ్రకు ఆహారము పంచిపెట్టే బాధ్యత అతనిదై యుండెను. విధవరాండ్రందరకు సరిసమానముగా పరిచర్య జరుగులాగున వీరి యొక్క బాధ్యతయై యుండెను. ఈ పనిలో అతని నమ్మకత్వము వలన అపొస్తలులపై యున్న భారము తేలికయైనది. అందువలన అనేకులు ప్రభువు పక్షమున చేర్చబడిరి (అపో.కా. 6:7).

ఇప్పుడు సత్యవిరోధులు స్తెఫనుపై రాళ్లు రువ్వుచున్నారు (అపో.కా. 7: 57-59). ఆ బాధ ఘోరమైనది. మరణం

మరింత ఘోరమైనది. అది సంభవించు చున్నది. ప్రజల యొక్క బాధను నిర్వీర్యం చేయుటలో అతడు ప్రభువుకు నమ్మకముగా పని చేసాడు. గాని స్తెఫను యొక్క బాధను నిర్మూలించడంలో ప్రభువు అతనికి సహాయం చేయలేదు. దుర్మార్గుల చేతిలో రాళ్లు రువ్వబడి అతడు చనిపోవు చున్నాడు.

"దేవుడంటూ ఒకరుంటే స్తెఫను చంపబడకుండా ఆ దేవుడు ఎందుకు సహాయం చేయలేదు?" అని నిర్దేవుడొకడు అడిగాడు. దేవుడు నిజంగా స్తెఫనుకు సహాయం చేసారు. తనను చంపుచున్న వారి కొరకు ప్రార్థించే కృపను ఆయన స్తెఫనుకు దయ చేసారు.

క్రైస్తవులను భూ సంబంధమైన బాధల నుండి, హింసల నుండి రక్షణ యిస్తానని ప్రభువు వాగ్ధానము చేయలేదు. కొన్ని సార్లు ఆ బాధను తొలగిస్తారు. మరికొన్ని సార్లు ఆ బాధను తట్టుకొనడానికి తన కృపను అనుగ్రహిస్తారు (I కొరింథీ 12:9).

శత్రువులు రువ్విన రాళ్లు స్తెఫను శరీరాన్ని తీవ్రముగా గాయపరచాయి. గాని అతని విశ్వాసాన్ని ప్రేమను తొలగించలేకపోయాయి. అతడు చనిపోవుచు, "మోకాళ్లూని ప్రభువా వారి మీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను. ఈ మాట పలికి నిద్రించెను" (అపొ.కా. 7:60).



దేవుడు స్తెఫనును విడిచిపెట్టలేదు. కాలాంతమున ఆయన సైఫనును మృతులలో నుండి లేపి తనతో నిత్యము జీవించుటకు పరలోకమునకు కొనిపోవును. "యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల అదే ప్రకారము యేసు నందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును" (I థెస్స 4:14).

క్రైస్తవులను పరలోకంలో నిత్యము కాపాడుదునని దేవుడు వాగ్ధానము చేసారు : "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించిపోయెను" (ప్రకటన 21:4).

**– రోయస్ ఫ్రెడరిక్**

# యేసు ఎందుకు బాప్తిస్మము పొందెను?

## (Why was Jesus Baptised?)

***- Jerry Jenkins***



ప్రజలు అనేక కారణములను బట్టి బాప్తిస్మము పొందుచున్నారు. వారు పసివారుగా యున్నప్పుడు తమ తల్లిదండ్రులు వారికి బాప్తిస్మమిప్పించిరి. వారు చుట్టూయున్నవారు బాప్తిస్మము పొంది ఏదో ఒక గుంపులో చేరుచున్నారు; బాప్తిస్మము పొందితే వారికి వ్యాపార లాభము కలుగును; దేవుని కృప వలనే మనము రక్షింపబడ్డామని చెప్పుటకు బాప్తిస్మము ఒక సూచన! రక్షణ పొందుటకు అది ఒక షరతు అను మొదలగు కారణములను బట్టి ప్రజలు నేడు బాప్తిస్మము పొందుచున్నారు. ఇట్టి కారణములను ఇంకను మనం అనేకములను చూపించవచ్చును.

అయితే యేసు ఎందుకు బాప్తిస్మము పొందారు? బాప్తిస్మము ప్రాముఖ్యమని ఆయన తలంచారు గనుకనే యోర్దానులో యోహాను బాప్తిస్మమిచ్చుచున్న చోటకు 70–80 మైళ్లు ఆయన వెళ్లారు. యోహాను ఏ కారణము చొప్పున బాప్తిస్మమిచ్చుచున్నాడో దాని కొరకు యేసు బాప్తిస్మము పొందలేదు. అనగా యోహాను పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము ఇచ్చుచుండెను. "బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారు మనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను" (మార్కు 1:4).

పాప క్షమాపణ నిమిత్తము యేసు బాప్తిస్మము పొందనవుసరము లేదని యోహాను ఎరుగును. యేసు యోహాను యొద్దకు రాగా, "నేను నీ చేత బాప్తిస్మము పొందవలసిన వాడనైయుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా?" యని చెప్పి యేసును నివారింపజూచాడు (మత్తయి 3:13–14). తాను పాపినని యోహాను గ్రహించాడు. యేసు పాపి కాదని కూడ అతడు గ్రహించాడు.

యెరూషలేము, యూదయ ప్రాంతముల వారును, యోర్దాను ప్రాంతముల వారును తమ పాపములను ఒప్పుకొనుచు యోహాను దగ్గర బాప్తిస్మము పొందుచుండగా, యేసు మరి ఎందు నిమిత్తము బాప్తిస్మము పొందారు? యేసు ఈలాగు జవాబిచ్చారు : "ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు నెరవేర్చుట మనకు తగియున్నది" (మత్తయి 3:15). నీతి యావత్తు జరిగించుట... యనగా నీతి విధులన్నియు నెరవేర్చుట.

బాప్తిస్మము పొందుటకు యేసు నిరాకరించిన యెడల, దేవుని సంకల్పమును నిరాకరించిన పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు, కోవలో ఆయన యుండును (లూకా 7:30). మోషే ధర్మశాస్త్రము బాప్తిస్మమును ఆజ్ఞాపించ లేదు. గాని సమీపముగాయున్న దేవుని రాజ్యమును ప్రకటించుటకును, పాపక్షమాపణ నిమిత్తమును ప్రజలకు బాప్తిస్మమియ్య వలెనని దేవుడు యోహానుకు ఆజ్ఞాపించారు.

అయితే 21వ శతాబ్దములో ప్రజలు ఎందుకు బాప్తిస్మము పొందాలి? ఏలయనగా 1) యేసు దానిని ఆజ్ఞాపించారు (మార్కు 16:16). 2) బాప్తిస్మము విశ్వాసము, మారుమనస్సు రక్షణతో ముడిపడియున్నది (మార్కు 16:16; అపొ.కా. 2:38). 3) బాప్తిస్మములో ఒకడు ప్రభువు నామమున ప్రార్థించును (అపొ.కా. 22:16). 4) బాప్తిస్మములో ఒకడు యేసు రక్తము దరికి ఆత్మీయముగా చేరును (రోమా 6:3). 5) బాప్తిస్మములో మనము యేసు యొక్క మరణం, సమాధి, పునరుత్థానములను చిత్రీకరించుచున్నాము (రోమా 6:3–4).

**– జెర్రీ జెంకిన్స్**

# పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా?

# (Were there Christians before Pentecost?)

***- Louis Rushmore***

అపొస్తులుల కార్యములు రెండవ అధ్యాయములో చెప్పబడిన పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా? యని ఒకాయన అడిగారు. క్రైస్తవుడు అను పదము క్రొత్త నిబంధనలో మూడు మార్లు మాత్రమే యున్నదని బైబిలు విద్యార్థు లందరు ఎరిగియున్న సంగతే. "వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘ ములో యుండి బహుజనులకు వాక్యము బోధించిరి. మొట్టమొదట అంతియొకయ లో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). "అందుకు అగ్రిప్ప – ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజూచు చున్నావే అని పౌలుతో చెప్పెను" (అపొ. కా. 21:28). "ఎవడైనను క్రైస్తవుడైనం దుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచ వలెను" (I పేతురు 4:16).

అపొ.కా. 11:26లో శిష్యులు క్రైస్తవులు అను పదములు సరిసమాన ముగా వాడబడినవి. క్రైస్తవుడు అను పదమును వెబ్‌స్టర్ డిక్షనరీ ఈలాగు నిర్వచించుచున్నది : "యేసు క్రీస్తు బోధలలో విశ్వాసముంచువాడు, శిష్యుడు, క్రైస్తవుడు అను పదము వాడుకలోనికి రాక ముందునుండే ఆయన యందు విశ్వాసముంచువారు శిష్యులని పిలువ బడిరి (అపొ.కా. 11:29).

యేసు ప్రభువు యొక్క అనేకులైన శిష్యులు అపొ.కా. 2లో చెప్పబడిన పెంతెకొస్తుకు ముందే ఆయనను వెంబడించువారు శిష్యులుగానే యుండిరి (అపొ.కా. 1:15). క్రీస్తు సంఘము స్థాపించబడిన తరువాత కూడ శిష్యులు అను పదము వాడుకలోనే యుండెను. అపొ.కా. 11:26లో మొట్టమొదటిగా క్రైస్తవుడు అను పదము వాడబడేసరికి సంఘము స్థాపించబడి ఇంచుమించు పది సంవత్సరములాయెను. అప్పటి వరకు వారు శిష్యులని పిలువబడేవారు.

శిష్యులు, క్రైస్తవులు అను పదములు ఒకదానికొకటి అపొ.కా. 11:26 వరకు వాడబడుచునే యుండెను. యేసు యొక్క పరిచర్య కాలమంతటిలోను ఆయన శిష్యులు ఆయనతోనే యుండిరి. ఆయన కల్వరి సిలువపై మరణించిన తరువాత కూడ వారు నమ్మకముగా ఆయనను వెంబడించిరి. పెంతెకొస్తుకు ముందు వారు శిష్యులు అనబడిరి. అపొ.కా. 11:26 నుండి వారే క్రైస్తవులనబడిరి.

**– లూయిస్ రష్‌మోర్**

# రక్షించబడితిమి

## (Rescued)

***- Garry Moore***




దావీదును దేవుడు తన శత్రువు లందరి నుండి విమోచించినపుడు అతడు దేవుని స్తుతించుచు వ్రాసినది కీర్తనల గ్రంథములో 18వ కీర్తన. అతడిట్లు వ్రాసాడు.

"యెహోవా నా బలమా నేను నిన్ను ప్రేమించుచున్నాను. యెహోవా నా శైలము నా కోట నన్ను రక్షించువాడు. నా కేడెము నా రక్షణ శృంగము నా ఉన్నత దుర్గము, నా దేవుడు, నేను ఆశ్రయించియున్న దుర్గము. కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱపెట్టగా ఆయన నా శత్రువుల చేతిలో నుండి నన్ను రక్షించును".

**1) శత్రువగు పాపము నుండి రక్షింప బడితిమి :** "మీరు అపరాధముల చేతను, పాపముల చేతను చచ్చినవారై ఉండగా ఆయన క్రీస్తుతో కూడా మిమ్మును బ్రతికించెను... అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినపుడు సయితము మన యెడల చూపిన తన మహాప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు" (ఎఫెసీ 2:1-5).

**2) శత్రువగు మరణము నుండి రక్షింప బడితిమి :** "ఈ క్షయమైనది




అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది ఆ మర్త్యతను ధరించుకొని నప్పుడు విజయ మందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ?...

అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక!'' (I కొరింథీ 15:54-57).

**3) శత్రువగు నిష్ప్రయోజనము నుండి రక్షింపబడితిమి :** "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాని యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము" (ఎఫెసీ 2:8-10).

ఒక నిశీధ మధ్యాహ్నపు వేళ రెండు వేల సంవత్సరముల క్రితము నజరేయు డైన యేసు క్రూరమైన సిలువ మీద వ్రేలాడుచూ "సమస్తమును సమాప్త మాయెను" అని అరచెను. "రక్షింప బడితిరి" యని వెంటనే పరలోకము స్పందించెను. అందువలననే నిత్యము దేవుని స్తుతించే గీతము నీకు నాకు లభించినది.

**– గేరీ మూర్**




**Abel (11:4) :** Cain murdered him because he found favor in God's eyes by offering the correct sacrifice (Genesis 4:1-16)

**Enoch (11:5-6):** Walked with God (Genesis 5:22-24)

**Noah (11:7):** Saved his family (Genesis 6:9 - 9:17)

**Abraham (11:8-19):** Father of the Jewish Nation (Genesis 11:27-25:11)

**Sarah (11:12-13):** Mother of the Jewish nation (Genesis 12-23)

**Isaac (11:20):** Passed on God's blessings (Genesis 21-28)

**Jacob (11:21):** Father of the 12 tribes (Genesis 25-49)

**Joseph (11:22):** Predicted the Exodus (Genesis 30-50)

**Moses (11:23-29):** Led the people out of Egypt and gave them the law of God (Exodus 2-40, Death in Deuteronomy 34)

**Joshua (11:30):** Leader of the God's people (Exodus 17:9, the Book of Joshua)

**Rahab (11:31):** Received the spies (Joshua 2)

**Gideon (11:32):** Judge and leader of God's people (Judges 6:11-8:23)

**Barak (11:32):** Mighty warrior (Judges 4:6-5:13)

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
MAHA NEWS Channel every Friday 6.30 a.m
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
YouTube & Facebook : 24 hrs. daily
click on: Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**